ఆంధ్రసచిత్రవార

పత్రిక

25-9-1964

ఢిల్లీలో సినీ కళాకారులు




30



జర్మన్ నటి హిల్డ్‌గాల్డ్ నెఫ్.



వస్తూంది!
గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు
తోటలో పిల్ల
కోటలో రాణి
నిర్వహణ:క భావనారాయణ దర్శకత్వం:జి. విశ్వనాథం
రచన:వీటూరి సంగీతం. కోదండపాణి కెమెరా:వేణు నృత్యం:చోప్రా
పూర్ణా
రిలీజ్
NAVARANG



టెలిరాడ్
మీ హృదయానికి
ఎప్పుడూ దగ్గఱగా
ఉంటుంది
దానియొక్క శ్రావ్యమైన సంగీతమునకు
ప్రపంచ విశాలమైన శబ్దగ్రహణశక్తికి,
ఆకర్షణీయమైన డిజైనుకు మీరు తప్పక
వ్యామోహపడతారు.
తేలికైన, అతి సున్నితపు ఈ ట్రాన్సిస్టర్
రేడియోకు, 3 బ్యాండ్లు. 10 సెమీ. కండక్టర్లు
(8 ట్రాన్సిస్టర్లు + 2 డయోడ్లు), లోపలనే
అమర్చబడిన రెండు ఏరియల్సు వున్నాయి.
మోడల్ TR 831 P. వెల రు. 415/-
(ఎక్సైజు డ్యూటీతో సహా)
లోకల్ పన్నులు అదనము.
TELERAD
TELERAD
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు ::
అసోసియేటెడ్ రేడియో & ఎలక్ట్రికల్స
31, జనరల్ ప్యాటర్స్ రోడ్, మద్రాసు-2


BHARANI PICTURES MADRAS 17
భరణీ పిక్చర్స్‌వారి
వివాహబంధం
నిర్మాత, దర్శకుడు
రామకృష్ణ
భానుమతి .. సూర్యకాంతం.. వాసంతి.. హేమలత
ఎన్.టి.రామారావు.. నాగయ్య.. పద్మనాభం.. ప్రభాకరరెడ్డి
రచన పాటలరచన సంగీతం సంగీతపర్యవేక్షణ కళ ఛాయ ఎడిటింగ్
సి.నారాయణరెడ్డి :: M.B.శ్రీనివాస్ :: శ్రీమతి భానుమతి :: రాజేంద్రకుమార్ :: అన్నయ్య :: M.V. రాజన్ :: P.V. కోటేశ్వరరావు (భరణి)
Roopkala

ఉత్తరాలు

ప్రత్యేకసంచిక

ఈ వారము ఆంధ్ర సచిత్ర వారపత్రిక ప్రత్యేక హాస్య సంచికగా వెలువడినందుకు అభినందిస్తున్నాము. చక్కటి కథలతో, మంచి హాస్యాన్ని అందజేసిన రచయితలకు, మీకు మా అభినందనలు. సీరియల్స్ ముఖ్యముగా విహాత్న పోకడలతో అలరారుచున్నవి.

యల్. ప్రకాశరావు (కుల్నూరు)

* * *

వినాయకచవితి ప్రత్యేక సంచిక మేము ఆశించిన దానికంటే చాలా ఆకర్షనీయంగా వెలువడింది. కథలన్నీ బాగున్నాయి. కానీ అందులో "అబ్బునాధం అచ్చు కండూతి" కథ మాకు చాలా నచ్చింది. రచయితకు మా ధన్యవాదములు అందజేయండి. మేముకూడా అబ్బునాధం కోవకి చెందిన వాళ్లమని అనుకోవద్దు సుమా. వాస్తవికంగా ఉన్న ఆ కథ చదివి ఉత్సాహము ఆపుకోలేక వ్రాసినమాట నిజం.

కె.వరప్రసాద్‌రెడ్డి (బరంపురం)
కె.యుగంధర్‌సింగ్ (బరంపురం)

వినాయకచవితి సంచికలో నటి రాజశ్రీని పరిచయంచేస్తూ వేసిన ఫోటో బాగా లేదని తెలపటానికి ఒక కార్డు వేస్టు చేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. సినిమా తారల ఈ రకం బొమ్మల మూలంగా మీ పత్రిక సేల్సు పెరుగుతున్నదని అనుకుంటున్నట్టయితే ఓ పాఠకుని అభిప్రాయంలో అది అపోహ అనుకోవలసి వస్తుంది. ఈ రకం బొమ్మల దృష్ట్యా మీ పత్రికను చవకబారు సినిమా పత్రికల జాబితాలోకి చేర్చవలసి వస్తుంది. మీ పద్ధతి మార్చదలచుకోకపోతే పత్రిక పేరును "ఆంధ్ర నటీ సచిత్ర సినీ వారపత్రిక" — అని మార్చుకోవడం మంచిది.

సత్యనారాయణ (వాల్తేరు)

* * *

ప్రత్యేక హాస్య సంచికలో హాస్యం ఎదురుచూచినంతగా లేదని వ్రాయటానికి విచారిస్తున్నాను.

ముంచేతి కంకణానికి మూడద్దాలు

అభినవగుప్తుడూ ఆనంద వర్ధనుడూ భామహుడు
అలంకార శాస్త్రజ్ఞుడు ప్రతి ఒక్కడూ మహామహుడు
అయినా అలంకారాలు విమర్శించడానికి పురుషుడు
అబ్బెబ్బే ఎంతమాత్రం తగని సరసుడు
అందుకు తగిన వాళ్లు ఆడాళ్లే
అభినందించడానికి తగినవా నోళ్లే
ఆపక్కింటి సుశీల చేయించుకుంది రవ్వల దుద్దులు
అవి ఎంచక్కా మూటకడుతూ వుంటాయి ముద్దులు
మా పినతల్లి కూతురు చేయించుకొంది పదహారుజతలగాజులు
మన కెప్పుడొస్తాయో అటువంటి మంచిరోజులు
అన్నపూర్ణ చేయింకొంది చంద్రహారాలు
అలాంటివి లేకపోతే ఎందుకూ అన్నహారాలు
ఇతరుల నగల్లాంటివి కావలసిన ఇంతులు
ఈ విధంగా చేయగలరు గోరంతల్ని కొండంతలు
తరళ అలా పూసుకొంటుందే లిప్‌స్టిక్కు
దొరసానిలా ఆవిడ కెందు కంత టెక్కు?
అనసూయ తొడుక్కొంటుందే చేతుల్లేని జాకెట్లు
అవ్వ! అవ్వ! ఉన్న పరువంతా నానాటికి తీసికట్టు
ఇందరు పిల్లల తల్లి కేమిటా రెండు జెళ్లు
ఎవరు కొచ్చాయంట ఆవిడ కొచ్చినన్నేళ్లు
ఇతరుల నిత్యాలంకారాలు మెచ్చని ఇంతులు
ఈ విధంగా చేయగలరు ఇసుమంతలు అసుమంతలు
మనసాహిత్యం నిజంగా అదృష్టవంతురాలు
మెచ్చుకైనా లేదు ఆడ లాక్షణికురాలు. ★

కథల స్థాయికూడా మామూలు వారపత్రికలోనే మెరుగు. చాలా బాగా ఉన్న కార్యసిద్ధి ఈ వారంతో అయిపోయినందుకుకూడా ఈ వారం పత్రికను విమర్శించకుండా ఉండలేకున్నాను. కార్టూన్లు బాగున్నాయి. కాని ముఖచిత్రంగా గణాధిపతియైన విఘ్నేశ్వరుని ప్రచురించి ఆయన వెనకాలే (ఆ ప్రక్కన పేజీలోనే) ఒక పేరులేని మానవాకారాన్ని ముద్రించటం సముచితంగా లేదనుకుంటా.

అ॥ రామకృష్ణ (మద్రాస్)

సీరియల్

కార్యసిద్ధి అను పేరుతో శ్రీ గణేశ్వరదేవుని లీలా విలాసములు ప్రచురించి నన్నానందింపజేసినందుకు నా ధన్యవాదములు. కార్యసిద్ధి సీరియల్ చివరివరకు బాగానేయున్నది. అందులో శ్రీ గణేశ్వరునికి దేవగణాధిపత్యమిచ్చినపుడు లక్ష్మి, సరస్వతి ప్రసాదించిన వరములతోపాటు, పరమేశ్వరుడు గణేశ్వరునికిచ్చిన వరములుకూడ కలిపి వ్రాస్తే ఇంకా బాగుండేది.

శ్రీ మండా వెంకటాచారి (శ్రీకాకుళం)

* * *

ముప్పాళ్ళ రంగనాయకమ్మ గారి కలం నుండి వెలువడుతున్న "కూలిన గోడలు" మొదట అంత "ఇది"గా లేకపోయినా, ఇప్పుడు చాల "ఇది"గా ఉంది. ప్రతివారం ఇక ముందు ఏమి జరుగుతుందో అనే ఉత్సుకతతో, ఈ నవలను చదువుతున్నాను. రచయిత్రికి నా ధన్యవాదాలు.

వృణశ్రీ (మహబూబ్‌నగర్)

కథలు

'కుక్కపిల్ల' గార్కి. మీరు వ్రాసిన కథ చదివి చాలా సంతోషించాను. ఎందుకంటే మీరు వర్ణించిన వీధులు, మనుష్యులు, నామధేయాలూ అన్నీ చిరపరిచయాలే! మీరు వ్రాసిన సంఘటనలు కొన్ని ఆశ్చర్యాన్ని, కొన్ని భయాన్ని, మరికొన్ని నవ్వును కలిగించి ఆహ్లాదాన్నిచ్చాయి. ఆఖరికి మీకు దొరికిన చోటును చూచి చాలా సంతోషించాను. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే మాదీ రాజోలే!

మంగలంపల్లి రామకృష్ణ (మద్రాస్)

* * *

శ్రీ ఎం.ఎస్.ప్రకాశరావుగారి రచన "పడవ ప్రయాణం— సుఖమే కాని......." కాలక్షేప బఠానీలులాగ సాగింది. సృష్టించిన పాత్రధారుల మనస్తత్వాలు తగిన రీతిగ వ్యాఖ్యానించారు. అట్టిది నాకు చాలా ఇష్టం.

ఎస్.శాంతాదేవి (అనకాపల్లి)

అభిప్రాయం

11—9—64 సంచికలో—రాచపల్లి నాగరాజ్ (ఒక వూరు) వారు వెలువర్చిన అభిప్రాయాలతో నేను ఏకీభవించలేకపోతున్నాను. (అదే! వారికి ఆ ఏజెంటు గారు చెప్పిన విషయాలు)— ఇందిరాగాంధీ— నెహ్రూ ముఖ చిత్రాలున్న పత్రికలు ఖర్చు కాలేదంటే— దానికి వేరే విషయాలున్నాయేమోకాని కేవలం సినిమా తారల ముఖచిత్రాల్నిబట్టే పత్రికల్ని ప్రజలు ఎగబడి కొంటారనడం నమ్మలేని విషయం. అదే వాస్తవం అయితే..... ఇక మన దౌర్భాగ్యానికి ఎవరూ విచారించనక్కర్లేదు.

ఎం.వి.నారాయణాచార్య (రాజమండ్రి) ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 25–9–'64
క్రోధినామ సం॥ భాద్రపద మాస బ॥ చవితి
సంపుటము : 57 సంచిక : 4

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"విడుదలయిన తర్వాత వామపక్షం వారితో చేరి చైనా ధనంతో హాయిగా బ్రతికవచ్చుటగా!"

మన లోమాట

కొంతకాలంగా విమానాల సర్వీస్‌లు సరిగా నడవటం లేదు! అందువల్లనే అయిఉండవచ్చు- ఈ వారం న్యూఢిల్లీ లేఖ ఈ సంచిక ముద్రణకి తయారయ్యే సమయానికి ఇంకా రాలేదు.

* * *

17వ పేజీలో పైవారం ప్రారంభమవపోయే సీరియల్‌కి సంబంధించిన ప్రకటన నొకదానిని చూడవచ్చు.

* * *

'అరఠావు' అంటే ఏమిటని కొందరు వ్రాస్తున్నారు. మా దీపావళి కథల పోటీకి సంబంధించినంతవరకూ 'అరఠావు' కాగితం అంటే సాధారణంగా 'ఎక్సర్సైజు' పుస్తకానికి రెండు రెట్లు పరిమాణాలు కల కాగితం.

* * *

క్రికెట్ అభిమానులకి ఈ సంచిక 40వ పేజీలో ప్రారంభమయ్యే వ్యాసం నచ్చవచ్చు.


* * *

చాలా రోజులుగా ప్రకటిస్తూ వచ్చిన 'టర్కీ నైట్‌క్లబ్'ల వ్యాసం యీ వారం వెయ్యగలిగాము.

యదార్థ గాథలపట్ల పాఠకులు చూపిస్తున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని "నేను సైతాన్ చేతుల్లో బానిసను" అనే సచిత్ర వ్యాసం త్వరలో ప్రారంభించనున్నాము.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'బభ్రువాహన'లో రాజసులోచన.



మీకు నమ్మకం ఉందా?

సినిమా చూసి ఆనందిస్తున్నారుకదూ! మరి మి ప్రక్కనున్న వారుకూడా సినిమా చూస్తూ మీవలె ఆనందించ గలిగేటట్టు చేయగలుగుతున్నారని మీకు నమ్మకం వుందా?

మీ చెమటతోపాటువచ్చే దుర్గంధం ప్రక్కవారికి అసహ్యం కలిగిస్తుంది. ఎయిర కండిషన్ చేయబడిన హాలులో అయితే మరీ ఎక్కువ. అద్భుతమైన జి-11* కలిగివున్న సింథాల్ టాయిలెట్ సబ్బు క్రమం తప్పకుండా వాడితే దుర్గాంధాన్ని కలిగించే క్రిములు పూర్తిగా చచ్చిపోగలవు. సింథాల్ వాడితేమీరుఅందరికి ఆమోదయోగ్యులు కాగలరు. కాగా, మీలోఆత్మవిశ్వాసంపెరుగుతుంది.



సింథాల్ సబ్బుతో స్నానం చేసిన అనంతరం అతి కమ్మని వాసన లీనుతూ, క్రిమి సంహారక గుణం కల జి-11 కలిసివున్న సింథాల్ టాయిలెట్ పౌడర్‌ను వంటిమీద చల్లుకుంటే మరింత రక్షణ.

* ఎల్. జివోడా కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు


* "జి-11-ఏమిటి?" అనే ఉచిత సలహా పుస్తకంకోసం 'గోద్రెజ్', బొంబాయి-12కు వ్రాయండి.

అందం ఇనుమడింపజేసే సబ్బుమాత్రమేగాక క్రిమి సంహారిణికూడా



Godrej గోద్రెజ్ సబ్బులలో మేలైన దానిపేరు

CT-12 TEL


రష్యా కూడా ఆసియాలో ఒక దేశమే — స్వరణ్ సింగ్
ఆందోళనవల్ల దొరికిన ఆహారం
కమ్యూనిస్టు కుడిపక్షం
చౌ-ఎన్-లై కనుపించుట లేదు! కేరళకు వెళ్లలేదు కదా?
అధికార దాహం
ఇండియా స్నేహం కోసం!
రష్యా ముందంజ!
ఇండియాతో రష్యా ఆయుధాల ఒప్పందం
అమెరికా

మీ కృషియే దేశానికి సౌభాగ్యం
మీ పొదుపే రక్షణ నిధికి మదుపు

నటులకి సన్మానాలు: అమెరికన్ గాయకుల తెలుగు సంగీతం!

'తేనె మనసులు' కలర్‌లో నిర్మాణం!

ఎన్. టి. రామారావుకు సన్మానం

ప్రముఖ సినీనటులు శ్రీ ఎన్.టి.రామారావుకు విజయవాడలో ఘన సన్మానం చేయటానికి పట్టణ పౌరులు నిశ్చయించారు. సన్మాన సభకు అధ్యక్షత వహించటానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఫిలిం పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు ఈ సన్మాన సభలో పాల్గొంటారు.

ఇందు నిమిత్తం, విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ ఎన్.ఎం.ఎ.ఖుద్దూస్, 'నేషనల్ సైకిల్ రిక్షా పుల్లర్స్ కో—ఆపరేటివ్ సొసైటీ' అధ్యక్షులు శ్రీ ఎన్.శివరామకృష్ణయ్య, ఆంధ్రా ఫిలిం ఛేంబరు ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ డి.సత్యనారాయణ (కోశాధికారి), శ్రీ ఎం.ఫణిభూషణరావు (కార్యదర్శి) తదితరులతో సన్మాన సంఘం ఏర్పడింది.


జగ్గయ్యకు సన్మానం

ఇటీవలనే హైదరాబాదు రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి చెందిన తెలుగు నాటక సమితి ప్రముఖ చలన చిత్ర నటుడు శ్రీ జగ్గయ్యగార్కి సన్మానం చేసింది. ఈ సభకు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు ప్రధానాతిథిగా విచ్చేశారు. అకౌంటెంట్ జనరల్ శ్రీ వి. సుబ్రమణ్యన్ అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. ప్రకాశరావు అతిథులకు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణ నివేదికను సమర్పించారు. మంత్రి శ్రీ అప్పారావు సమితి తరఫున శ్రీ జగ్గయ్యకు శాలువాను బహూకరించారు.

తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలను చెపుతూ శ్రీ జగ్గయ్య "ప్రతి వ్యక్తి కళాకారుడు కాలేడు. కాని ప్రతి వ్యక్తి కళాభిరుచి గల వ్యక్తి కావచ్చు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలలో కళాభిరుచిని పెంపొందించుటకు, కళలకు విలువ కట్టే నేర్పును అందుకోవడానికి ఎంతైనా అవసరము. ప్రభుత్వము పాఠశాల స్థాయినుండే సాంస్కృతిక రంగాన్ని పరిపోషించే ప్రణాళికలు వేస్తూ వస్తే ఇందుకు గట్టి పునాది పడుతుంది" అని అన్నారు.

శ్రీ డి. వి. నరసరాజు రచించిన "ఇల్లు అమ్మబడును", శ్రీ రావి కొండలరావు రచించిన "కథ కంచికి" అన్న రెండు నాటికలను తరువాత సమితి సభ్యులు ప్రదర్శించారు. 'సికిందరాబాద్ హీరోస్' వారు లలిత సంగీత కచ్చేరి చేశారు.

కోశాధికారి శ్రీ ఎ. రాజారావు వందన సమర్పణ చేశారు.



మద్రాసుకి యిటీవల వచ్చిన అమెరికన్ గాయకులు.

మద్రాసులో అమెరికన్ గాయకులు

అమెరికా నుంచి ఇండియాకు వచ్చిన 14 మంది అమెరికన్ అబ్బాయిలు, ఇటీవలనే మద్రాసులోని 'మ్యూజిక్ అకాడమీ' హాలులో వివిధ భారతీయ పాటలు, ఇంగ్లీషు పాటలు పాడి, ప్రేక్షకులను బాగా ఆకర్షించారు.

ఈ పద్నాలుగు మంది అమెరికాలోని హార్వర్డు యూనివర్సిటీకి చెందిన వారు. అందరూ యువకులే. పైగా, వీళ్లంతా భారతీయ దుస్తుల్లోనే వేదిక మీదకు వచ్చి పాటలు పాడటం, చూపరులను మరీ ముగ్ధులను చేసింది.

ఇండో, అమెరికన్ అసోసియేషన్, మద్రాసులోని అమెరికన్ సమాచార శాఖల అధ్వర్యాన ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

దాదాపు రెండు గంటలసేపు ఈ వినోద కార్యక్రమం జరిగింది. ఈ రెండు గంటల కార్యక్రమం 'రఘుపతి రాఘవ రాజారాం'తో ప్రారంభమయి, బెంగాలీ, హిందీ, ఇంగ్లీషు, తెలుగు, మలయాళం, అరవం పాటల మీదుగా వచ్చి, జనగణమనతో సమాప్తమయింది.

హిందీలో బహుళంగా జనాదరణ పొందిన "మెరే దిల్మే పుకారే అజా" పాటను, మరో శాస్త్రీయ గీతాన్ని వీరు పాడారు. తెలుగులో త్యాగరాజ కృతిని పాడారు. వీటికి తోడు, అమెరికాలో వివిధ రంగాలలో అక్కడి ప్రజలను విశేషంగా మెప్పించిన ఇంగ్లీషు పాటలను కూడా ఈ అబ్బాయిలు చక్కగా పాడారు.

ఈ పద్నాలుగు మంది సింహళం, ఇండియా దేశాలలో పర్యటిస్తున్నారు. 'ఎక్స్‌పరిమెంట్ ఇన్ ఇంటర్నేషనల్ లివింగ్' అనే ప్రైవేటు సంస్థ వీరి పర్యటనను ఏర్పాటు చేసింది.

కార్యక్రమం అనంతరం మా విలేఖరి ఆ అబ్బాయిలను కలిసి కొంతసేపు ముచ్చటించాడు.

ఇండియా బాగా నచ్చిందని, ముఖ్యంగా ఇక్కడి వాతావరణంలో గల వైవిధ్యం వారిని బాగా ఆకర్షించిందని ఒకతను చెప్పాడు.

మొత్తం మీద ఆ నాటి కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ★

బాబూమూవీస్ 'తేనెమనసులు'

బాబూ మూవీస్‌వారు "తేనె మనసులు" అనే సాంఘిక చిత్రాన్ని హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో నిర్మిస్తున్నారు. 4 రీళ్ల చిత్రం తయారైంది. ఇప్పుడు తిరిగి అదే చిత్రాన్ని కలర్ లో నిర్మించనున్నారు. ఈ చిత్రంలో నటీనటులు అంతా క్రొత్తవారే. ఈ చిత్రానికి మాటలు— ముళ్లపూడి వెంకటరమణ, పాటలు— ఆత్రేయ, నిర్మాత— సి.సుందరం, దర్శకత్వం— ఆదుర్తి సుబ్బారావు.

సినిమా వార్తలు

"బొబ్బిలి యుద్ధం"

బొబ్బిలి కోటను బుస్సీపటాలం, విజయ నగరపు సేనలు చుట్టు ముట్టాయి— కోట లోపల ఉన్న ప్రజలకు పరిస్థితిని విశదీకరిస్తాడు రంగారాయుడు. . .

"ప్రజల ఆనందమే దేశానికి సౌభాగ్యం. కష్టించి పండించి అనుభవించడానికి స్వాతంత్ర్యం ఎంతో అవసరం— ప్రజలను యుద్ధోన్ముఖులను చేస్తే దేశంలో సుఖ సౌఖ్యాలు నశ్యమై 'మనుష్యులు పశువులుగా మారి రక్తదాహంతో రెచ్చిపోతారని. ఇంతవరకు మనం పొరుగు రాజ్యంతో మైత్రి నభిలషించాం— కానీ— విజయ రామరాజు రాజ్యదాహంతో ఇంత నీచత్వానికి పాల్పడ్డాడు —పరాయి వారి అండగొని, అర్ధరాత్రి అడ్డదోవన వచ్చి కోటను ముట్టడించాడు— ఉప్పెనలా పొంగి వచ్చి చుట్టుముట్టింది అపారమైన ఫ్రెంచి సేనావాహిని.''

''బెంగాన్ని చూసి బెదిరే వాళ్ళెవరూ లేరీ బొబ్బిలిలో— ఎన్నిసార్లు మన దెబ్బ వారికి రుచి చూపించలేదు—''

''అది అప్పటి మాట— ఇప్పుడు ఫ్రెంచి సైన్యం కంచుకోటలా వారి వెంట ఉంది.''

''ఆ పరాసులకు మనం చేసిన అపచారం లేదు వారికీ ఆగ్రహం ఎందుకో—''

''ఎందుకేమిటి ! ఈ అవకాశాన్ని అందుకుని అంతఃకలహాల ఆధారంగా యావద్భారత దేశాన్ని తమ అధీనంలోనికి తెచ్చుకోవాలని విదేశీ కుతంత్రం''

''ఆ కుతంత్రాలు మన దగ్గర సాగవని నిరూపిస్తాం— దురాశ దురహంకారాలతో మనపై కత్తికట్టి సాహసించిన ద్రోహులను మారణ హోమం చేస్తాం—''

''ఆవేశ పడకు వెంగళరాయా !. . . ఇప్పుడే విగ్రహం ఎంతైనా అవసరం యుద్ధాలు విద్వేషాలను పెంచుతాయే కాని సమస్యలను శాశ్వతంగా పరిష్కరించవు.''

''ఆ బుద్ధే అసలి వారికి లేనప్పుడు ?''.

''మనమూ తొందర పడటం మంచిది కాదు. తాలిమి తనను కాస్తుంది—వోరిమి ఒడలు కాస్తుంది. శాంతిని అభిలషించడంలో తప్పేమీ లేదు. ఆఖరి సారిగా సంధికి. . . .''

''సంధా ? సంగ్రామానికి సర్వ సన్నద్ధులై వచ్చి రక్తం ప్రవహింప జేయుడానికి ఉద్యుక్తులై ఉన్న ఆ శత్రువులతో రాయబారమా ?''

''అవును— మనం ఎంత పౌరుషవంతులమైనా మన బలము, ఎదిరి బలము ఎరిగి తారసిల్లాలి. ఆ ఫ్రెంచి ఫిరంగులను కత్తితో ఎదిరించడం ఆత్మహత్యా సదృశ్యం. సంధి ప్రయత్నం అవసరం''

''కాదు— ప్రస్తుతానికి ఎక్కడికైనా వలస పోయి అదను చూచి ఎదురు దెబ్బ తీయడం మంచిది.''

''హీనాతి హీనం— బొబ్బిలి పౌరుషానికి మాయని మచ్చ— విద్రోహుల అండతో విదేశీయులు మాతృభూమిని పల్లె పల్లెగా ఆక్రమించుకుని వస్తూ ఉంటే అసమర్థులవలె పారిపోయి తల దాచుకోవడమా— సిగ్గుచేటు— హా ! వీర బొబ్బిలి !. . . తల్లిని రక్షించుకోలేని మగసిరి దేనికి— ? గాజుల్ కాల్చడానికా !. . . ఆదర్శం కోసం మరణమైనా మహాభాగ్యమే— సంగ్రామంలో శత్రువులను మార్కొనవలసిందే— ఈ తరుణంలో వెనుకంజ వేశామా, శాశ్వతంగా చరిత్ర హీనుల మవుతాం. . . .''

''అందుకని అనాలోచిత ప్రజలను బలి చేయడమా సాధ్యమయినంతవరకూ సౌమ్యంగా సాధించడమే ప్రభువుల కర్తవ్యం— ధర్మరాయా ! ఈ కార్యభారం నిర్వహించి రాయబారం నడపండి''

''రామరాజుతో రాయబారమా !. . . నేనా ?..''

''అవును. మీరే అందుకు సమర్థులు. స్వయంగా బుస్సీని కలుసుకుని అక్రమంగా వచ్చిన ఈ కలహాన్ని నివారించడానికి ప్రయత్నాలు చేయండి అవసరమైతే రాజమహేంద్రవరం నుండి వచ్చిన ఖర్చులన్నీ కూడా యిస్తామని చెప్పండి. కానీ— ఎవరైనా లంచంగా అడిగితే మాత్రం ఒక్క తమలపాకు తొడిమ కూడా ఇవ్వమని గట్టిగా చెప్పండి. . . .''

''కానీ— అదేకాక తూలనాడితేనో ?''

''బొబ్బిలి పస రుచి చూపిస్తాను.''


''వెళ్లండి. . . . .''

ఈ సన్నివేశం రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి "బొబ్బిలి యుద్ధం'' అనే చారిత్రాత్మక చిత్రం లోనిది. ఈ చిత్రంలో యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, సీతారాం, బాలయ్య, ముక్కామల, కీ. శే. సి. యస్. ఆర్, డా. రాజారావు, భానుమతి, జమున, యల్. విజయలక్ష్మి మొదలగు వారు నటించారు.

ఈ చిత్రానికి సంగీతం : యస్. రాజేశ్వరరావు, ఛాయః కమల్‌ఘోష్, నిర్మాత—దర్శకుడు: సీతారాం. [illegible]



శ్రీమతి సంజీవయ్యగారు షాలీమార్ "ఆంధ్రా యంగ్‌మన్సు క్లబ్" మేనేజరు శ్రీ డి. వి. రావుకు కప్పును బహూకరించారు.



ఔట్‌డోర్‌లో తీసిన ఛాయాచిత్రం: ''ఉయ్యాల — జంపాల'' లో [illegible] బాబు, దర్శకుడు— తిలక్ వాసంతి, జగ్గయ్య.

ప్రేం పెన్నెల్లు

మెఘశ్యాం

ఉదయం ఎనిమిది గంటలైంది. కిటికీలోంచి శీతాకాలపు చలిగాలి రయ్యిన వీస్తోంది. గుండెల దాకా రగ్గు కప్పుకొన్న రామ కృష్ణయ్యను ఆ చలి గాలి అంతగా బాధించటం లేదు. రబ్బరు పరుపు మీద— మేడ మీది గదిలో గడిపే ఆయన జీవితంలో లోపెవరికీ కనిపించటం లేదు.

ఆయనకేం మహారాజా. ఈ వయసులో పక్షవాతంతో మంచం పడితే మటుకేం? ఆయన కేం తక్కువ? పెద్ద ఉద్యోగం చేసే కొడుకు, వెనకాల పల్లెలో చక్కని స్థిరాస్తి, కన్న కూతురిలా చూసు కునే కోడలు, పండ్లలాంటి మనుమలూ, చాలదూ!"

ఇవి లోకుల మాటలు.

లోకుల మాటలేమిటి ? ఆయన ఎదురుగానే అన్నారు. రామకృష్ణయ్య నవ్వి వూరుకున్నాడు. ఆ నవ్వు వెనకాల ఉన్న బాధ ఎవ్వరర్థం చేసుకో గలరు ? కొడుకు తన మాటకు నేటికీ ఎదురు చెప్పడు. కోడలు కన్న కూతురిలా చూసుకుంటుంది నిజమే ! ఎటొచ్చీ తనను అప్పుడప్పుడు ఆటలు పట్టించే వారొకరున్నారా ఇంట్లో. అది మధు సూదనుని ఆరు సంవత్సరాల కూతురు— బిందు. మెల్లగా దగ్గర చేరి తీయని కథలు చెప్పించుకొని కమ్మగా విని వెళ్ళేటప్పుడు అల్లరిపెట్టి పోతుంది. రామకృష్ణయ్యకు కోపం వస్తుంది.

రామకృష్ణయ్య పక్షవాతంతో మంచమెక్కి ఆరు నెలలయింది. ఆయన వయస్సిప్పుడు అరవై సంవత్సరాలు. ఆరు నెలల క్రితం ఆయన చాలా సర దాగా కబుర్లు చెబుతూ తిరిగేవాడు. హఠాత్తుగా ఈ రోగం వచ్చిపడి ఆయన్ను మంచాన పడేసి మానసికంగా కూడా చాలా కృంగదీసింది.

ఈ వార్ధక్యాన్ని చూసుకొని ఆయన తనలో తానే కుమిలి పోతున్నాడు. మంచాని కంటుక పోయి ఇలా రోజులు, నెలలు, సంవత్సరాలూ గడిపేకన్నా ఒక్కసారి చస్తే బాగుండుననిపిస్తోంది.

రోజులాగే ఈ రోజూ తెల్లవారింది. సూర్యుడు దయించాడు. అస్తమిస్తాడు. ప్రొద్దుగూకు తుంది. చీకటి పడుతుంది. ఒకప్పుడు తను కావా ని ఆ మేడ మీది గది అలా కట్టించుకున్నాడు.



గదికి తూర్పున, పడమర రెండు పెద్ద కిటికీలు— ఉదయాస్తమయాలు తన గదిలోకి కనిపించాలని ఎంత ఆసక్తిగా కట్టించుకున్నాడు ! రోజూ ఉద యం, సాయంత్రం ఉదయాస్తమయాల్ని ఎంత ఆనందంగా చూసేవాడు ! ! అంతేకాదు— ఆ మేడ మీద నుంచి బయటి ప్రకృతి కనుచూపు మేర దాకా కనిపిస్తుంది. దూరాన ఏటి వంతెన మీదుగా వచ్చే కార్లూ, రైలు స్టేషను, మిగిలిన పట్టణం ఖిల్లా—అంతా కనిపించేది. మరోవైపున దూరాన ఉన్న పల్లెలు, అడవి, గుట్టలూ కనిపించేవి. తన బైనాక్యులర్సులో దూరంగా ఉన్న ప్రకృతిని కన్నుల ముందుకు లాక్కుని పరవశుడై పోయేవాడు. అప్పుడప్పుడు పార్వతికి కూడా చూపేవాడు. ఆమె పరవశురాలయ్యేది. ఒకసారి ఆమె పెద్ద కలహం లేపింది— ఇద్దరి మధ్యా ఆ రోజు తను రోజులాగే బైనాక్యులర్సుతో ప్రకృతిని చూస్తున్నాడు. ఏటికి ఒక మలుపు దగ్గర పొదలు అన్నీ దట్టంగా పెరిగి ఉన్నాయి. ఆ పొదల మధ్యన తనకో సుందర దృశ్యం కనిపించింది.

ఒక అందమైన లంబాడీ పడుచు దిగంబరియై స్నానం చేస్తోంది. ఏ ఊతపల్లో అమ్మటానికి పట్నం వచ్చి ఉంటుంది. తిరిగి పోతూ, ఏటిని చూడగానే పట్నం లారీలు, అవీ తన మీద కప్పిన దుమ్మును కడుక్కుందామనిపించింది కాబోలు ! ఎవరూ లేరు కదా అని పూర్తిగా వివస్త్రయై ఏటిలో జలకాలాడుతుంది. తను తన్మయుడై ఆమె పారవశ్యాన్ని, వంటరితనంలో ఆమెలోని విశృంఖలతను చూస్తున్నాడు. ఆమె శరీర నిర్మాణం ఎంతో చక్కగా ఉంది. చిన్న నాటి నుండీ కాయ కష్టం చేస్తూ పొందికగా పెరిగిన శరీరం. తను ఇంత దూరం నుండి ఆమెను చూస్తున్నట్లు తెలి యదు. బహుశా దూరంగా ఉన్నది దగ్గరగా చూపించే యంత్రసాధనం ఒకటుందని ఆమెకు తెల్సి ఉండదు. చాలా సేపట్నించీ తానామెను చూస్తు న్నాడు. ఇంతలో— ఎప్పుడు వచ్చిందో ఏమో !

"ఏమిటి అంత దీక్షగా చూస్తున్నారు?" అంది పార్వతి.

తను ఉలిక్కి పడ్డాడు. ఇదివరకెప్పుడైనా ఆమె అలా ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా చేతి లోని బైనాక్యులర్‌ను ఆమెకిచ్చేవాడు. ఆమె చిరు నవ్వుతో అందుకుని చూసేది! కాని, ఈ సారి ఆమె కలా ఇవ్వలేక పోయాడు. ఏమీ సమాధానం చెప్పలేకపోయాడు.

బహుశా ఆ కారణంవల్లనే ఆమెలోని సహజత్వం ఒక కోరికగా మారిందేమో ! చొరవగా తన చేతి లోని యంత్రాన్ని తీసుకుని కనుచూపు మేర దూరంలో భర్తను తన్మయుణ్ణి చేసిన దృశ్యం కనిపిస్తుందేమోనని వెదికింది. చాలాసేపు చూసి, చివరికి అసలు విషయం కనుక్కున్నది. ఆమె ముఖం ముడుచుకు పోయింది. యంత్రాన్ని అక్కడ పడేసి— విసురుగా రెండడుగులా దిగి క్రిందికి వెళ్ళిపోయింది.

తను ఖిన్నుడయ్యాడు. ముందే మామూలుగా యంత్రాన్ని ఆమె కందిస్తే— చూసేదే లేక అక్కడ పెట్టేదో— లేక చూసినా అంతగా పట్టించుకొనేది కాదో !! అలా కకుంటే తను అదివరకు చూడ నట్టు నటించి అప్పుడే చూసినట్టు— ఆమె ఎదు రుగానే చూసేవాడు.

కాని ఇప్పుడు విషయం మించింది. నగ్నంగా ఉన్న స్త్రీని భర్త అలా చూడ్డంతో ఆమెకు లజ్జ, రోషం, అభిమానం— అన్నీ పెనవేసుకున్నాయి.

ఆ రాత్రి తను ఆమెను ప్రసన్నురాలిని చేసుకోటానికి ఎన్నో యిబ్బందులు పడాల్సివచ్చింది. చివరికి ప్రసన్నురాలై ఆమె తనను పూర్తిగా క్షమించి ఆ విషయం మర్చిపోయింది. పార్వతి దేవత.

ఈ నాడా పార్వతి లేదు. అద్దం పగిలిన ఆ యంత్రం ఇంట్లో ఏ మూలో పడివుంది. ఒహూశా— వెతికితే, బాగుచేస్తే చక్రాల కుర్చీలో బయటకు వెళ్ళి చూసినా—తన నేత్రాలు ఏ యంత్రంలో నుంచీ అంత దూరదృశ్యాన్ని చూపించలేవు. పగలే మసగ్గా కనిపించే మనుష్యులు, అలికినట్లు కనిపించే ప్రకృతి.

ఆ రోజులు మళ్లీ జీవితంలో రావు. పార్వతి వెళ్ళిపోయింది — తన జీవితంలో వెన్నెల పోయింది. మనను బరువెక్కటంవల్ల కళ్లల్లోకి నీరు వచ్చిందేమోనని కన్నులు తుడుచుకున్నాడు — పాడికళ్ళు చేతికి తగిలాయి. గోడుకున్న ఫోటోలో పార్వతి ముఖంవంక చూసాడు. సానుభూతిగా, జాలిగా తనవైపు చూస్తున్నట్లనిపించింది. ఆ బొమ్మకే ప్రాణంవస్తే యిప్పు డమాంతంవచ్చి తన హృదయంపై వాలిపోయి వేడి కన్నీరు కురిపించేది.

"పార్వతీ నీవు పోయావు— నేను మిగిలాను. ఎప్పుడు "కల్సుకుంటామో!" అనుకున్నాడు రామకృష్ణయ్య.

పార్వతి తనకు జీవితంలో మాధుర్యం చూపి— ఇంటిని స్వర్గంచేసిన దేవత. శాపం తీరగానే విముక్తురాలైనట్లు ఆమె తనను హఠాత్తుగా వదిలి వెళ్లిపోయింది.

"ఏ మధుర క్షణంలోనో తను, అనేవాడు— "పారూ ! నేను చనిపోతే ఏం చేస్తావ్?"

ఆమె తన నెత్తిన ఒక్క మొట్టికాయ వేసి, "దెబ్బ తగిలిందా?" అంది.

తనకు నవ్వు వచ్చింది. "కొట్టి దెబ్బ తగిలిందా అని అడుగుతావేం? చిన్నప్పుడు మా అమ్మకూడా ఇంత గట్టి మొట్టికాయ వేయలేదు" అన్నాడు ఆమెవంక ఉడుకుమోత్తనంగా చూస్తూ.

"లేకపోతే ఏమిటా మాటలు?" అంది.

"ఏం జరక్కూడదా! లోకంలో ఎన్ని చూడటంటంలేదూ?"

"జరగొచ్చు, కాని, మన విషయంలో అలా జరగదు." •


"ఎలా జరుగుతుందేమిటి?"

పార్వతి కనిపించని దైవాన్ని కోరిక కోరుతున్నట్టుగా శూన్యంలోకి చూస్తూ "మీకన్నా ముందు నేనే రాలిపోతాను" అంది నెమ్మదిగా.

"పార్వతీ" ఆ నాడు బాధగా పార్వతి తనను వదిలి వెళ్లిపోతుందా? తను అది భరించగలడా?? తలుచుకున్నంత మాత్రంలోనే హృదయం బాధతో మెలికలు తిరిగిపోయింది. ఆమెను ఆవేగంగా దగ్గరకు లాక్కుని గట్టిగా కౌగలించుకొని

"వద్దు పార్వతీ ! నన్ను వదిలిపోకు— వనెప్పుడూ వదలకుమవ్వు లేకపోతే నన్నెవరు చూస్తారు. నేనెవరిక్కావాలి?" అన్నాడు. ఆమె ఏమీ మాట్లాడలేదు. అతని కౌగిలిలో లతలా ఇమిడిపోయి మౌనంగా కన్నీరు తుడుచుకుంది. కాని, అలా జరగదని హామీ ఇవ్వలేదు.

ఏ తథాస్తు దేవతలు ఆ క్షణాన తథాస్తు అన్నారో అక్షరాలా పార్వతి ఆనాడు అసుర సంధ్యవేళ అన్నట్లుగానే జరిగింది.



తన జీవితం లో ఓపిక తగ్గక ముందే, వార్ధక్య వ్యాధులు తనను చుట్టుముట్టక ముందే పార్వతి ఏ జబ్బూ లేకుండా హఠాత్తుగా గుండె ఆగి మరణించింది.

ఈసారి రామకృష్ణయ్య కళ్లల్లోకి ఏమూలో దాగివున్న కన్నీరు కొద్దిగా పొంగింది. ఆ కన్నీటి తెరల్లోనుంచి పార్వతి తన ననునయిస్తూ చిన్న చిరునవ్వు నవ్వినట్లనిపించింది. ఆయన కన్నీరు తుడుచుకొని చూసాడు. ఫోటో నవ్వుతుందా? భ్రాంతి......కాని, ఆయనకాస్త హాయనిపించింది.

అదే సమయంలో బిందు ఆ గదిలోకి వచ్చింది. బిందు తన బొమ్మలు, ఆట సామానంతా ఆ గదిలోనే ఒక బీరువాలో దాచుకొంటుంది.

ఆడుకోవటంమాత్రం క్రింది హాలులో. ఆ ఆట వస్తువులలో ఏ ఒక్కటి మరచిపోయినా— మోపిగా రెండంతస్తులూ ఎక్కివచ్చి తీసుకుపోతుంది. ప్రతి సారీ పైకి వచ్చినప్పుడు— "తాతయ్యా, నా బొమ్మ జాగ్రత్త ! ఎవరినన్నా తియ్యనిచ్చేవ్ !!" అని హెచ్చరించి వెళ్తుంది. ఆమె కదలలేని బొమ్మలకు— మంచంలోన్చి లేవలేని తాతయ్య కాపలా ! అరగంటనుంచి క్రింద మధుసూధనుడు ఎవరితోనో మాట్లాడుతున్నాడు. అతని గొంతు రామక్రిష్ణయ్య

చిరంజీవులు

ఆనవాలు పట్టలేకపోతున్నాడు. బిందును పిలిచి ఆ వచ్చిందెవరో తెల్సుకోవాలన్పించింది. కాని, ఈ అల్లరిపిల్ల కథలైతే గంటల తరబడి తనదగ్గర కూర్చుని వింటుంది. కాని— ఉత్తప్పుడు ముద్దొచ్చి పిల్చినా దగ్గరకు రాదు. అయినా రామకృష్ణయ్య ఆశ అంతరించలేదు.

"బిందూ! ఇలారా—!" అని పిల్చాడు.

తన బీర్వాలోంచి బొమ్మను తీసుకుని వెళ్ళ బోతున్న బిందు ఆగి, "ఎందుకు?" అంది.

"దగ్గరికి రా— చెబుతాను."

కాని బిందు రాలేదు.

"ఫిలాగా నాకు చెముడు లేదులే, ఇక్కడున్నా వినపడుతుంది. చెప్పు" అంది.

తాతయ్యకోపం వచ్చింది. "సరే వెళ్ళు. కాని, ఒక్క విషయం. ఇక నీ బొమ్మలుమాత్రం నేను చూడను. తెల్సిందా?"

బిందు ఇరకాటన పడింది. తన బొమ్మలకు తాతయ్య కాపలా లేకపోతే కష్టం. కొట్టుకుని కాళ్ళూ చేతులూ విరగ్గొట్టుకోవొచ్చు. లేక ఆ మధ్య వచ్చిన పిల్లలెత్తుకపోయే వాళ్ళు— ఎత్తుకుపోయినా పోవచ్చు. క్రింద ఎన్నో పనులతో సతమతమయ్యే తను అదంతా చూడాలంటే కుదిరేది కాదు. అందుకే తాతతో రాజీపడడం మంచిదని ఆ చిన్ని మనసుకు తోచింది.

నెమ్మదిగా తాతయ్య దగ్గరకు వచ్చి "చెప్పు తాతయ్యా? ఎందుకు పిల్చావు" అంది.

అలా దారికిరా అనుకున్నారు తాతయ్య.

"క్రింద మీ నాన్నతో మాట్లాడే దెవరు ?"

"వోస్! అదా ! పరంధామయ్యగారు"

"ఓ. పరంధామయ్యగారా ! ఇందాకట్నుంచీ గొంతు ఆనవాలు దొరక్క చస్తున్నాను. బిందూ నాకు చెముడన్నావు కదూ ! క్రింద మీ నాన్న, పరంధామయ్య మాట్లాడే మాటలు వినిపిస్తున్నాయి తెలుసా !" అన్నాడు.

"ఎందుకు వినిపించదూ ! వాళ్ళిద్దరూ తగూ పెట్టుకొంటుంటే వీధంతా వినిపిస్తుంది."

"ఇప్పుడు తగూ పెట్టుకుంటున్నారా" అన్నాడు విస్మయంగా.

"తగూ కాదులే, అంత పెద్దగా అరిచి మాట్లాడుకుంటున్నారు"

"అంతేకద !" అని తృప్తిగా వూపిరి పీల్చాడు

"మరి, నేను వెళ్తున్నాను తాతయ్యా ! బీర్వా, బొమ్మలు, జాగ్రత్త. ఎవర్నీ తియ్యనియ్యకు"— బిందు వెళ్ళిపోయింది.

రామకృష్ణయ్య ఆమె వెళ్ళిన వంక చూస్తూ, అలా దారిలోకిరా అనుకున్నాడు. లేకపోతే, తన దగ్గరా ఈ వెర్రి మొర్రి వేషాలు ! ఇప్పుడు బిందును చూస్తే చిన్ననాటి 'వసు' జ్ఞాపక మొచ్చింది. ఇద్దరూ ఆడుకునే వారు. కొట్టుకునే వారు తగువు లాడుకునేవారు. మళ్లీ కలిసి పోయేవారు. చాలా సాహసంగా ఉండేవారు. అమ్మో ! వసు కాస్త అల్లరి పిల్లా ? తను కాబట్టి నెట్టుక వచ్చాడు ! మరొకరైతే ఆమెతో స్నేహాన్నెనాడో తెంపేసు కునేవారు.

రామకృష్ణయ్య ఒక్కసారిగా పదకొండు సంవత్స

రాల బాలుడై పోయాడు. చిన్ననాటి విషయాల్లో లేచిపోసాగాడు. అవును. వసు అప్పుడు ఎనిమిది సంవత్సరాల పిల్ల. తమ ఇంటి ఎదురిల్లు. తనకప్పటికే బాగా వూహ వచ్చింది.

విద్యాభ్యాసం కోసం యువ్వనం వచ్చినా్దకా పట్నవాసం చేసిన నాన్నగారు ఒక్కసారి పల్లెల్లో ఇమడలేక పోయారు. అందుకే పల్లెల్లో కాలుమీద కాలువేసుకొని, హాయిగా కాలం గడప గలిగినా, స్థిరాస్థి ఉన్నా— అది కవుళ్లకిచ్చి పట్నం వచ్చి ఉద్యోగం చేయసాగారు. తాము దాదాపుగా పట్నవాసులై పోయారు. ఏడాది కొకసారి నాన్నగారితో తనూ, అమ్మా, మిగిలిన వారూ పల్లెవెళ్లి వచ్చేవారు. అక్కడంతా తనను "చినబాబు, చినబాబు" అని వాత్సల్యంతో చూసేవారు. తనకు పల్లెకు పోయినప్పుడు ఏమీ తోచేది కాదు. ఎప్పుడు. ఎప్పుడు పట్నం చేరుతానా అని తహతహలాడి పోయేవాడు. పైకి చెప్పక పోయినా, నాన్నగారూ అంతే! అమ్మమాత్రం పట్నం ఇష్టమో, పల్లె ఇష్టమో తెలీకుండా కనిపించేది. ఒకసారి తను అడిగాడు.

"అమ్మా, నీకు పట్నం ఇష్టమా, పల్లె ఇష్టమా ?" అని.

అమ్మనవ్వి, "నీకూ !" అంది.

"నాకు పట్నమే ఇష్టం."

"ఎందుకని ? మనకు స్వంత భూములు, ఇల్లూ, అన్నీ ఇక్కడున్నాయిగా, పట్నంలో మనకేముంది?" అంది అమ్మ.

పట్నంలో తనకేముందో అమ్మకు చెప్పటానికి సిగ్గనిపించింది. మవునంగా ఉండిపోయాడు.

"ఏముందిరా పట్నంలో ? అద్దె ఇల్లూ, సినిమాలూనా ?"

"మరి నాన్నగారు ఎందుకు పట్నంలో ఉండిపోయారు ?" ఎదురు ప్రశ్న వేసాడు.

అమ్మ ఎందుకో ఒక్క నిట్టూర్పు విడిచింది తను అమ్మ ముఖంకేసి అయోమయంగా చూసాడు.

"ఆయనక్కడ ఉద్యోగం ఉంది" అంది పొడిగా.

"నేనూ చదువుకొని ఉద్యోగం చేస్తాను" అన్నాడు.

అమ్మ నవ్వి వూరుకుంది.

"మరి, చెప్పవేమే ! నీకు పల్లె ఇష్టమా ?— పట్నమా ?" అని మళ్లీ అడిగాడు తను.

"ఎక్కడున్నప్పు డదియిష్టం"

"కాదులే— పట్నమే' అన్నాడు తను.

"ఎందుకనో చెప్పు" —

"అక్కడ విశాలాక్షమ్మగారూ, సుభద్రమ్మగారూ అందరూ ఉన్నారు. దంచకుండా బియ్యం వస్తాయి. తియ్యకుండా పాలువస్తాయి. పాదులు పెట్టకుండా కూరలు వస్తాయ్."

"బాబూ !" అని అమ్మ తనను దగ్గరకు లాక్కుంది.

ఎందుకో అమ్మ బాధ పడుతుంది. అదేదో తనకు తెలీదు. నాన్నగారొక్కొక్కప్పుడు అమ్మను చూస్తే చిరున లాడుతారు. అమ్మ దిగులుగా కళ్ల నీళ్లు తుడుచుకుంటుంది. ఎందుకో ఏమిటో అర్థం కాదు.

కాని తనకు పట్నం అంటే ఇష్టం ఎందుకని ?

"వసు" కోసం. వసు తమ ఎదురింటి వారమ్మాయి. అది వరకు వాళ్లు మంచి వాళ్లు కారు. వాళ్లు ఇల్లు ఖాళీ చేయగానే— వసువాళ్ల అమ్మా, నాన్న వచ్చారు. ఎర్రగా, ఎర్రతేలులా ఉండే వసుతో తనకు చూడగానే స్నేహం చేసుకోవాలనిపించింది. ఆ అమ్మాయి తను చదివే బడిలోనే— తన క్లాసులోనే చేరింది. అది తనకు చాలా సంతోషం కలిగించింది.

బడి వదలగానే— ఆ ఇంటికి వస్తూంటే ఆమెను సమీపించి, "నీ పేరు" అని అడిగాడు.

"వసుమతీదేవి" అంది.

"అబ్బో, చాలా పెద్దపేరే !"

"నీ పేరు ?"

"రాము"

"చాల చిన్న పేరు"

"అవును. మీ ఇంటి కెదురుగానే మా ఇల్లు" అన్నాడు.

"అయితే. . . . ?" అంది.

"మనం స్నేహంగా ఉండొచ్చు. కల్సి బడికి రావచ్చు— పోవచ్చు— ఏమంటావు?"

"వీల్లేదంటాను"

"యేం?"

"నీతో నాకు స్నేహమేమిటి? నీవు మగ పిల్లవాడివి —మీ మగపిల్లలంతా కల్సి ఆడపిల్లల్ని ఆటలు పట్టిస్తారు." అంది.

"నేనలా పట్టించను"

"సరే అయితే—"

"నిన్ను 'వసూ' అని పిలుస్తాను— ఏమంటావు?

"వీల్లేదంటాను, నా పేరు వసుమతీదేవి, అలానే పిలువు"

"కాదు. . 'వసు' అంటే చూడు— చిన్నగా అందంగా ఉంది"

"లేదు. ఇంట్లో వాళ్లు అలా పిలిస్తేనే నా కోపం వస్తుంది."

"సరే, అలాగే పూర్తి పేరుతో పిలుస్తాలే— కాని, అదంతా అలవాటైన దాకా వసు అని పిలిస్తే కోపం రాదుగా !"

"రాదు— కాని నీవు నా పూర్తి పేరుతోనే పిలవటానికి ప్రయత్నించు."

"అలాగే"

అలా ప్రారంభమైంది ఆ స్నేహం. కాని తను మాత్రం పూర్తి పేరుతో ఆమెను పిలవలేదు. వసూ అనే అనేవాడు. ఇద్దరూ సన్నిహితులయ్యాక పట్టింపే లేక పోయింది. కాని "వసు" ప్రతి చిన్న విషయానికీ తన మాటే నెగ్గాలని ప్రయత్నించేది. అది తనకు నచ్చేది కాదు. దాంతో తగువు పడేది. ఒక పూట మాట్లాడుకునే వారు కారు. ఒకసారి తనకు జ్వరం వచ్చింది. 'వసు'— పాపం రోజూ వచ్చి చూసి పోయేది. "పాడు బడి ! పాపం, నీ దగ్గరుండకుండా ఇదొకటి—" అని విసుక్కునేది.

తనూ బాధ పడేవాడు. అయితే తన బాధ వేరు— తను స్కూలుకు వెళ్లేలోపుగా 'వసూ'తో మరెవరైనా జట్టు కలుపుతాడేమోనని ! కాని, అలా జరగలేదు. వసూ తనొక్కడితోనే జట్టు కలిపింది. మిగిలిన ఆడపిల్లలంతా వసూ నుడికించేవారు— రాము—నీమొగుడని ! అయినా వసు లెక్క చేయలేదు.

ఇంట్లోవారు వారిస్నేహం చూసి ముచ్చట పడేవారు. పెద్దవారు కూడా వాడిని చూసి వరుసలు కలుపుకున్నారు. అంతా— ఆత్మ బంధువుల్లా— ఏ పండుగ పబ్బం వచ్చినా ఎక్కడో ఒకే చోట భోజనాలు చేసేవారు.

ఇలా రెండు మూడు సంవత్సరాలు గడిచిపోయాయి! వసూ—తన స్నేహం వృద్ధి చెందింది. ఈ గడిచిన కాలంలో తాము ఎన్నోసార్లు పోట్లాడుకున్నారు— వెక్కిరించుకున్నారు— విడిపోయారు కల్సుకున్నారు.

వసూకు— వీధి చివరనున్న పున్నాగ చెట్టు పువ్వులంటే ఇష్టం. అయితే అవి ప్రొద్దెక్కి లేచేది.

32 వ పేజీ చూడండి



ఈ సినిమాలో రాములవారి వనవాసం సీను చాలా అద్భుతంగా వుంది సుమీ !

ఇటలీలో విదుషీమణులు!

జె. వరలక్ష్మి

అందమైన దేశం ఇటలీ! విశ్వ విఖ్యాతమైనది రోమ్ నగరం! మూడు వైపులా సముద్రం, ఒక వైపున ఆల్ప్స్ పర్వతాలు కలిగిన ఈ దేశం దాదాపు ఒక ద్వీపం వంటిది. ఎన్నో నదీ నదాలు, శిల్ప విశేషాలు, కళాఖండాలు కలిగిన ఇటలీ విభిన్న సంస్కృతులకు నిలయం. అతి ప్రాచీనమైన ఈ దేశం రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఎన్నో విధాల మారిపోయింది. యూరప్‌లోని మరే యితర దేశం ఇంతగా మార్పు చెందలేదు. అన్ని రంగాలలోనూ పోల్చుకోడానికి వీలులేనంతగా మారిపోయింది. పాతకు, కొత్తకు జరుగుతున్న యీ సంఘర్షణ ప్రతిచోటు, ప్రతి విషయంలోనూ కళ్లకు కట్టినట్లు కనపడుతున్నదంటే అతిశయోక్తి కాదు.

ఇటలీదేశపు స్త్రీల ప్రతిపత్తిలోనే నేటికీ, నాటికీ ఎంతో తేడా! 21 శతాబ్దాల క్రిందట స్త్రీలు, బంగారు ఆభరణాలూ, విలువైన దుస్తులూ ధరించడాన్ని నిషేధిస్తూ ఒక 'లా' ఉండేది. దానికి వ్యతిరేకంగా కొందరు స్త్రీలు రోమన్ ఫోరం వద్దకు వెళ్లి అలజడి చేయగా సెనేటర్ కాటో తోటివారితో ఇలా అన్నాడట. "జాగ్రత్తగా ఉండండి! ఆడవాళ్లే నిజంగా మీకు సమానస్థులయితే, వాళ్లు మీకు యజమానులు కావటానికి ఎంతోకాలం పట్టదు" అని.

ఇటాలియనుల సాంఘిక చరిత్రలో పురుషుల ఆధిపత్యం అనేది ఒక పట్టుకొమ్మ. దీని చుట్టూతా మిగతా సాంఘికాచారాలు, నియమాలు అన్నీ అల్లబడి ఉన్నాయి. నిజానికి సెనేటరు కాటో అలా వార్నింగ్ ఇచ్చాడంటే అందులో ఆశ్చర్యపడాల్సింది ఏమీలేదు. ఇక స్త్రీల గొప్పతనం యావత్తూ పురుషుల ఆజ్ఞలనూ శిరసావహించడంలోనే ఉన్నదని ఆ రోజుల్లో వారి నమ్మకం! స్త్రీ గోవులాగా ఉండాలనీ, పురుషుని ఆధిపత్యానికి లొంగి ఉండటమే ఆమె జీవిత పరమావధి అనీ ఆ కాలపు ఇటాలియనుల ప్రగాఢ విశ్వాసంగా తోస్తుంది.



ఇంటికి యజమాని పురుషుడే! ఈ ఆధిపత్యాన్ని ఏ పరిస్థితులలోనూ ఎవ్వరూ కాదనటానికి వీలు లేదు.

రోములో అతి ప్రాచీనమైన ఒక శాసనం ఉంది. దాని ప్రకారం పురుషులకు "పాట్రియా పొటెస్టాస్" అనే హక్కు ఉంది. దాని ప్రకారం బిడ్డల మీద సంపూర్ణమైన హక్కులు గృహ యజమానికి ఉండేవి. ఆయన బిడ్డలను ఏ పనిలోనైనా వినియోగించవచ్చు. హింస పెట్టవచ్చు, ఆఖరుకు బానిసలుగా అమ్మినా తప్పులేదు. ఆ హక్కును కాదనటానికి గాని, వ్యతిరేకించడానికిగాని ఎవరికి ఏ రకమైన హక్కు లేదు.

తల్లికి ఇంటి విషయాల్లో ఏమీ జోక్యం ఉండేది కాదు. కుటుంబ ఆదాయ వ్యయాలతో కూడా ఆమెకు పనిలేదు. కాని గృహ నిర్వహణ బాధ్యత మాత్రం ఆమెదే! ఆమె గృహ సామ్రాజ్యానికి పట్టమహిషి! ఈ ప్రధాన సూత్రంమీద ఆధారపడి, ఇటాలియనుల జాతీయ జీవనం ఉండేది. తర్వాత కూడా ఇటలీ దేశంలో ఎన్నో రాజకీయ, ఆర్థిక దుమారాలు వచ్చినా, రూపం చెడకుండా ఉండగలిగింది ఒక్క కుటుంబ వ్యవస్థ మాత్రమే! అందువల్లనే ఈనాటికీ "మధ్యతరగతి" ఆ దేశంలో నిలువగలిగి ఉన్నది. కాని ఇప్పుడిప్పుడు నవనాగరికత ప్రభావంవల్ల కుటుంబ వ్యవస్థయొక్క రూపం మారిపోతున్నది. శిథిలమైపోతున్న ఈ పురాతన వ్యవస్థలోనుంచి అప్పుడే బీటలు కన్పిస్తున్నవి. దీని ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడప్పుడే వూహించి చెప్పటం కష్టం!!!

ఎన్ని మార్పులు సంభవించినా నేటికీ స్త్రీలలో అధిక సంఖ్యాకులు సాంప్రదాయసిద్ధంగా వస్తున్న ఆచారాలకు కట్టుబడే జీవిస్తున్నారు. విడాకులు అనేవి ఇటలీలో న్యాయశాస్త్ర విరుద్ధమైనవిగా పరిగణించబడుతున్నవి. కుటుంబ బంధం అనేది అవిచ్ఛిన్నమైనదిగానూ, ఎట్టి పరిస్థితులలోనూ మార్పులకు అతీతమైన, పరమ పవిత్రమైన వ్యవస్థగానూ, గౌరవించబడుతున్నది. నికృష్టమైన పేదరికంలో బాధపడుతున్నా, 'కుటుంబ భద్రత' అనేది ఉండటంవల్ల, ఏ రాజకీయ విధానమూ ఇవ్వలేని ధైర్యాన్ని, బలాన్ని ఇటాలియనులు పొందగలుగుతున్నారు. అందుచేత మానసిక శాస్త్రజ్ఞులతో ఇటలీ దేశస్థులకు పనే లేదు. పురుషునికి సేవ చేయడానికే స్త్రీ సృష్టించబడినదా అన్నంతగా ఇటాలియన్ స్త్రీలు మెలుగుతున్నారు. అలా చేయడంలో ఆమె కుటుంబ భారాన్ని వహించడమే కాక, కుటుంబాన్ని రక్షిస్తున్నట్లుగా భావిస్తున్నది.

చట్టాలు, సాంఘిక కట్టుబాట్లు ఎలా ఉన్నా కొందరు స్త్రీలు విశిష్టమైన వ్యక్తిత్వాన్ని సంధి

దించుకో గలిగారు. పురుషులకే అన్ని రంగాలలోనూ ఆధిక్యత ఉన్న దేశంలో 'కాథరిన్ సినానా' అనే ఆమె "పాట్రన్ సెయింట్" కాగలిగింది. ఆమెకు గలిగిన ఈ అపూర్వ గౌరవం ఆమెకు గల వాక్చాతుర్యాన్నీ, సాహసాన్నీ చాటి చెబుతుంది. విప్లవం రోజులలో (1425—1482), ఉన్నత వంశాలలోని కొందరు స్త్రీలు, పురుషులతో సమానంగా రాణించగలిగారు. 'ఫ్లారెన్సు ల్యాక్రేజియా' సాంస్కృతిక, కళా రంగాలలో పేరు పొందింది. విట్టోరియా కొలోనా అనే ఆమె మైకేల్ ఏంజెలోకి ఉత్సాహాన్ని, ప్రేరణనూ కల్గించగలిగిన ఉత్తమ మహిళ. ఆమె ఎడల గల ప్రేమ, ఆదరాభిమానాలను వెల్లడిస్తూ మైకేల్ ఏంజెలో మహత్తరంగా కవిత్వం సృష్టించ గలిగాడు. స్వయంగా విటోరియా అనేక ప్రేమ గీతాలు వ్రాసింది కూడా! వీరుగాక విప్లవంనాటి వనితలు ముగ్గురున్నారు. ఎస్టీ—సిస్టరు ఫెర్రారా, ఇసబెల్లా, బియాట్రిస్, సారియూ ఇసబెల్లా వనిచె గారు.

'ఎలిసబెట్టా' కవయిత్రి, సంగీతప్రియురాలూ, కలిగిన ఒక మేధావుల సమ్మేళనానికి యాజమాన్యం వహించింది. ఇసబెల్లా యొక్క పాండితీ ప్రకర్ష అద్వితీయం. ఆమెకు "ఫస్టు ఉమెన్ ఆఫ్ ది వరల్డ్" అనే పేరు కూడా ఉంది. ఆమె నాట్య శాస్త్రాధ్యయనాన్ని ప్రోత్సహించి ఆనందించింది. విలువైన నగల్నూ, నాణేల్నూ ధరించి జీవితంలో రసికురాలి ననిపించుకుంది. ఆమె సోదరి అయిన 'బియాట్రిస్' 14 వ ఏటనే మిలాన్ 'డచెస్' కాగలిగింది. 22 వ ఏట మరణించే లోపలనే 'మిలాన్ కోటను' యూరప్‌లో కల్లా విఖ్యాత మయినదిగా నిర్మించిన ఖ్యాతి గాంచింది.

ఫెర్రారా ప్రాంతపు మహిళలు అతి సమర్థులు అని అందరూ చెప్పుకునేవిధంగా, ఒక మామూలు హైస్కూలు టీచరు అయిన (లూయిసా బాల్డినీ) 1951 వ సంవత్సరంలో సిటీ మేయర్ కాగలిగింది.

ఇటలీలో ఫేసిజం పాలన చేసిన రోజులవి! ప్రపంచంలోని మిగతా దేశా లన్నిటిలో "స్త్రీలకు హక్కులు" లభించిన రోజుల్లో ముస్సోలినీ, ఇటాలియన్ మహిళలను తెరవెనుకనే ఉంచగలిగాడు. కాని ఆ రోజుల్లో కూడా కొందరు తమ వ్యక్తిత్వాన్ని బుజువుచేసుకోగలిగారు. "గ్రేజియా డెలెడ్డా" అనే ఆమె నవలలు వ్రాయగలిగింది. అంతేకాదు ఆమె 1926 వ సం. రంలో సాహిత్యానికి నోబెల్ ప్రైజు పొందగలిగింది. రెండవ ఆమె ప్రఖ్యాత విద్యావేత్త అయిన డాక్టర్ మేరియా మాంటిస్సోరీ! పిల్లల విద్యా విషయంలో ఒక కొత్త విధానాన్ని రూపొందించగలిగిన మహిళ ఈమెయే! ఆమె ప్రతిభ, ఆమె విద్యా విధానం 1952 వ సం॥ము వచ్చేసరికల్లా విశ్వవిఖ్యాత మయినది. ఆమె యూరప్, ఇండియా, అమెరికా మొదలైన దేశాలన్నీ తిరిగి బహుళప్రచారం చేసి తన 81 వ ఏట పరమపదించింది.

అన్ని దేశాలలో లాగా 1947 వ సం. లో నూతన రాజ్యాంగం ప్రకారం ఇటలీలో కూడా స్త్రీలకు వోటింగు హక్కు లభించింది. క్రింది తరగతుల వారికి ఫిలిం పరిశ్రమ అభివృద్ధి చెందడంతో ఎంతో ప్రోత్సాహం లభించింది. స్త్రీలు వివిధ వృత్తుల లోనూ, మహోన్నత పదవులలోనూ ఉండటమనేది అమెరికా దేశపు నాగరికత అయినప్పటికీ, అదొక మహోన్నత ఆదర్శంగా పరిగణించబడింది. ఆర్థికంగా స్త్రీ స్వతంత్రురాలు కావటం. విద్యాలయాలకెళ్ళి విద్య నభ్యసించటం తక్షణ కర్తవ్యంగా భావించబడింది. 1930 ప్రాంతాల కల్లా స్త్రీలు వేనకువేలుగా స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లి చదువుకోవటం సాగించారు. 1914 వ సంవత్సరమునుండి 1957 వ సంవత్సరము వరకు లెక్కలు చూస్తే 1914 లో 5,000 మంది మాత్రమే ఉన్న విద్యావంతులైన మహిళలు, ఈనాడు 40,000 మందిదాకా పెరిగిపోయారు. యూనివర్సిటీలలో చేరి చదివేవారిలో మూడవ వంతు మహిళలు. కాని యిక్కడ మరొక విషయం గమనార్హమైనది. చాలామంది డిగ్రీ తీసుకోక పూర్వమే చదువులు మానివేయుటం జరుగుతున్నది. డిగ్రీలు తీసుకున్నవారు 1914 లో వెయ్యిమంది అయితే 1957 నాటికి వారి సంఖ్య 7,000 వరకు పెరిగింది. మొత్తంమీద స్త్రీలకు ఆర్థిక సమానత్వం లభించింది. ఇక మధ్య తరగతి స్త్రీలకు "వివాహం" ఒకటే జీవన మార్గం. మరొకరు పోషిస్తూ ఉంటే, వారి అండదండలతో జీవించటమే పూర్వకాలం నుంచి ఈ తరగతివారు ఎరుగుదురు. కాని, ఈనాడు వారి పరిస్థితి కూడా కొంత తారుమారయింది. జీవనప్రమాణం విపరీతంగా పెరిగిపోయింది కాబట్టి సంపాదించగలిగిన స్త్రీని భార్యగా పొందటానికి పురుషులు కూడ అలవాటు పడుతున్నారు.

ఎందరో మహిళలు ఫ్యాక్టరీ వర్కర్లుగానూ సేల్సు గర్ల్సుగానూ, టెలిఫోన్ ఆపరేటర్లుగానూ, ప్రొడ్యూసర్లుగానూ, పబ్లిషర్లుగానూ, హోటల్ యజమానులుగానూ, ట్రావెల్ బ్యూరో ఆఫీసర్లుగాను పనిచేస్తున్నారు. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలలోని అన్ని ఉద్యోగాలకు స్త్రీలు అర్హులే. ఒక స్త్రీ మేయర్‌గానూ, సెనేటరుగానూ, డిప్యూటీగానూ, లేక డిప్లొమాట్‌గానూ ఎన్నిక కావటానికి ఏ రకమైన ఆటంకమూ లేదు. కొందరు స్త్రీలు జడ్జీలుగా కూడా ఉన్నారు. ఇటలీలో ప్రసిద్ధి చెందిన న్యాయవాదులు ఎందరో మహిళలు! ఇక డాక్టర్లు సరేసరి. పేరెన్నికగన్న డాక్టర్లలో ప్రథములు మహిళలే! లైబ్రరీలు, మ్యూజియమ్‌లు, స్కూళ్ళు దాదాపు స్త్రీలచేతనే నడుపబడుతున్నవన్నా అతిశయోక్తి కాదు. మిలాన్‌లో బిజినెస్ మానేజర్లు ఎందరోమహిళలు! వారిలో ఒకామె "సిగ్నోరా సిల్వియా పిసోని". ఈమె ఒక వస్త్రపు మిల్లు నడుపుతున్నది. తన భర్త మరణానంతరం వ్యాపార బాధ్యతలు స్వీకరించి ఈమె "కావెలియక్ డెల్లారి పబ్లికా" అనే బిరుదు పొందగలిగింది. ఆమె ఒక సందర్భంలో మాట్లాడుతూ "మొదట్లో నాకు చాలా కష్టమనిపించింది. ప్రతివారు నన్నొక స్త్రీగానే చూశారు. కాని, వ్యాపారంలోని మెళుకువలన్నీ గ్రహించాను. మొదట్లో నన్ను నిరాదరణగా కొందరు చూసినా లక్ష్యపెట్టకుండా నా పని నేను చూసుకున్నాను. రాను రాను, నా కృషిని అందరూ గమనించారు. ఒక పదవిని కూడా సంపాదించ గలిగాను. ఇప్పుడు కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లి పురుషులతో, నా వ్యాపార విషయాలు మాట్లాడుతాను. నా కిప్పుడు చాలామంది మిత్రులు, శ్రేయోభిలాషులు ఉన్నారు" అంటుంది సగర్వంగా!

దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఇంకా ఈ ఉంఖారావం పూర్తిగా వినపడనట్లే తోస్తుంది. సిసిలీ పట్టణంలో 30 మంది లాయర్లు మాత్రమే ఉన్నారు. పోలీసు ఉద్యోగాలలో చేరడానికి 600 మంది ముందుకు వచ్చినట్లు తెలుస్తుంది.

'మేరియా స్పాగ్నొలెట్టీ లాంజా' అనే ఆమె ఒక లాయరు. ఇటలీలోని ఉమెన్ జ్యూరిస్ట్స్ యూనియన్‌కు అధ్యక్షురాలు. ఎనిమిదేళ్ళ వయస్సుగల తన బిడ్డ నుద్దేశించి చెబుతూ "నా బిడ్డ జడ్జి కావచ్చు. మరేమైన కావచ్చు. తన యిష్టప్రకారం ఆమె తన వృత్తిని నిర్ణయించుకోవడానికి సమస్త సదుపాయాలూ కలుగజేస్తాను" అంటుంది మురిపెంగా!

పాల్మా బుకారెల్లీ అనే ఆమె రోమ్‌లోని ఆధునిక కళా ప్రదర్శన క్యూరేటరు. "మత సంప్రదాయాలు అలా ఉంచి సీరియస్‌గా ఆలోచిస్తే ఇటలీలో మహిళలు ఇంకా వెనుకబడి ఉండడానికి కారణం మహిళలే." అంటుంది. ఏ విషయాన్నీ పట్టుదలతో నిర్వహించలేక పురుషులమీదనే బాధ్యతంతా వదిలివేయటం వల్ల వారు ఇంకా వెనుకే ఉన్నారు అని ఆమె విమర్శిస్తుంది.

ఒక రచయిత్రి యిలా వ్రాస్తుంది: "అవరోధాలను, అడ్డంకులను దాటుకుంటూ, మెల్లి మెల్లిగా ఇప్పుడిప్పుడే ఇటాలియన్ మహిళ ఇంటి ఆవరణ దాటి బయటి ప్రపంచంలోకి అడుగు పెడుతోంది. కాని ఇటాలియన్ మహిళలకు పెట్టని ఆభరణమైన స్త్రీత్వం తగ్గిపోతున్నదనే విమర్శ తప్పటంలేదు" అంటుంది.

మహిళ విషయంలో ఏ హక్కులు, సౌకర్యా

30 వ పేజీ చూడండి

మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్యవంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇపుడే!

నివియా – వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Alyars C-248-TEL

ఇండియాలో సోల డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

25-9-1964 శుక్రవారము మొదలు 1-10-1964 గురువారము వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం అనుకూలంగా ఉంటుంది. వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలించగల సూచనలు ఉన్నాయి. రావలసిన డబ్బు సమయానికి అందడం వలన అన్ని వ్యవహారాలూ ఒడుదుడుకులు లేకుండా నెరవేరవాతాయి. భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా, యే కార్యక్రమమూ నిలచిపోదు. వృత్తిలో కార్యభారం పెరుగుతుంది కాని దానికి తగిన ప్రయోజనం కూడా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది, ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయాల్లో ఇదివరకు ఉన్న ప్రతిఘటన చాలవరకు తొలగి పోతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

25, 26, 27 తేదీలు మంచివి. మిగిలినవి సామాన్యం.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.

ప్రతి వ్యవహారమూ అటస్వప్రాయంగా నెరవేర్చాలని ప్రయత్నించడం వలన వృత్తి వ్యాపారాల్లో వ్యయ ప్రయాసలకు గురి కాగలరు. భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో వెంటనే విశేషమైన ప్రయోజనం లేక పోయినా ముందు యోగించుటకు అవసరమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ఇంతవరకు మీరు చేసిన కృషికి తగిన ఫలితాన్ని ఈ వారం మీరు పొందగలరు. ఉద్యోగంలో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. విద్యారంగంలో మీ కృషి ఫలించ గల సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు— ఆరోగ్యం గతవారంలో కంటే బాగా ఉంటుంది శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. 25వ తేదీ మంచిది కాదు. మిగిలినవి మంచివి.

మిథునం :

(మృగశిరం 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

అన్ని వ్యవహారాల్లోను మీ పరిస్థితి అరటి ఆకు, ముల్లు సామెతలోని అరటి ఆకువలె ఉంటుంది. ఇతరుల పొరపాటుల వలన కూడా మీరే బాధ పొందవలసిన స్థితి యేర్పడుతుంది. వృత్తి వ్యాపారాల్లో మీరు తల పెట్టిన నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందక లాభం వచ్చే వ్యవహారాలను కూడా వదలుకో వలసి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉండదు. సాధ్యమైనంత వరకు ప్రతి వ్యవహారమూ స్వయంగా చూడడం మంచిది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

మీ	మే	వృ	మి
	చం	గు	రా
శ	వారఫలం		కు శు
	మహేష్		
కే			ర బు

స్త్రీలకు— స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

26, 27 తేదీలు మంచిది కావు. మిగిలినవి మంచివి.

కర్కాటకం :

(పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం వ్యవహారికంగా బాగా ఉన్నా మానసికంగా అంత సంతృప్తికరంగా ఉండక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో అధికారుల వలన జరగ వలసిన పనులు సులభంగా నెరవేరడం వలన లాభం కలుగుతుంది. మీరు ఇంతవరకు రాదనుకొన్న డబ్బు అందగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో పోటీ వారితో పోటీ తాత్కాలికంగా తగ్గడం వలన కొంత అభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో కొన్ని మార్పులు రావడం వలన బాధ్యత పెరుగుతుంది.

28, 29 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం గడచిన వారం కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అన్ని వ్యవహారాలూ మీరు అనుకొన్నట్లుగా జరుగుతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తి రీత్యా శ్రమతో కూడిన ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అమలు జరిపి అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. కోర్టు వ్యవహారాల్లో వ్యతిరేక వాతావరణం యేర్పడుతుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కొన్ని మార్పులు వస్తాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సూచన

మాతన వ్యవహారాలు ప్రారంభించడానికి, ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి మంచివి అని వ్రాసిన తేదీలు అనుకూలంగా ఉంటాయి. మంచివి కాని తేదీల్లో అనుకూలమైన సంఘటనలు జరగడానికి అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

30, 1 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం అప్పుడప్పుడు మీకు అంతగా ఇష్టంలేని సంఘటనలు జరిగినా, మొత్తం మీద బాగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అనుకోని అనుకూలత లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో అభివృద్ధిని సాధించగల సూచనలు ఉన్నాయి. కేవలం మీ పనులే కాకుండా మిత్రుల వ్యవహారాలను కూడా చూడడం వలన కార్యభారం పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలు ఇదివరకటి కంటే బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేస్తారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించుటకు అవకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్య విషయంలో జాగ్రత్త చాలా అవసరం. కుటుంబ వ్యవహారాలు మామూలుగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

25 వ తేదీ మంచిది కాదు. మిగిలినవి మంచివి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా.)

గత వారంలో మీరు ప్రారంభించిన వ్యవహారాలకు ఈ వారం కొన్ని ఆటంకాలు రావడం వలన మీకు నిరుత్సాహం కలుగుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనం కంటే ప్రయాస అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో మాట పట్టింపు వలన కొంత శ్రమ కలిగినా మీ మాట నెగ్గగల సూచనలు ఉన్నాయి. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాల వల్ల ఇప్పుడు ఆర్థికంగా ఇబ్బంది రావచ్చును. ఆరోగ్యం బాగా ఉన్నా శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరిగినా, అన్ని పనులూ సంతృప్తికరంగా నెరవేరతాయి. అధిక వ్యయం చేస్తారు.

26, 27 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం కూడా అన్ని వ్యవహారాల్లోను ప్రోత్సాహం లభిస్తుంది. దీర్ఘ కాలానికి ఫలితాన్ని ఇచ్చే ప్రణాళికలు అమలు జరపడానికి అనువైన సమయం

వారఫలం

సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించ గల సూచనలు ఉన్నాయి. వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలను మీ కంటే పెద్ద వారు కూడా ఆమోదిస్తారు కాని కొంత మంది వ్యక్తులు మీ మంచి తనాన్ని అసరాగా తీసికొని మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. ఉద్యోగంలో మీ పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం సంతృప్తి కరంగా ఉంటుంది.

స్త్రీలకు— సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాము ఖ్యత పెరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో విజయాన్ని సాధిస్తారు.

25, 28, 29 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం గత వారం కంటే బాగా ఉంటుంది. కాని మీరు యే మాత్రం యేమరుపాటు చూపినా నష్టం తప్పదు. వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు యేర్పడిన చికాకులు చాలా వరకు తొలగి పోతాయి. అధికారుల వలన జరగవలసిన పనులు అకారణంగా ఆలస్యం కావడం వలన వ్యయ ప్రయాసలకు గురి కావలసిన పరిస్థితి యేర్పడుతుంది. రాబోయే సహాయాన్ని నమ్మి యే వ్యవహారమూ ప్రారంభిం చడం మంచిది కాదు. వృత్తి ఉద్యోగాల్లో ఆర్థికంగా సామాన్యంగా ఉన్నా గౌరవం బాగా ఉంటుంది. స్వల్ప అనారోగ్యం చేయవచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉన్నా బలహీనత కన్పించవచ్చును. బంధువులతో భేదాభిప్రాయాలు వస్తాయి. విలాస వస్తువులు కొంటారు.

25, 28, 29 తేదీలు మంచివి. మిగిలినవి మంచివి కావు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం చిత్రంగా ఉంటుంది. మీరు ప్రయత్నం చేసిన పనులకు ఆటంకం రావడం అసా ధ్యం అనుకొన్న పనులు నెరవేరడం వంటి సంఘట నలు జరగ వచ్చును. సాహసముతో కూడిన వ్యవహా రాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో క్రమాభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగంలో అధికారు లతో అభిప్రాయ భేదాలు రావడం వలన మానసి కాందోళన కలిగే సూచనలున్నాయి. ఆరోగ్యం అంత బాగా ఉండదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు ఒడుదుడు కులు లేకుండా సాగిపోతాయి. నూతన విషయాలు తెల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

28, 29 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3)

ఈ వారం అంత బాగా ఉంటుందని ఆశించ డానికి అవకాశం లేదు కాని, నష్టం కూడా రాక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో ప్రయాసకు తగిన ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో సాటివారితో మాట పట్టింపులు వస్తాయి. మిమ్మల్ని ముఖస్తుతి చేస్తూ మీ ద్వారా తమ పనుల్ని నెరవేర్చు కొన డానికి కొంత మంది ప్రయత్నం చేస్తారు. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. మార్పుల కోసం ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా బలహీనత చేయవచ్చును. సజ్జన సహవాసం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత ఉంటుంది. కుటుంబ సంతోషం, గౌరవం లభిస్తాయి.

30, 1 తేదీలు మంచివి కావు. 28, 29 తేదీలు మంచివి.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. రేవతి.)

ఈ వారం అన్ని వ్యవహారాల్లోను చాలా జాగ్ర త్తగా ఉండవలసిన సమయం. వృత్తి వ్యాపారాల్లో అవస్థ మీది అనుభవం మరొకరిది అయ్యే పరిస్థితి యేర్పడవచ్చును. ఫలితం పూర్తిగా చేతికి వచ్చే వరకూ యే వ్యవహారాన్ని నమ్మడానికి అవకాశం లేదు. వృత్తి ఉద్యోగాల్లో మీరు ఇదివరకుచేసిన నిర్ణయాల వల్ల ఇప్పుడు కొన్ని చికాకులు రావచ్చును. సాధ్యమైనంత వరకు అన్ని వ్యవహారాలూ స్వయంగా చూడడం మంచిది. కోర్టు వ్యవహారాల్లో అనుకూల మైన మార్పులు రావచ్చును. స్వల్ప అనారోగ్యం చేస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

25, 30, 1 తేదీలు మంచివి. మిగిలినవి సామాన్యం.

★

జన్మదినఫలం

సెప్టెంబరు-25

ఈ సంవత్సరం చిత్రంగా ఉంటుంది. మీ కుటుంబం ఇంతవరకు సన్నిహితంగా ఉన్నవారితో ప్రతికూలంగాను, మీ పట్ల విముఖంగా ఉన్న వారికి అనుకూలంగాను ప్రవర్తించవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా కొన్ని మార్పులు వచ్చి మీరు అనుకోని విధంగా అనుకూలత ఏర్పడు తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అను కూలంగా ఉంటాయి. వృత్తిలో ఏర్పడి ఉన్న అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో అధి కారుల ఆదరణా, ఆదాయం రెండూ లభిస్తాయి. కాని వృత్తి ఉద్యోగాల్లో శత్రు ప్రాబల్యం కూడా పెరగడంవలన మీరు పొందవలసిన సంతృప్తిని పొందలేరు. ఆరోగ్యం బాగా ఉన్నా, బలహీనత కన్పిస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు చాలా శ్రమమీద కృతా ర్థులు కాగలరు.

సెప్టెంబరు-26

ఈ సంవత్సరం అంత బాగా ఉంటుందని చెప్ప డానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో ఎన్నో అవకాశాలు కన్పిస్తాయిగాని, ఫలితం చేతికి రాబోయేసరికి ఎన్నో ఆటంకాలు వస్తూ ఉం టాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగానే ఉంటాయిగాని స్వంతంగాచేసే వ్యాపారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో పోటీ పెరగడంవలన మీ స్థానాన్ని నిలుపుకొనడానికే శ్రమపొందవలసి వస్తుంది. ఉద్యోగంలో మార్పులురావు గాని అకా రణంగా అధికారులతో అభిప్రాయభేదాలు రావ చ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని కాలడం జారి పడడంవంటి ప్రమాదాలు కలగవచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాలు సక్రమంగా సాగిపోతాయి. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-27

ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉం టుంది. వ్యాపారంలో మామూలుగా జరిగే వ్యవహారాలకుకూడా ఆటంకాలు వస్తాయి. అధి కారులవలన జరుగవలసిన పనులు ఆలస్యం కాగలవు. సాహసముతో కూడిన వ్యవహారాలు మంచివి కావు. రావలసిన డబ్బు సమయానికి అందక కొన్ని వ్యవహారాల్లో తొట్రుపాటు రావచ్చును. ఏది ఎలాగున జరిగినా, సంవత్సరాంతానికి మొత్తం మీద పరిస్థితి బాగానే ఉంటుంది. వెంటనే విశేష మైన ప్రయోజనం లేకపోయినా, మున్ముందు ఉపయోగించుటకు కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగం సామాన్యంగా ఉంటుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు. కుటుంబ వ్యవహారాల్లో భేదాభి ప్రాయాలు రావడంవలన కొన్ని కార్యక్రమాలు నిలిచిపోవచ్చును. బంధువులవల్లకూడా కొన్ని చికాకులు వస్తాయి. విద్యార్థులు చాలా శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

సెప్టెంబరు-28

ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారంలో ఇంతవరకు మీరు ఊహించని అవ కాశాలు లభిస్తాయి. వ్యాపారంలో ఆకస్మిక ధన లాభం కలగగల సూచనలు ఉన్నాయి. వ్యాపా రంలో మీరు కేవలం మీ పనులను నెరవేర్చు కొనడమే కాకుండా మిత్రుల కార్యాలనుకూడా చూడగలరు. వృత్తి ఉద్యోగాల్లో ఇంతవరకు మీ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యవహారాలు పరి ష్కారం కాగలవు. ఉద్యోగస్థులకు అనుకూలమైన స్థానము లభించవచ్చును. దీర్ఘకాలానికి ఫలితాన్ని ఇచ్చే ప్రణాళికలు అమలు జరపడానికి అనువైన సమయం. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ

వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కళా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-29

ఈ సంవత్సరం మొత్తంమీద అంత బాగా ఉండకపోవచ్చును. సంవత్సర ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో కొంత అభివృద్ధిని సాధిస్తారుగాని సంవత్సరాంతంలో కొన్ని చికాకులు రావడంవలన మొదట మీరు సాధించిన అభివృద్ధి సంతృప్తిని కలిగించలేదు. వృత్తి వ్యాపారాల్లో భారీ ప్రయత్నాలు వాయిదా వేయడం మంచిది. సంవత్సరాంతంలో ఏర్పడే వ్యవహారాల చిక్కుల్లో మీ తాలూకు డబ్బు ఉండిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో ప్రయోజనంలేని ప్రయాస పెరుగుతుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో కొత్త సమస్యలు వచ్చే సూచనలు ఉన్నాయి. వృత్తిరీత్యా శ్రమతో కూడిన ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో మీకు ఇంతవరకు సన్నిహితంగా ఉన్న వ్యక్తులే మిమ్మల్ని మోసంచేయవచ్చును. విద్యార్థులు సాధారణంగా కృతార్థులుకాగలరు.

సెప్టెంబరు-30

ఈ సంవత్సరం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. వ్యాపారంలో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. అన్ని వ్యవహారాలు చురుకుగా సాగుతాయి. అధికారులవలన జరుగవలసిన పనులు సులువుగా నెరవేరతాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలుకూడా ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారం భారీయెత్తున చేయడం వలన పెట్టుబడి చాలక కొంత ఇబ్బంది కలుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగంలో మీరు కోరే మార్పుల కోసం ప్రయత్నం చేయడానికి తగిన సమయం. కోర్టు వ్యవహారాలు కొంచెం శ్రమమీద సానుకూలపడవచ్చును. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు ఇంకా పూర్తిగా చక్కబడవు. శుభకార్యాల విషయంలో అభివృద్ధి ఉంటుంది. విద్యార్థులకు క్లాసు రాగల సూచనలు ఉన్నాయి.

అక్టోబరు-1

జీవితంలో ఇటువంటి కాలం చాలా అరుదుగా వస్తుంది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెత ప్రకారం మీ పురోభివృద్ధికి అవసరమైన ప్రయత్నాలు చేయడానికి మంచి తరుణం. వృత్తి వ్యాపారాల్లో కొంతమంది మిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగస్థులకు ఉన్నతస్థానం లభించవచ్చును. ఆర్థికంగా అప్పుడప్పుడు ఇబ్బంది కలిగినా మీరు ఏదో ఒక విధంగా సర్దుకొనిపోగలరు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు చిన్న చిన్న మార్పులతో నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతనోద్యమాలను ప్రారంభించి విజయాన్ని సాధిస్తారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో బుద్ధి చురుకుగా పనిచేస్తుంది. విద్యార్థులకు క్లాసు వచ్చుటకు అవకాశం ఉన్నది. ★

హృదయ కుసుమాలు



జరిగిన కథ

డాక్టర్ సీత, తన స్నేహితురాలయిన డాక్టర్ రాధకు తమ కుటుంబ గాధను చెపుతూవుంటుంది... జానకీ, సీత అక్కచెల్లెళ్ళు. జానకీ రామారావులకు పెళ్ళవుతుంది. జానకికీ, చనిపోయిన చినమామయ్యకీ సంబంధం వుందన్న కోపంతో రామారావు ఆమెను చిన్నచూపు చూస్తాడు. భార్యాభర్తల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు రావటంతో, జానకి తానాశించిన ఆనందాన్ని పొందలేకపోతుంది. జానకిపై రామారావు అనుమానం నానాటికి పెరిగిపోతూ వుంటుంది. పండుగకు జానకి దగ్గరకెళ్ళిన సీత, ఆ సంసారాన్నంతా బాగా అర్థం చేసికొనగలుగుతుంది. సినిమా హాలులో రామారావు, విద్యార్థిని రమతో మాట్లాడటం సీతలో అనుమానానికి దారితీస్తుంది.

7

ఎవరం మాట్లాడుకోకుండానే ఇంటికి వెళ్ళిపోయాం. మర్నాడు ఆదివారం. కాలేజీకి శలవు. బావ కాఫీ తాగి ఎక్కడికో వెళ్ళిపోయారు. అక్కయ్య ముఖం కందగడ్డయి పోయింది. బావ ప్రవర్తన నాకు నచ్చలేదు.

" అట్లా వూరుకున్నావేమే జానకీ. బావను సమయం వచ్చినప్పుడే అడగాలి. అమ్మాయి ఎవరో, ఏమిటో అడక్క పోయావా? బావని " అన్నాను.

" అడిగానే సీతా ! నా మనస్సు ఎంత ఉడికి పోతున్నదో చెప్పలేనే. పైకి ఎంత సౌమ్యంగా కనిపించినా ఆయనకు మనస్సులో అనేక ఆలోచనలు అభిప్రాయాలు. కడుపులో ఒకమాట. చెప్పదల్చుకుంది ఒకమాట, చెప్పేది ఒకమాట !!" అన్నది అక్కయ్య.

" ఏమన్నారు బావ " అన్నాను.

" ఆ అమ్మాయి వారి స్టూడెంటుట. చాలా గొప్పింటి పిల్లట. ఎంతో తెలివి కలది, చలాకీగా మాట్లాడేదీ, సరదాగా ఉండేదట. ఆ అమ్మాయి పేరు రమాదేవి " అన్నది అక్కయ్య.

" నేను ఆ రోజున వాళ్ళతో ఒక్కసారి మాట్లాడితేనే అంత అనుమానం పడ్డారు. మరి వీరు అమ్మాయితో అంత నవ్వుతూ మాట్లాడారేం. అని అడక్క పోయావా? " అన్నాను.

" అడిగాను సీతా. మీ బావ మనకు అందరు. రమాదేవి నీ అంత అధమురాలు కాదు. ఏం చేసినా ఏం మాట్లాడినా ఆ అమ్మాయి మాటల్లో నిజాయితీ ఉట్టిపడుతుంది. ఎంతో మంచి పిల్ల" అని అన్నారు. అక్కడికి మనస్సు సరిపెట్టుకోలేక ఆ పిల్లతో అంత చనువుగా ఉంటే అది బాగుంటుందా అన్నాను. నా చెంప ఛెళ్ళుమంది. తల దిమ్మెర పోయింది. ప్రాణం కడబట్టింది. అయిదు వేళ్ళూ తేలినయ్యి." అని చెంప చూపించింది. ఆ ఎరుపు తగ్గలేదు.

నాకు బావను తల్చుకుంటే అసహ్యం వేసింది. అక్కయ్య జీవితం ఇట్లాగే వెళ్లిపోవాలా అనిపించింది. ఆఖరిసారిగా బావకు మళ్లా హెచ్చరిద్దామనుకున్నాను. అక్కయ్యను చూస్తుంటే నాకు కాళ్లు ఆడలేదు. దాని కాపురం బాగు పట్టానికి నా ప్రాణాలు అర్పించటానికయినా వెనకాడకూడదనుకున్నాను. అక్కయ్య మీద నాకు గల ప్రేమ, ఆదరాభిమానాలూ, జాలి, నిరాశా, నిస్పృహ అన్నీ కలిసి నాలో ఏదో చైతన్యాన్ని కలుగ చేసినయ్యి. దాని కాపురం బాగుపడి అది కలకల్లాడుతూ కాపురం చేస్తుంటే నా మనస్సుకు అంతకన్న కావలసిన ఆనందం లేదు. ఆ రోజుల్లో రాత్రిం బగళ్ళు అక్కయ్యను గురించిన ఆలోచన తప్ప ఇతరత్రా ఏమీ ఆలోచించేదాన్ని కాదు. సర్వసామాన్యంగా వయసొచ్చిన ఆడపిల్లలకు అనేక రకాల ఆలోచనలు. తమకు ఎలాంటి భర్త వస్తే బావుంటుంది. ఏం చదువుకున్న వాడయితే బావుంటుంది. తమకు ఏం నగలూ, చీరెలూ పెడతారో, తమను ఎంత ప్రేమగా, ఆదరణగా చూస్తారో ఇట్లా ఆలోచిస్తారు చాలా మంది. ప్రేమించి పెళ్ళి చేసుకునే వారయితే వాళ్ళ ఆలోచనలు వేరు. వాళ్ళకోరికలు వేరు. నా మనస్సులో అలాంటి ఆలోచన లేం కలిగేవి కాదు. నా ఆలోచన ఒక్కటే. ఏనాటికయినా అక్కయ్య కాపురం బాగుపడాలి. బావ అక్కయ్యను ఆపేక్షగా చూడాలి. దాని మనస్సులో ఏ రకమయిన దిగులూ ఉండకూడదు. ఇదే నా ఆలోచన.

ఆ రోజు రాత్రి భోజనాలయాక బావతో కల్పించుకుని నేనే మాట్లాడాను.

"సినిమా బాగుందా బావా" అన్నాను.

"ఏం సినిమా సీతా" అన్నారు తెలీనట్లుగా నా వైపు చూసి.

"నిన్న చూసిన హిందీ సినిమా" అన్నాను.

"ఏం బాగానే ఉంది. కథలో కొత్తదనం ఉంది కదూ" అన్నారు. నాకూ ఒళ్ళు మండిపోయింది.

"అవును బావా! కొత్తగానే ఉంది. సరేగాని బావా, మీ పక్కన కూర్చున్నమ్మాయి చాలా బావుంది చక్కగా నవ్వుతూ కళ్ళు తిప్పుతూ మాట్లాడుతుంది. ఏం చదువుతోంది బావా" అన్నాను.

బావ ముఖంలో చిరునవ్వు కనిపించింది.

"అమ్మాయిపేరు రమాదేవి. బి. కాం. చదువుతున్నది. చాలా సరదాగా మాట్లాడుతుంది. క్లాసులో ఆడపిల్లలందరిలోకీ తెలివైనది" అన్నారు బావ.

"ఇంటరు ఫస్టుక్లాసులో పాసయిందా" అన్నాను.

"లేదనుకో, అయినా తెలివికలది. స్నేహపాత్రురాలు" అన్నారు.

"అవును తెలుస్తూనే ఉంది. మీకు బాగా పరిచయమల్లే ఉంది. చక్కగా పక్కనే కూర్చుంది" అన్నాను.

బావ గతుక్కు మన్నారు.

"ఏం కూర్చుంటే తప్పా సీతా, నా క్లాసు స్టూడెంటు నాతో మాట్లాట్టం కూడా తప్పయితే ఎట్లా సీతా" అన్నారు.

"తప్పని కాదు బావా. రమాదేవి ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అలాంటి పిల్ల క్లాసుకు ఒక్కరైనా చాలు. క్లాసంతా ఎంతో నిండుగా ఉంటుంది" అన్నాను.

బావ నవ్వి వూరుకున్నారు.

"బావా! అంత చనువుగా మాట్లాట్టం ఎవరయినా చూస్తే ఏమనుకుంటారు. వాళ్ళ తల్లిదండ్రులకు తెలిస్తే ప్రమాదం కదూ" అన్నాను.

"సీతా, రమాదేవితో మాట్లాడినంత మాత్రం చేతనే అనుమాన పడాలా. మేం, కాని పన్లేవీ చెయ్యటం లేదే. అంత తప్పుగా, అనుమాన పడితే వాళ్ళ ఉడుకుపోతు తనం వాళ్ళే బయట వేసుకున్నట్లవుతుంది." అన్నారు.

"బావ నా మార్గాన పడుతున్నందుకు సంతోషించాను. నా మనస్సులోని భావాలకు దగ్గరగానే వస్తున్నారనుకున్నాను. ఈ సమయంలోనే అన్నీ అడగాలనుకున్నాను. పొంగి పొర్లు కొస్తున్న మనస్తాపాన్ని ఆపుకుని మంచితనం గానే మాట్లాడాను.

"ఒక్కమాట అడుగుతాను బావా. ఏమీ అనుకోకండి. పరాయి స్త్రీ పురుషులు మాట్లాడుకున్నందువల్ల ఏ తప్పూ లేదన్నారు. చుట్టాలు మాట్లాట్టంలో అసలు అనుమానానికి తావుండకూడదుగా? ఎవరయినప్పటికీ మనస్సులో, కోరికలలో ఏ మాలిన్య భావాలూ లేనంత వరకూ మాట్లాట్టం తప్పుకాదు. అట్లాగే ఏ దురుద్దేశ్యాలూ లేకుండా అక్కయ్య మా చిన్న మావయ్యతో, వాళ్ళ కాలేజీ విద్యార్థితో, కాలేజీ లెక్చరరుతో మాట్లాడింది. అసభ్యంగా, ఏ ఉద్దేశ్యాలతో గాని అక్కయ్య ఎవ్వరితోనూ మాట్లాడలేదు. కాని అక్కయ్యను గురించి మీరు ఏ విధంగా అభిప్రాయపడ్డారో ఆలోచించండి. మనస్సుకు మనస్సే సాక్షి" అన్నాను.

రామయ్య : (ఇనెస్పెక్టరుతో) సార్! మొన్న పోయిందని మీకు రిపోర్టు చేశానే- ఆ పర్సు నా పేంటు జేబులోనే వుందండి. చూసుకోకుండా రిపోర్టుచేశాను. క్షమించండి.

ఇనెస్పెక్టరు : అరే! మేం నిన్ననే దొంగను పట్టేశామే!

నరసింహాభగవాన్ (అనంతపురం)

బావ నా వైపు చూపి వూరుకున్నారు. బావతో మాట్లాడుతున్నానన్న మాటేగాని, నన్ను కూడా నీచంగానే చిత్రించి, బావ నన్ను హేళనగా మాట్లాడితే నేనేం కావాలి ? ఇంత చొరవగా సంసార జీవితంలో గల సంగతుల్ని చర్చిస్తున్నావంటే, నిన్నూ నేను అనుమానిస్తున్నాను సీతా అని బావ అంటే నిజంగా నా జీవితంలో నేనేకోరి నిప్పులు పోసుకున్నట్లవుతుంది. ఏమయినా ఆత్మసాక్షిగా, పరమాత్మ తోడుగా, అంతఃకరణ శుద్ధిగా నా మనస్సులో ఏ దురుద్దేశమూ లేకుండా మాట్లాడుతున్నపుడు బావ ఏమనుకున్నా నాకు తగల వనుకున్నాను. నా జీవితానికే బావ కళంకం తేబూనితే ఆ పరమాత్ముడే రక్షిస్తాడనుకున్నాను. ఎట్లాగయినా బావ మనస్సు సరయిన మార్గంలోకి తీసుకురావాలి. అక్కయ్య సుఖ పడాలి. అదే నా కోరిక.

ఇట్లా ఆలోచిస్తూ కూర్చున్నాను. బావ నా వైపు చిరునవ్వుతో చూస్తూ.

"సీతా ఇంత నిర్భయంగా, పెళ్ళికాని పిల్లవైనా నీ వయస్సుకు మించిన మాటలు మాట్లాడుతున్నావంటే నేను చాలా సంతోషిస్తున్నాను. జానకి మనస్తత్వానికీ, నీ మనస్తత్వానికీ పోలిక లేదు. మంచి చెడ్డలు మనస్తత్వాన్ని బట్టి ఉంటయ్యి. వ్యక్తులయందు మనకు గల అభిప్రాయాలూ, మనస్తత్వాలూ మనకు వారి యందు గల గౌరవాన్ని బట్టి, బాంధవ్యాన్ని బట్టి ఉంటయ్యి." అన్నారు బావ.

"అంటే జానకి మీద మీకు సదభిప్రాయం లేదా" ఆదుర్దాగా అడిగాను.

"సదభిప్రాయం ఒక్కసారిగా తెచ్చుకో గల వాతావరణం జానకి నా కెప్పుడూ కలిగించలేదు." అన్నారు.

"అంటే" అన్నాను.

"అవివాహితవు కనక నీకు తెలీదు" అన్నారు బావ.

"పోనీండి. మీ మనస్సుకు మీకు తోచినట్లుగా అక్కయ్యమీద అభిప్రాయం ఏర్పర్చుకున్నారు. సరే అక్కయ్య వాళ్ళతో మాట్లాట్టం మీ అనుమానాలకి ఇంకా హేతువయింది కదూ" అన్నాను.

"కొంత వరకూ నిజం." అన్నారు బావ.

"ఆ విధంగానే మీ విషయంలోనూ, రమాదేవి విషయంలోనూ అపోహ పడతారనుకోండి. అప్పుడు మీ మనస్సు ఎంత బాధ పడుతుంది"

"మా ఇద్దర్నీ జతచేసిన వాళ్ళ మనస్తత్వాలు బైట పడతయ్యి. అంతకన్నా పోయిందేమీ లేదు. కావపోయినా నైతికంగా పురుషుడు పతనమైనా అంత బాధ లేదు. స్త్రీ నైతికంగా పతనమైతే అది కుటుంబానికి తలవంపు." అన్నారు బావ.

ఈ మాటలకు నేను ఆశ్చర్య పడ్డాను.

"నైతిక పతనమంటే" అన్నాను.

"స్త్రీ లోలుడవటం" అన్నారు బావ.

"అంటే మనవాళ్ళు స్త్రీ లోలురైనా ఆ కుటుంబానికి మచ్చరాదన్నమాట" అన్నాను బావవైపు ప్రశ్నార్థకంగా చూస్తూ.

"కొంత వరకూ నిజమే. అది సంఘం నిర్దేశించిన విధానమే. నేను రమాదేవితో సాంగత్యం ఏర్పర్చుకున్నా నన్ను ఎవ్వరూ హేళనగా మాట్లాడరు. నా వ్యక్తిత్వానికి ఏ లోపమూ రాదు. ఎవ్వరూ నన్ను తప్పు పట్టరు. రమాదేవి విషయంలో అట్లాకాదు. నలుగురిలోనూ చులకనగా చూడబడుతుంది. ఇద్దరి విషయంలోనూ అంతే తేడా" అన్నారు బావ.

నాలో నేను నవ్వుకున్నాను.

"పాప పుణ్యాల్లో కూడా స్త్రీ పురుషుల విషయంలో తేడాలున్నయ్యా బావా. స్త్రీ విషయంలో చేసిన పాపకార్యం ఒక తీరుగా చూస్తే, పురుషుల విషయంలో ఒక తీరుగా చూస్తారన్న మాట. అంటే నైతిక విలువలను తక్కువగా అంచనా కట్టుకున్న పురుషులే, స్త్రీలను చేరదీసి వారినైతిక విలువను పోగొడుతున్నారన్న మాట. శాస్త్రకారులూ నైతిక

హృదయ కుసుమాలు

విలువలను నిర్దేశించిన వారూ మగవాళ్ళే కను క ఆ శాస్త్రాలు అట్లా సృష్టించి రాశారేమో అనిపిస్తుంది. మీరు చెప్పిందే సరయిన సిద్ధాంత మను కుందాం. నైతిక విలువలకి ఎక్కువ ప్రాధాన్య మివ్వని పురుషులు పతనమవ్వాలంటే అందుక స్త్రీ చేయూత కూడా కావలసిందేగా'' అన్నాను.

''అవు నన్నా''రు బావ.

''అంటే స్త్రీ తన పాతివ్రత్యాన్ని కాపాడుకుని నైతికంగా పతన మవకూడదు. కాని ఇదే సిద్ధాంతం మగవారి విషయంలో అంత పట్టించు కోరం టారు.'' అన్నాను.

బావ మాట్లాడలేదు. నే చెప్పేది వింటున్నారు.

''అంటే ప్రతి మగవాడూ తన భార్య మాత్రం పవిత్రురాలిగా ఉండాలనే కోరుకుంటాడు. తను మాత్రం విచ్చల విడిగా తిరిగినా ఎవ్వరూ తప్పు పట్టకూడదనుకుంటారు. అవునా బావా'' అన్నాను.

''నీ అభిప్రాయం పూర్తిగా చెప్పు'' అన్నారు బావ.

''అంటే ప్రతి మగవాడూ పరాయి స్త్రీల పొందు కోరవచ్చు. కాని తన భార్యపైపు ఎవ్వరూ కన్నెత్తి చూడకూడదు. ఆవిడ ఎవ్వరితోనూ మాట్లాడకూడదు. అంతేనా బావా'' అన్నాను.

బావ నిర్ఘాంతపోయి అయిష్టతగా నా వైపు చూస్తూ తన గదిలోకి వెళ్ళిపోయారు. నాకు పట్టరాని దుఃఖం పొంగి పొర్లు కొచ్చింది. ఏమిటో ఎందుకట్లా మాట్లాడానో నాకు తెలీదు. వం టింట్లో నుంచే అన్నీ మాటలూ విన్న అక్కయ్య నా దగ్గరకొచ్చి నన్ను కౌగలించుకుని ''నీ కెంతో బుణపడి ఉన్నానే సీతా'' అంటూ మనస్ఫూర్తిగా నా చెంపలు నిమిరింది. నా హృదయం పులకరించింది. నవ్వుతూ అక్కయ్య వైపు చూశాను. అక్కయ్య కళ్ళలో ఆనందం వెల్లివిరిసింది. నా మనస్సులోని ఆరాటం కొంత వరకూ తీరింది.

ఒకటో రెండు రోజుల వరకూ నేను బావను చూడలేక పోయాను. అక్కయ్యను చూస్తుంటే బావ కొంచం మనసిచ్చి మాట్లాడుతున్నట్లే ఉంది. అక్కయ్య ముఖంలో సంతోషాతిశయాలు కొద్దిగా తొంగి చూసినయ్. అక్కయ్య నడిగాను. బావ ఏమన్నారని.

''కాపరానికొచ్చింది మొదలు వార్ని చూస్తుంటే ఒక విధమైన భయంతోనే ఉంటున్నాను. నా మనస్సులోని ఉద్దేశ్యాలూ, మంచి చెడ్డలూ వారితో చెప్పుదామని నోటిదాకా వచ్చినా వార్ని చూసే సరికి ఎంతో భయం కలిగి నేను చెప్పదల్చుకున్న విషయాలు మర్చిపోయేదాన్ని. వారు గట్టిగా రెండు మాటలంటే దిగాలు పడి కూర్చోటం తప్ప నోరెత్తి చెప్పే ధైర్యం కలిగేది కాదు. ఇప్పుడు ఈ రెండు మూడు రోజుల నుంచీ నవ్వు ముఖంతో ఉంటం నుంచి మాట్లాట్టానికి భయపట్టం లేదు. ఇది ఎన్నికాలం ఉంటుందా అనే, నా సందేహం'' అన్నది అక్కయ్య.

''నన్ను గురించి ఏమైనా అన్నారా'' అన్నాను ఆదుర్దాగా. బావ దృష్టిలో నేనెట్లా ఉన్నానో తెల్సుకోవాలనే ఆదుర్దా ఎక్కువయింది.

"నువ్వు చాలా తెలివి గలదానివనీ, ఎంతో నేర్పుగా ఎదటివారి మనస్సు కష్ట పెట్టకుండా మాట్లాడ గలవనీ, నిన్ను చేసుకున్న వాడు ఎంతో అదృష్ట వంతుడనీ, అన్నారు. మాట్లాడుతూనే సీత చాలా అదృష్ట వంతురాలు జానకీ అని చాలాసార్లు అన్నారు. ఎప్పుడూ నీతో మాట్లాడాలనే అనిపి స్తుంది. కాని నీతో మాట్లాడాలంటే ఎంతో జాగ్రత్తగా ఒళ్ళు దగ్గర పెట్టుకుని తూచి, తూచి, మాట్లాడాలిట. లేకపోతే ఒక్క మాటలో నోరు మూయించేస్తావుట" అన్నది అక్కయ్య నవ్వుతూ.

నా మనస్సు కుదుట పడ్డది. తన దృష్టిలో బావ నన్ను ఇంకో రకంగా చిత్రించుకుంటే ఇంక చేసే దేముంది. ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని విషయాలు చర్చించినా మనిషికి విలువుంటేనే ఆ మాటలు రాణిస్తాయి, విలువ లేని వ్యక్తులు ఎన్ని హితోక్తులు చెప్పినా ఎవ్వరూ లక్ష్య పెట్టరు.

"సీత ఏదో వాగుతుందేమిటి. అయినా మన సంసార విషయంలో దాని జోక్య మెందుకని కసు రుకో లేదా" అన్నాను.

"లేదే. నువ్వంటే ఆయన మనస్సులో ఒక ఉన్నత స్థానాన్ని ఏర్పర్చుకున్నట్లే నేననుకున్నాను. నీ యందు వారికి ఏ రకమయిన ఈర్ష్యాభావమూ, లేకిక భావమూ లేదు. నువ్వంటే ఎంతో గౌరవం గానే మాట్లాడుతారు. సీత మనస్సులో ఎన్ని విష యాలో దాగి ఉన్నయ్యి. దాని భావాలకూ, దాని బుద్ధి కుశలతకూ, దాని ఔదార్యానికి నేను ఎంతో మెచ్చుకుంటున్నాను. దానికి అనుకూలుడైన భర్త దొరికితే నేను ఎంతో సంతోషిస్తాను. సీతను, దాని మాటన్నా తల్చుకుంటే నాకు చాలా సంతో షంగా ఉంది. నువ్వూ ఉన్నావ్ ఎందుకూ విగ్రహ పుష్టి తప్ప మరేంలేదు అన్నారు" అన్నది అక్కయ్య.

ఈ మాటలు వినేసరికి నాకు ఏనుగెక్కినంత సంతోషం కలిగింది. బావలాంటి వ్యక్తి మనస్సు మంచి అభిప్రాయంతోనే ఉండ గలిగినందుకు నా మనస్సు శాంత పడ్డది. నా జీవితంలో అదే ఒక మైలురాయి లాంటిది.

మరో నాలుగు రోజులు గడిచినయ్యి.

* * *

నేను ఉదయం నిద్రలేచేసరికి అక్కయ్య వాంతి చేసుకుంటున్నది. నేను అక్కయ్య కేమయినా జ్వరంగా ఉందేమో ననుకున్నాను. అక్కయ్య నవ్వుతూ నా వైపు చూసి ముఖం తుడ్చుకుంటూ "ఏం లేదే సీతా కాస్త వసరు వెళ్ళింది" అన్నది. అప్పటికి నాకు అర్థమైంది. "ఎంత పని చేశావే అక్కా ఉండు వెళ్ళంగానే నువ్వింత పనిచేశావని అమ్మతో చెప్తాను" అన్నాను నవ్వుతూ.

బావతో అన్నాను. "అక్కయ్య ఎంత పని చేసిందో విన్నారా. ఇంక నేను ఏలూరు వెళ్ళి పోతాను. అమ్మకు ఈ కబురు చెప్పాలిగా" అన్నాను.

"మీ అక్కయ్యకు ఏం చేత కాకపోయినా, ఇది మాత్రం ఎవరూ చెప్పక్కర్లేకుండానే చేతయింది." అన్నారు బావ అక్కవైపు చూసి నవ్వుతూ.

"అయితే ఇంక మీకు చాలా కాలక్షేపం అవు తుంది బావా. ఆనాళ రైల్లో చూశాం కదూ విజయవాడ వెళ్ళేటప్పుడు. అక్కయ్య పని కనటం వరకే. ఆ పుట్టిన వాడ్ని ఎత్తుకు తిప్పి ఆడించటం మీ వంతు. మీరు పసివాడ్ని ఎత్తుకు తిప్పుతుంటే చూడాలని ఉంది బావా. అప్పుడింకే మేమెవ్వరం కనబడమేమో" అన్నాను.

"పిల్లల్ని ఆడించటం వాతరం కాదు. అది మీ అక్కయ్యవంతే" అన్నారు బావ.


బావ ఇంత సంతోషంగా మాట్లాడుతుంటే నా కెంతో సంతోషం కలిగింది. అక్కయ్య అదృష్టవంతురాలే ననుకున్నాను. ఇంక నేను మెల్లిగా నిష్క్రమిస్తే మంచిదనిగా భావించాను.

ఎంతో బలవంతం మీద అక్కయ్యను సమా ధానపర్చి ప్రయాణానికి అనుమతి తీసుకున్నాను. దీపావళి వెళ్ళేవరకూ ఉండమని బావకూడా బలవంతం చేశారు. ఎందుకో నాకు ఇంక ఉండాలని పించలేదు. ఈ శుభవార్త ఎప్పుడెప్పుడు అమ్మ చెవిని వేద్దామా అనిపించింది.

అక్కయ్య నాకు చీరె, జాకెట్టు గుడ్డ తెప్పిం చింది. వద్దన్నకొద్దీ బలవంతంగా నాకు బొట్టు పెట్టి ఇచ్చింది. చీరె కట్టుకోమంది. నాకు ఇష్టం లేకపోయింది. అనవసరంగా అంత ఖరీదు గల చీరె ఎందుకునాకనిపించింది. చీరె ఖరీదు అరవైనాలుగు రూపాయలు.


"కట్టుకోవా, సీతా! నా మనస్సు తృప్తికోస మైనా కట్టుకోవూ" అంటూ నా వైపు చూసింది. ఆ చూపు ఎంతో దీనంగా ఉంది. అక్కయ్య ముఖంలో ఏదో తెలిని ఆవేదన కనిపించింది. చాలా నిరాశగా ఉంది. నిరాశగా మాట్లాడింది. చీరె కట్టుకున్నాను. అక్కయ్యకూ, బావకూ నమస్క రించాను. బావకూడా ఎంతో ఆదరణగా మాట్లా డారు. ఆ సమయంలో ఎందుకో నాకూ దిగులు కలిగి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఇంకా ఉంటే బావురు టుందని నా మనస్సులో అనిపించింది. కళ్ళు తుడుచు కుని రిక్షా ఎక్కాను. అక్కయ్యా, బావకూడా స్టేషనుకు వచ్చి నన్ను రైలెక్కించారు. రైలు సాగుతూంటే అక్కయ్యకు దూరమై పోతున్నట్లని పించింది. ఏమిటో దిగులు. ఏమిటో నిరాశ. నిస్పృహ. రైలు ప్లాట్‌ఫారం దాటగానే కిటికీ ముందు నుంచి ఇవతలకొచ్చి బర్తు మీద కూర్చు న్నాను. నా మనస్సంతా దిగులుతో నిండిపోయింది.


ఇంటికి వెళ్ళింతరువాత రెండు మూడు రోజుల వరుకూ కళ్ళు తెర్చినా, కళ్ళు మూసినా అక్కయ్యా, బావ కనుపించసాగారు. పుట్టి బుద్ధెరిగిం తరువాత ఇన్ని సంవత్సరాల నుంచీ అక్కయ్యతో ఉంటూ, అక్కయ్యతో మాట్లాడుతూ పెరిగి పెద్దదాన్న యినా ఇరవై రోజుల్లోనూ అక్కయ్య గారింట్లో ఉంటం తల్చుకుంటే నా వళ్ళు పులకరించేది. ఏమిటో అక్కయ్య నా జీవిత సర్వస్వంగా ఉందా అని అనిపించింది. అక్కయ్యకోసం ఏ త్యాగమైనా చెయ్యాలి. దాని సంతోషమే నా సంతోషం. దాని సుఖమే నా సుఖం. అది కష్ట పడుతుందంటే నా మనస్సు బాధ పడుతుంది. అక్కయ్య నాకు దేవత.



త్వరలో ప్రారంభం!

'నేను సైతాన్ చేతుల్లో బానిసను'





కావ్య సృష్ట్యాది నుంచి కన్నీళ్లే కవిత్వం. క్రౌంచపక్షి విలాపం విశ్వమంతటినీ కదలించింది. కదిలిన వాల్మీకి శోకమే ఆది కావ్యరచనకి దారితీసింది.

.... "ప్రపంచం కరుణలో పుట్టి, కరుణలో పెరిగి, కరుణలోనే విలీన మవుతుంది. కరుణ లేకపోతే కవికి వ్యక్తిత్వం లేదు. కవి లేకపోతే కరుణకి అస్తిత్వం లేదు"— అంటూ కరుణశ్రీ గారు కరుణకీ, కవికీ గల అవినాభావ సంబంధాన్ని విశదీకరించారు. ఆయన ఆరాధ్య కవిదైవమైన పోతన, సరస్వతి కన్నీటిని నివారించాడు.

"కాటుక కంటి నీరు చను
గట్టు పయింబడ నేల యేడ్చెదో. . .'

అని అడిగి, "కర్ణాట కిరాట కీచకుల కమ్మ త్రిశుద్ధిగ నమ్ము భారతీ" అని అభయ మిచ్చి ఆమె దుఃఖం అపనయించాడు.

ఆడదాని యేడుపు గురించి ముగ్గురు కవులని పేర్కొన్నా, వారిలో ఇద్దరు మాత్రమే ఆ యేడుపుని హృదయంగమంగా వర్ణించారు. "బాల పల్లవ గ్రాస కషాయకం కలకంఠవధూకల కాకలీ ధ్వని"గా ఉపమించాడు పారిజాత కర్త. "కిన్నర వధూ రాజత్కారాంభోజకాంభోజీమేళ విపంచికా రవ సుధా పూరంబుగా" సరి పోల్చాడు వసు చరిత్రకారుడు.

అందమైన ఆడదాని యేడుపు కూడా అందంగానే ఉంటుందట. ఏం అందమో ! ఏడ్చిన ఏ అందగత్తె— నాకు అందంగా కనిపించలేదు. "చెంపల దాకా దిద్దిన దిద్దిన కాటుక అలుక్కుపోగా, పౌడరు పూత సగం తడిసి చారలు కట్టగా, ముక్కూ మొహం కన్నీటితో మరకలతో ఏకం కాగా, ఆది లక్ష్మిగా కనిపించిన ఆడది— అది శక్తిగా కనిపించక తప్పదు.

(ఈ మాటలు మగరాయళ్లంటే వనితాలోకం విరుచుక పడుతుంది. 'వనితాలోకం' ప్రత్యేక వ్యాసావళిలో అలంకరణ గురించి పవని నిర్మల ప్రభావతి గారు వ్రాశారు గనుక అలాటి ప్రమాదం తప్పింది.)

కన్నీళ్లు ఆడవాళ్ళకి వచ్చినంత విరివిగా, తరచుగా మగాళ్లకి రావు. అందుచేత స్త్రీలని "స్వాధీన అశ్రుకలు"గా సంభావించవచ్చు. ఏడిచి, అసాధ్యాలని సైతం సాధించుకోబట్టే బాలానాం రోదనం బలం అన్న సూక్తి పుట్టింది. బాలలంటే చిన్న పిల్లలు, ఆడ పిల్లలూను !

"'నీ మోచెయ్యి తప్ప' నీ కన్నీళ్లు తుడిచే సాధనం మరేదీ లేదు." అని ఆంగ్లసూక్తి. "పట్టరాని దుఃఖం వస్తే, కన్నీళ్లు తుడుచుకుందికి— రెండు చేతులూ చాలడం లేదు కదా, అన్ని ముఖాల కన్నీళ్లు రెండు చేతులతో యెలా తుడుచుకో గలవమ్మా" అని సాక్షాత్కరించిన దేవిని అడిగాట్ట రామకృష్ణ వికటకవి.

అసలు యేడుపంటే (నకిలీ యేడుపు గురించి సందర్భానుసారంగా వెల్లడిస్తాను) ఏమిటి ? ఎందుకు వస్తుంది ? అంటే చాలా కారణాలు చెప్పుకోవచ్చు. ఆశలు అడియాసలైతే కన్నీరు మున్నీరుగా విలపించ వలసి వస్తుంది. భారత రథ సారథి నిర్యాణం ప్రపంచ మంతటినీ సంతాప మగ్నం గావించింది.

"విశ్వమంత ఇందిరయై
విలపించెను ! విలపించెను !"

—అని చెప్పారు నారాయణరెడ్డిగారు, నెహ్రూ నిర్యాణ సందర్భంలో ? ఇలాటి విపత్తే ద్వాపరంలో అర్జునునకు సంభవించింది. ఆ దుఃఖానుభూతి మాటల కందక పోగా కన్నీళ్లే శరణ్య మయాయి. ఆ కన్నీళ్లకి కలతపడి,

"కన్నీ రెన్నడు తేన్ప తండ్రి చెపుమా !
కల్యాణమే చక్రికిన్"

—అంటూ ఆందోళన వ్యక్తపరిచాడు ధర్మజుడు.

ఉన్నది పోతే ఒక ఏడుపు. తను కోల్పోయినది యెదుటి వాళ్లకుంటే మరో యేడుపు. వాళ్ళ యేడుపు యెపుడూ ఉండేదే ! అలాటి వాళ్ల నూరడించ నక్కరలేదు.

"నవ్వే వాళ్ల అదృష్టమేమని
ఏడ్చే వాళ్లని ఏడవనీ"— అన్నాడొక సినీ రచయిత

ఎదుటి కలిమి కొందరి యేడుపుకి కారణమైతే, చేసిన పాపం మరి కొందరిని యేడిపిస్తుంది. నవ్వుతూ చేసింది యేడుస్తూ అనుభవించడం అంటే అదే ! యౌవన మదంతో కన్నూ మిన్నూ కానక విపరీతంగా ప్రవర్తించి, తల్లిదండ్రులకి దూరమైన పుండరీకుడు, చేసిన తప్పు తెలిసి వచ్చాక,

"కనిపిస్తే కన్నీళ్లతో
కాళ్లు కడుగుతానమ్మా ! నాన్నా !"—

అంటూ విలపిస్తాడు. పశ్చాత్తాపాగ్ని కీలలు దహించగా, గుండె కార్చిన కన్నీరది. దానవుని మానవునిగా చెయ్యగల శక్తి ఉందా కన్నీళ్లకి. కాని, ప్రతి ఫలాపేక్షతో, దుఃఖించే వాళ్ల దుఃఖాన్ని పంచుకుంటున్నట్టు ఏడుపు అభినయిస్తారు మరికొందరు స్వార్థపరులు. వారి కన్నీళ్లకే "మొసలి కన్నీళ్లు" అని పేరు. ఈ కుహనా సానుభూతి పరులు యేడవడానికి సిగ్గుపడరు. కాని దొంగల తల్లికి యేడవ సిగ్గట. ఆవిడే యేడవలేక నవ్వి ఉంటుంది.

ఏడుపు— నవ్వు ఒకదాని కొకటి విరుద్ధం. కాని రెండిటికీ ఆవిష్కరణలో పర్యవసానం ఒకటే ! కన్నీరు ? అందుచేత అశ్రువులు చూడగానే అవి దుఃఖాశ్రువులే అని అనుకోకూడదు.

హృదయ కుసుమాలు

వచ్చే ఏడు మళ్ళా కాలేజీలో చేరి చదువుకోవా లనుకోవటం వుంచి ఏవో కాలేజీ పుస్తకాలు స్నేహితుల దగ్గర తెచ్చుకుని కాలక్షేపానికి చదువుకో సాగాను. అంతకన్నా నాకు దినచర్య కనిపించలేదు.

అక్కయ్య వారానికో ఉత్తరం రాసేది. దాని ఉత్తరాలు చదువుతుంటే నాకు ప్రాణం లేచి వచ్చినంత పనయ్యేది. దాంతో మాట్లాడుతున్నట్లే అనిపించేది. ఒక్కో ఉత్తరం నాలుగేసి సార్లు చదువుకునే దాన్ని.

సంక్రాంతి పండుక్కి అక్కయ్యను పంపమనీ, తను వచ్చి తీసుకు వెళతాననీ నాన్న బావకు ఉత్తరం రాశారు. అందుకు బావ తన ఇష్టత తెలిపారు. ఎంతో సంతోష పడ్డారు. అక్కయ్య వస్తుందనీ, ఈ మూడు నెల్ల నుంచీ జరిగిన విషయాలు విందామనీ ఆశించాను. ఇప్పుడు అక్కయ్యకు అయిదో నెల. అక్కయ్యను తల్చుకుని, ఏమిటేమిటో అనుకుని నాలో నేనే నవ్వుకునేదాన్ని. ఆటలాడుతూ అక్కయ్య నడుస్తుంటే ఎగతాళి చెయ్యాలని అనుకునేదాన్ని. అక్కయ్య కొడుక్కి ఏం పేరు పెడితే బావుంటుందో ఇప్పుడే, అక్కయ్య రాగానే అడగాలని అనుకునేదాన్ని, వాడికి మేజోళ్ళు, స్వెట్టర్లు అల్లుదామని అనిపించేది. ఏమిటో నా మనస్సంతా అక్కయ్య ఆక్రమించింది.

నాన్న అక్కయ్యను తీసుకొస్తారని ఎదురు చూస్తూ కూర్చున్నాను. అమ్మ వద్దన్నా వినకుండా రైలొచ్చే వేళకు నవరుపేట స్టేషనుకు వెళ్ళాను. ఇంటికొచ్చే వరకూ నా మనస్సు ఆగిందికాదు. రైలు ప్లాట్‌ఫారం మీదికి వస్తుంటే వెయ్యికళ్ళతో పెట్టెలన్నీ చూశాను. హృదయం పరవళ్ళు తొక్క సాగింది. మనస్సు ఉరకలు వేసింది. కళ్ళు అక్కయ్యను వెతక సాగాయి. రైలు ఆగింది. నాన్న దిగారు. గబగబా ఆ పెట్టె దగ్గిరికి వెళ్ళాను. అక్కయ్య కనబడలేదు. ఊసురు మంటూ నాన్న వైపు చూశాను.

“అక్కయ్య రాలేదు”అన్నారు నాన్న. ఆదుర్దాగా, చిక్క మొహంతో నాన్నతో ఇంటికి వెళ్ళాను. దార్లో నాన్న ఏం చెప్పలేదు. అమ్మకూడా ఆదుర్దాగా అడిగింది. నాన్న చెప్పలేక చెప్పలేక అన్నారు.

“అల్లుడు పరిస్థితి నాకు నచ్చలేదు. ఆయన ఎవరో కాలేజీ అమ్మాయితో ఉంటున్నాడు. ఆ పిల్లను ఇంటికే తీసుకొస్తాట్ట. అమ్మాయి జానకి చిక్కి శల్యమై పోయింది. కళ్ళల్లో ఉన్నాయి దాని ప్రాణాలు. . . . .” ఇంక వినలేక పోయాను. గదిలోకి వెళ్ళి భోరున ఏడ్చాను. చేతుల్తో తల బాదుకున్నాను. మనస్సు వికలమై పోయింది. కళ్ళు తిరిగినయ్యి. దిగాలుపడి కూర్చున్నాను. నాన్న ఇంకా అమ్మతో ఇట్లా చెప్తున్నారు. “సీతను కొన్నాళ్ళ పాటు పంపమంది. సీత ఉంటే కాస్త మనశ్శాంతి ఉంటుందిట. జానకిని చూస్తే నా కడుపు తరుక్కుపోతున్నదే. నువ్వూ, సీతా వెళ్ళండి. అన్యాయంగా దాని గొంతు కోశాను. అసలు దాన్ని చూస్తుంటే మన జానకేనా అనిపించింది. రేపే బయల్దేరి వెళ్ళండి.”

(సశేషం)

"నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి !
ఏ కన్నీ రెనకాల ఏముందో తెలుసునా ?
అంది మూగ మనసు (లు) ! !

కన్నీళ్లు దుఃఖంచేత కలిగేవే అయితే వోదార్పు ఉం ముఖ్యం. కలతకీ కన్నీళ్లకీ కారణాలు కనిపెట్టి ముద్ర

"తుడుచుకో కన్నీళ్లు
ముడుచుకో అరవిరుల
నడచి వస్తున్నాడు
కడకు నీ విభుడు"

—అని శుభవార్త చెప్పి వూరడించారు.

గుండెల్లో గూడుకట్టుకున్న విషాద భారం తగ్గడానికి యేడుపెంత అవసరమో వూరడింపు అంతే అవసరం.

"కలకాల మీ కలత
నిలిచేది కాదు
కనుమూసి కాసేపు
నిదురించు బాబూ !"

—అని అనునయిస్తే, ఆ మాత్రం చేయూత నిస్తే దుఃఖం నివృత్తి కాకపోయినా, కనీసం తగ్గుతుంది. ఒకోసారి వూరడించబోతే కసిరి కొట్టడం కూడా కద్దు ! 'నువ్వేం ఆరుస్తావా ? తీరుస్తావా' అంటూ !

అర్చక పోయినా తీర్చక పోయినా ఆరాలు తీస్తే, కొన్ని యేడుపులు నవ్వు పుట్టిస్తాయి.

ఇద్దరు భార్యలు గల ఒక సంపన్న గృహస్తు కాలధర్మం చెందాడు. అయిన వాళ్లంతా ఏడుస్తున్నారు. ఎవరి యేడుపూ వినబడ నివ్వకుండా మరొకకాయన అందరికంటె బిగ్గరగా యేడుస్తున్నాట్ట. "ఎందుకయ్యా ? ఆయన నీ కెలాటి చుట్టం ?" అని అడిగాట్ట ఓ దారిన పోయే దానయ్య. "ఎలాటి చుట్టరికమూ లేక పోయింది కదా అనే నా యేడుపు" అని యేడ్చాట్ట కానివాడు. విస్తుపోయాడు దానయ్య. అంతకు మించిన వింత మరోటి కనిపించిందాయనకి ! ఇద్దరు భార్యలలో ఒకామె మాత్రమే యేడుస్తోంది ! ఈసారి "నువ్వేడవ లేదేం" అని అడగవలసి వచ్చింది దానయ్యకి. "ఏడ్చిన దాని మొగుడొస్తే నా మొగుడూ వస్తా"డంది యేడవని భార్య.

ఏడుపు రాకపోయినా, వచ్చేటట్టు చేసే ఉపాయం అన్వేషించాడొక విద్యార్థి. 'చెంపకు చెయ్యి పరంబగుచో కంటికి నీరాదేశంబగు' అన్నది అతని సూత్రం !

ఆ యేడుపు దేవుని చెవిని పడాలంటే, జీవి చాలా యాతన పడాలి.


"లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛవచ్చె, తనువున్
డస్సెన్, శ్రమం బయ్యెడిన్,
నీవే తప్ప ఇతః పరం బెరుగ, మ
న్నింపం దగున్ దీనునిన్,
రావే ఈశ్వర ? కావవే వరద ! సం
రక్షింపు భద్రాత్మకా"

అంటే గాని "అలవైకుంఠ పురంబులో నగరిలో. . ." నున్న ఆపన్న ప్రసన్నునికి వినబడదు. అప్పటికి గాని దివి నుండి భువికి దిగిరాడు 'వాడు'. వస్తే ఆ యేడుపు సార్థక మవుతుంది. అప్పటికీ రాకపోతే అరణ్యరోదనం అవుతుంది.

కావ్య చరిత్రపుటలు తిరగవేస్తే నవ్వు ఏడుపుగా మారిన ఉదంతాలు గోచరిస్తాయి. చంద్రరేఖా విలాసం, చంద్ర రేఖా విలాపంగా మారిందట. ఆ విలాపం రాజుల— కవిరాజుల రోజుల లోది. తెలివీ చదువూ గల వారి ఏడుపది ! చదువుధాని, ఒక తెలివి తక్కువ వాడి ఏడుపు :

"చిన్నప్పుడు అయ్యవారు
దిద్దించిన అక్షరాలు
బక్క చిక్కి పోయె నింత
ఇదియే నా కున్న చింత"

అంటూ అక్షరాలు చూచి ఏడ్చాడా విద్యార్థి !



ఆ విద్యార్థి ఏడుపు మాటెలా ఉన్నా 'అర్థం' అన్ని అనర్థాలకీ కారణం అన్నాడు చిన్నయ్యసూరి.

"ఆర్జనలో ఒక దుఃఖం
రక్షణలో ఒక దుఃఖం
విషాదైక మూలమైన
విత్తమేల కాల్చనా ?" అంటాడాయన!

ధనం రోదనానికి కారణమని సూరి చెబితే, సృష్టే దుఃఖమయం అని నిర్వచించాడు జ్ఞాని !

"జన్మ దుఃఖం జరా దుఃఖం
అది దుఃఖం ఇది దుఃఖం
తస్మాత్ జాగ్రత ! జాగ్రత"

అని ప్రవచించాడాయన. జ్ఞాని మాట వినకపోతే గ్లాని తప్పదు. గ్లాని సంభవిస్తే గాని దేవుడు అవతారా లెత్తడు. రోగ నివృత్తికి మందులు కనిపెట్ట బడవు.

నమ్మి కొలిచిన భక్తుని దుఃఖం తీర్చడానికి కరివరదుడు మకరిని సంహరిస్తే, కన్న తల్లి పతి వియోగ దుఃఖంతో ఇరవై ఒక్కసారి తల బాదుకొని యేడవగా భృగురాముడు ఇరవై ఒక్కసార్లు క్షత్రియులని నిర్మూలించేడు.

రక్తానికి రక్తమే ప్రతీకారం. రోగానికి ప్రతీకారం ఔషధం. ఆత్మీయులు మందులేని జ్వరంతో మరణించగా, ఆ జ్వరానికి మందు కనిపెట్టడానికి పరిశోధనలు చేశాడొక వైద్యుడు. (జ్వరం మందు పేరూ జ్ఞాపకం లేవు గాని, ఈ సంఘటనని కథగా ఆంధ్రవారపత్రికలో ప్రచురించిన వారి పేరు "మురయా.")

తన దుఃఖం లాటిదే అందరిదీ అని భావించిన నాడే దుఃఖోపశనానికి సాధనాలు అన్వేషింపబడుతాయి. అందరి దుఃఖం తనదిగా తలచి, కుమిలి, పీడిత ప్రజానీకానికి తరుణోపాయం అన్వేషించడానికి అతఃపురాలు విడిచి అడవులు పట్టి పోయాడు బుద్ధుడు. అదే మహాభినిష్క్రమణ.

"ఆ మహోన్నత ధర్మ హర్మ్యాలు దిగుట
ఏ మహోన్నత సౌధాల కెక్క జనుటో ?"

అని ఆ నిష్క్రమణలోని ఆంతర్యాన్ని వర్ణించారు కరుణశ్రీ. దిగిన ధర్మ హర్మ్యాలు అచేతనమైన రాయి రప్పలతో కట్టబడిన కట్టడాలు. ఆరోహించదలచిన మహోన్నత సౌధాలు చైతన్యవంతమైన మానవాళి మనో మందిరాలు.

"పతితులార ! భ్రష్టులార !
బాధాసర్ప దష్టులార
.... ఏడవకండేడవకండి"

—అంటూ అందరి వేదనలూ రోదనలూ తనవిగా స్వీకరించి కలం పట్టాడు శ్రీశ్రీ.

"కన్నీటి కెరటాల వెన్నెలేల ?
నిట్టూర్పు గాడ్పులో నెత్తావి యేల ?"

అన్న దిగులు శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి గారి కృష్ణపక్షంలోనిది.

చీకటి, హాలాహలం, కాళరాత్రి మొదలైనవి విషాదానికి మారుపేర్లు. వెలుగు, అమృతం, ఉదయశ్రీ వాటిహొంచే ఆవిర్భవిస్తాయి. అప్పుడు కన్నీటి కెరటాలే పన్నీటి జల్లులు కూడా అవుతాయి.

★

ఇటలీ విదుషీమణులు

17 వ పేజీ తరువాయి

లయితే ఉపయోగకరంగా ఉన్నవో, అవే సౌకర్యాలు పురుషులమీద కూడా గొప్ప ప్రభావాన్ని కలుగజేస్తున్నవని కొందరు సాంఘిక నిపుణుల అభిప్రాయం. భవిష్యత్తులో మరికొన్ని అనూహ్యమైన మార్పులు కూడా రావచ్చునని అనుకుంటున్నారు. సంఖ్యాబలాన్ని సమకూర్చుకుంటున్న మహిళలు 'స్త్రీలకు సమాన హక్కులు' గ్యారంటీ చేస్తూ, పార్లమెంటులో బిల్లు తేవాలని అభిలషిస్తున్నారు.

ఇటలీలో నూటికి 52 మంది మహిళలు వోటర్లయితే, మిగతా 48 మాత్రమే పురుషులు! అప్పుడే ఇరుకులో పడ్డామని పురుషులు బాధపడడం కూడా ప్రారంభిస్తున్నారు. "ఏమో ఎవరికి తెలుసు! విడాకుల చట్టం కూడా వస్తుందేమో" అని వాపోయాడొక ప్రబుద్ధుడు! కాని, మహిళలు మాత్రం ముందంజ వేయటానికి యిదే మంచి అని అర్థం చేసుకున్నట్లుంది!!! ★

వనితావాణి

వంటలు

'కొన్ని ఉత్తరాది వంటలు'లో కొన్ని చేసి చూశాను. చాలా బాగా కుదిరాయి. అయితే కోఫ్తాలు చేయు విధం కాస్త పొరపాటున పడ్డది. అరటికాయ లోపల భాగం ఎక్కువ నీళ్లు ఉన్నందువలన ఉండలు సరియైన ఆకృతిలో రాలేదు. శ్రీమతి ఆకెళ్ల శారదగారికి నా అభివందనము లందజేయ కోరుతాను. ఇదే విధముగా ఇకముందు కూడా క్రొత్త వంటలు తెలియజేయ కోరుతాను.

రాజేశ్వరిరామన్ (హైదరాబాదు)

శ్రీవారితో సినిమాకి


'శ్రీవారితో సినిమా'కి అను వ్యాసము చాలా బాగుంది. రచయిత్రికి నా ధన్యవాదములు. రచయిత్రి వ్రాసినట్లు కొంతమంది శ్రీవార్లు తమతో శ్రీమతిని సినిమాకి తీసుకుని వెళ్లడం గౌరవ నీయమయిన దానినిగా భావించరు. ఈ వ్యాసం చదివిన తరువాతనైన భర్తలు తమ భార్యలను (ఆమె అడగకపోయినా) సినిమాకి తీసుకుని వెడతారని ఆశిస్తూ ఈ ఉత్తరము వ్రాస్తున్నాను.

కె. సి. సుబ్బలక్ష్మి (కె. సి. పరము)

* * *

మీరు, 4—9—64 సంచికలో ప్రచురించిన "శ్రీవారితో సినిమా"కి అన్న వ్యాసము నన్ను చాలా ఆకర్షించింది. శ్రీమతి సుగుణగారు ఆ వ్యాసాన్ని చాలా సహజంగా వ్రాశారు. వారికి నా ధన్యవాదములు. మీరు ఇటువంటి వ్యాసములు వనితా లోకములో ప్రచురించి, మా పత్రికను మరింత ఆకర్షణీయముగా చేస్తారని ఆశిస్తున్నాను.


రత్నకుమారి జగదీష్ (రాజమండ్రి)




పాప గుండెజలుబు మటుమాయం

మీ పాప ఆరోగ్యంగా పెరగడానికి పుష్టికరమైన ఆహారం ఎంత ముఖ్యమో గాఢమైన నిద్రకూడా అంత ముఖ్యమే. మీ పాపని గుండెజలుబుతో రాత్రి నిద్రలేకుండా బాధ పడనీయకండి. శమనం కలిగించే అనోలియమ్ రాయండి. నిమ్మళించి, ప్రశాంతంగా నిద్రపట్టి పొద్దుటికి నవ్వుతూ ఆరోగ్యంగా లేవడం చూడండి.

అనోలియమ్‌లోని అమోఘమైన మందులు జలుబులకు, తలనొప్పికి, బెణుకులకు, కండల నొప్పులకు శీఘ్రంగా గుణాన్నిస్తాయి. మీరూ దీన్ని ఉపయోగించవచ్చు. అవసరానికి అందుబాటుగా ఒక ట్యూబును ఉంచుకోండి.



అనోలియమ్
తక్కువవెల డబ్బాలలో కూడా
లభిస్తుంది



అనోలియమ్

శీఘ్రంగా గుణాన్నిచ్చే సాధువైన బాధా నివారిణి

అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

చిరంజీవులు

15 వ పేజీ తరువాయి

ఆమె వెళ్లేసరికి పువ్వులన్నీ అంతా ఏరుకు పోయేవారు. అప్పుడు తను చెట్టెక్కి కొమ్మలు కదిలించి తాజాపువ్వులు రాల్చి ఆమెను సంతోష పెట్టేవాడు. తమ ఇద్దరి మధ్యా స్నేహానికి ఆ పున్నాగ చెట్టు ఒక బలమైన బంధం.

తను అమ్మ, నాన్నలతో పల్లెకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి 'వసూ' వాళ్లు లేరు. వాళ్ల నాన్న గారికి బదిలీ అయిందట. తను చాలా రోజులు బాధ మరువలేక పోయాడు. తిరిగి చాలా రోజులకు మిగిలిన స్నేహితులతో కలిసాడు. అయినా వసు మాత్రం అప్పుడప్పుడు జ్ఞాపకం వచ్చేది.

"నాన్నా"

రామకృష్ణయ్య గతంలోంచి వర్తమానంలోకి తేలాడు. కొడుకు మధుసూదనం డాక్టర్‌గార్ని వెంటబెట్టుకొని వచ్చాడు.

"ఎలా ఉంది నాన్నా"

రామకృష్ణయ్య మాట్లాడలేదు. డాక్టరు వచ్చి పరీక్ష చేశాడు. మధుసూదనం క్రిందికి వెళ్లాడు. తిరిగి కల్యాణితో సహా వచ్చాడు. కల్యాణి— మధుసూధనం భార్య— రామకృష్ణయ్య చెల్లెలు కూతురు.

"ఉదయం నుంచీ ఏమిచ్చారు ?" అడిగాడు డాక్టరు.

"ఏమీలేదు. మీరు పరీక్ష చేస్తేనన్నారుగా— అందుకే మీ కోసం కబురు పంపాను— ఇప్పటి వరకూ ఆయన కాఫీ అయినా త్రాగలేదు." అంది కల్యాణి.

"అలాగా ! అయ్యో పాపం, నన్ను క్షమించండి" అన్నాడు డాక్టరు— రామకృష్ణయ్య వైపే తిరిగి.

"పోనీలే బాబూ !" రామకృష్ణయ్య నిట్టూరుస్తూ అన్నాడు.

"డాక్టర్, బొట్టు పెట్టుకున్నారు— ఏమిటి విశేషం ?"— మధుసూదనం.

"ఆఁ, ఏముంది— మా అమ్మ చాదస్తం. ఉదయం కోడలితో సహా గుడికెళ్లింది— ఆ ప్రసాదం ! చెవిలో పూవు కూడా ఉండాలి— ఎక్కడో జారిపోయినట్టుంది—" అన్నాడు డాక్టరు చెవి తడుముకుంటూ.

మధుసూదనం, కల్యాణి— నవ్వారు.

"మా నాన్నను పరీక్ష చేస్తారా ?"

"ఆ మందులు మార్చిస్తాను— మీరు పది గంటల కోసారి హాస్పిటల్‌కు రండి."

"అలాగే"

"ఓ. కే.— మీరేం దిగులు పడనవసరం లేదు బాబు గారూ! మీ ఆరోగ్యం ఈ వయసులో ఉండవలసిన వారికన్నా ఆరోగ్యంగానే ఉంది. మీకున్నది పెరాలిసిస్ ఒక్కటే. ఇదీ త్వరలో తగ్గే సూచనలు కన్పిస్తున్నది" అన్నాడు డాక్టరు— రామకృష్ణయ్యకు ధైర్యం చెబుతున్నట్లు.

ఆయనకు నవ్వు వచ్చింది.

"రోజూ ఇచ్చే ఆహారమే ఇవ్వండి"

"రాత్రి బాగా దగ్గారు డాక్టరుగారూ" అంది కల్యాణి.

"అయితే చెప్పరేం మరి ! మందు పంపుతాను లెండి" అని డాక్టరు వెళ్లిపోయాడు — మధుసూదనం ఆయన వెంట వెళ్లాడు.

కల్యాణి మామగార్ని నెమ్మదిగా లేపి— కూర్చోబెట్టి— స్టాండుతో సహా వాష్ బేసిన్‌ను ఆయన కనుకూలంగా అమర్చింది. వేడినీరు తెచ్చి ఇచ్చింది. ముఖ ప్రక్షాళన పూర్తయింది. ఆమె అవి తీసి— "కాఫీ ఫలహారం తెస్తాను మామయ్యా !" అని వెళ్లింది. ఇంతలో బిందు వచ్చింది. ఆమెను చూడగానే మళ్లీ వసు తలపుకు వచ్చిందాయనకు.

"బిందూ !"

"ఏం తాతయ్యా ?"

"నీ కెవరన్నా మొగ స్నేహితులున్నారే !"

"ఫో తాతయ్యా—" అని సిగ్గు పడింది.

"కాదమ్మా. . . . చెప్పవూ !"

"మొగవాళ్లతో స్నేహమేంటి ? !"

"ఏం?"

"ఎబ్బే— వాళ్లు మంచి వాళ్లు కాదు. ఆడపిల్లల్ని ఆటలు పట్టిస్తారు— గేలి చేస్తారు."

రామకృష్ణయ్య ఆశ్చర్యపోయాడు. అదే సమాధానం— ఆ నాటి వసు మాటలు జ్ఞాపక మొచ్చాయి.

"మంచి వాళ్లుండరా అమ్మా !"

"ఎవరో ఉంటారు. కాని, వాళ్లు ఒక్కొక్కప్పుడు ఏడిపిస్తారు."

"ఇంతకూ నీ కెవరూ లేరా బిందూ ?"

"డక్టరు గారి అబ్బాయి వేణు ఉన్నాడు తాతయ్యా నీవూ చూసావుగా ! మేము ఇద్దరం డాక్టరు— నర్సూ ఆట ఆడుకుంటాం."

రామకృష్ణయ్యకు స్ఫురణకు వచ్చింది. వసూ— తనూ, మొగుడూ— పెళ్లాలాట ఆడుకునే వారు.

ఇంతలో కల్యాణి ప్లేటుతో వచ్చింది. బిందును చూసి— "ఏమిటే తాతయ్యను విసిగిస్తున్నావ్" అంది.

"యేమీ లేదులేమ్మా" అన్నాడు రామకృష్ణయ్య

కల్యాణి వచ్చి మామగారితో టిఫిన్ తినిపించసాగింది.

"అయితే— ఈ డాక్టరుగారు క్రొత్తగా వచ్చాడమ్మా ?"

"అవును మామయ్యా, వచ్చిన కొద్దికాలంలోనే చాలా మంచిపేరు సంపాదించాడు. హస్తవాసి మంచిదని— అందుకే మీ అబ్బాయి వారిని తీసుకొస్తున్నారు. . . టిఫిన్ ఎలా ఉంది మామయ్యా ?"

"చాలా రుచిగా ఉందమ్మా, వంటలో నీ హస్తవాసి గొప్పది."

కల్యాణి సిగ్గుపడి — చిరునవ్వు నవ్వింది. వెంటనే ఏదో విషయం జ్ఞాపకం వచ్చినట్లుంది. ఆమె ముఖం దిగులుగా మారింది. ఆమె ముఖం కేసి చూస్తున్న మామగారు— "ఏమిటమ్మా అలాగయ్యావు" అని అడిగాడు.

"ఏం లేదు మామయ్యా"

"చెప్పమ్మా— నా దగ్గర దాపరిక మెందుకు ?"

కల్యాణి ఒక్కక్షణం ఆగి, విషయం చెప్పింది.

"అమ్మ ఒంట్లో బాగా లేదట. ఉన్నట్టుండి వచ్చే బ్లడ్ ప్రెషర్, ఆయాసం, గుండెనొప్పి, ఉక్కిరి బిక్కిరి చేస్తున్నదట— ఈ రోజే ఉత్తరం వచ్చింది."

రామకృష్ణయ్య హృదయం బరువెక్కింది. చెల్లి సుభద్ర ఒంట్లో బాగో లేదా ! తన ఒక్కగా నొక్క చెల్లెలు. తనంటే వెర్రి అభిమానం. బావ గారు— ఆ అభిమానం తన మీద చూపటం లేదని —అసూయ పడే వాడు. అన్నచెల్లెళ్ళ మధ్య అను రాగ ముండటం క్రొత్త విషయం కాకపోయినా తమ మధ్యగల అనుబంధంలో మాత్రం ఏదో ప్రత్యేకత ఉన్నట్లు భావించే వారిద్దరూ. ఇద్దరి మధ్యా ఎలాంటి రహస్యాలు ఉండేవి కావు. తనకు మధు పుట్టిన నాటి నుండీ అనేది— "నేను మధు కోసం ఆడపిల్లనే కంటానన్నయ్యా ! నీవు నా బిడ్డనే కోడలిగా చేసుకో. నిన్ను నా లాగ చూసుకుంటుంది. నా మాట తీసివేస్తే చాల బాధపడతావు సుమా !" అని ఎప్పుడూ హెచ్చరించేది. అలాగే— మధు, కల్యాణుల మధ్య చిన్న నాటి నుంచీ ప్రేమ బీజం మొలకెత్తి— వారు పెద్దయ్యే నాటికి వృక్షమై, ఊడలు తన్నుకుంది.

నిజంగా ఆమెకాక మరెవరైనా తన కోడలైతే తన ఈ స్థితిలో ఇంత ఆప్యాయంగా చూసేదా ? తల్లి కల్యాణికి వ్రాసే ప్రతి ఉత్తరంలోనూ తనను గురించే హెచ్చరించేది— "మామయ్య జాగ్రత్త— ఆయనంటే నాకున్న అభిమానం నీకు తెలియున్ది కాదు" అని. కల్యాణి బిందు విషయంలో నైనా ఒక్కొక్కప్పుడు అలక్ష్యంగా ఉంటుంది కాని, తన విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించదు. పైకే కాదు— మనో వాక్కాయ కర్మల మూడింట్లోనూ ఏ విధాన చూసినా ఆమెకు తన పట్ల నిర్లక్ష్యం కనిపించదు.

"ఏం మామయ్యా ఆలోచిస్తున్నావు?"

"ఏం లేదమ్మా, సుభద్ర ఆరోగ్యం అంతగా చెడిపోయిందా ! నీవీ మాట చెప్పగానే నాకు ఏ నాటి విషయాలో తలపుకు వస్తున్నాయి. మా ఇద్దరి మధ్య ఎంత ప్రేమ ! సుభద్రా, నేను కవల పిల్లలు. ఆప్తమిత్రులకన్నా సన్నిహితులుగా ఉండేవాళ్ళం. ఈ నాడు సుభద్ర అలాంటి స్థితిలో ఉండంటే వెళ్ళి చూడలేని అవస్థలో ఉన్నాను" అని నిట్టూర్చాడు. కల్యాణి సానుభూతిగా ఆయనకేసి చూసింది

"పోనీ, నీవు వెళ్ళి చూసిరామ్మా"

"నేనా ! ఎలా మామయ్యా, మిమ్మల్నెవరు చూస్తారు. మిమ్మల్నిలా వదలి— తనను చూడ్డానికి వచ్చానని తెలిస్తే అమ్మ నా ముఖమైనా చూడదు."

"మరి— ఇది ఒక నాట తగ్గేదామ్మా. ఏం చేస్తాం, కర్మఫలం."

"బావనువెళ్ళి చూసి రమ్మందా మనుకుంటు న్నాను" అంది కల్యాణి.

"బావ చూస్తే చూపించినట్లౌతుందా? అమ్మా పోనీ ఒక వారం రోజుల కోసం ఒక నర్సును నియ మించరాదూ— వాడు చెప్పినట్లు !"

కల్యాణి మాట్లాడలేదు. మరొక్కప్పుడయితే "నర్సయితే— ఈ ఆత్మీయత, ఆదరమూ ఉం టాయా మామయ్యా; అది డ్యూటీ లాగా ఉం టుంది. నూటికి ఏ ఒక్కరో నిజమైన సానుభూతితో సేవ చేస్తారు." అని ఖండించి వేసేది. లేదా "నేనుండగా ఈ ఇంట్లో నర్సును అడుగు పెట్ట నివ్వను" అనేది.

"అలాగే చెయ్యమ్మా, వారం రోజుల కోసం ఏం ఫర్వాలేదు."

అమ్మను చూడాలన్న ఆకాంక్ష కల్యాణికి ఎక్కువ గానే ఉంది. మరోకవైపు మామగార్ని విడిచి వెళ్ళాలంటే బాధగానూ ఉంది.

"కాఫీ తీసికోండి మామయ్యా— చల్లారి పోతుంది. ఆ ప్లేటులో చెయ్యి కడుక్కోండి. క్రింద పడితే ఫర్వాలేదు" ఆయన అలా చేసాడు. ట్రే తీసుకొని వెళ్ళిపోయింది.

గంటలో. క్రింద పనులు చూసుకొని తిరిగి వస్తుంది. పక్క మీద దుప్పట్లు—అవీ మారుస్తుంది. వెంకన్న సాయంతో బాత్‌రూంలోకి తీసుకెళ్ళి స్నానం చేయిస్తుంది. చిన్న పిల్లాడికి చేసినట్లు చేస్తుంది. రామకృష్ణయ్య మనసు పులకరించి పోయింది. కల్యాణిని తలుచుకుంటే ఆయనకు తన తల్లి తలపుకు వచ్చింది.

చిన్నప్పుడు జ్వరం వచ్చి తను నీరసంగా ఉంటే తన తల్లి అలా చేసేది. మమత— మంచితనంలో ఆమెను వూరంతా దేవతగా చెప్పుకునే వారు. తనకు చిన్నప్పుడు తరుచుగా జ్వరం వస్తుండేది. అమ్మ ఎప్పుడూ దగ్గర ఉండి తన శరీరం నిమురుతూ ఉండాలనిపించేది. ఆమె అలా చేస్తే వేరే మందు అనవసరం అనిపించేది. పెద్దవిక్కినప్పుడల్లా తన దగ్గరకు వచ్చి కూర్చునేది. కాని, ఇంటి పనులన్నీ అమ్మను వదలాలనిపించేది కాదు— తనకు.

ఇప్పుడు కల్యాణిని చూస్తే ఆమె తలపుకు వస్తుంది. కల్యాణి ఎప్పుడూ తన దగ్గరే కూర్చుంటే బావుండుననిపిస్తుంది. కల్యాణి అచ్చం తన తల్లి పోలికే. ఆ పేరే పెట్టినందుకు అమ్మమ్మ పోలికలూ, మంచి తనమూ పుణికి పుచ్చుకున్నట్లు ఉంది. ఆమె హుందాగా అంత పెద్ద ఇంటినీ దిద్దుకొంటూ మధ్యమధ్య తన దగ్గరికి వచ్చి సేవచేస్తూ ఉంటే తను చిన్న పిల్లవాడైనట్లూ, ఈ కల్యాణి తన తల్లి అనట్లూ— తెలియకుండానే గతంలోకి జారి పోతున్నాడు. కల్యాణిని తను 'అమ్మా' అని పిలిచి నప్పుడల్లా ఆమె తన వైపు చూసే చూపుల్లో ఎంత మాతృత్వం వెల్లివిరుస్తుంది ! 'ఏమిటి మామయ్యా?' అంటుంది కల్యాణి 'ఏమిటి బాబూ !' అనేది అమ్మ/ అదే తేడా

తన తల్లి చనిపోలేదు కల్యాణిలో జీవించే ఉంది. ఇది నిజం అని ఘోషించింది రామకృష్ణయ్య అంతర్యం. కల్యాణే తన తల్లి. ఆమె నీడలో ఉన్న తనకేమీ లోటు లేదు అనిపించేది. కళ్ళు మూసు కొని ఆలోచిస్తున్న వాడు కళ్ళు తెరిచాడు. గోడ మీద అమ్మా నాన్నలు పెళ్ళైన క్రొత్తలో దిగిన ఫోటో కనిపించింది. నాన్న— కండువా వేసుకుని చెప్పులు తొడుక్కొని, ప్రయాణానికి సిద్ధమైనట్లు —ఫోటోకు సిద్ధమయ్యాడు. కుర్చీలో కూర్చు న్నాడు. అమ్మ ప్రక్కన నిలబడి ఉంది, నాటి ఫ్యాషన్ అది. ఆ నాటి ఫోటో లోని అమ్మకు, ఈ నాటి కల్యాణికీ ఏమీ తేడా లేదు. ఆ ఫోటో ప్రక్కనే మధుసూదనం ఫోటో ఉంది.


అరె ! అదేమిటి ! !

మధు అచ్చంగా తన తండ్రిలాగే ఉన్నాడే ! తాతగారి పోలికలు రావటంలో ఆశ్చర్యము లేదు. కాని అంతగా మూస పోసినట్లు ఎలా ఉన్నది ? తన కొడుకు తన తండ్రి ఆత్మకు ప్రతినిధి కాదు గదా ? తన కోసమే తన తండ్రి మళ్ళీ జన్మ ఎత్తాడా ? ఏయుసు మీరిన తను— బరువైన బాధ్యతల్ని మోయలేడని కొడుకు రూపంలో వచ్చి భుజకెత్తు కున్నాడా ? తనకు ఇలా విశ్రాంతి కల్పించాడా ?

"నాన్నా, ఏ విషయాన్ని గురించి నీ వేమీ ఆలో చించకు. అన్నీ నేను చూసుకుంటాను. నీవు పూర్తిగా విశ్రాంతి తీసుకో—" అనే కొడుకులో—

"బాబూ, నీకు జ్వరం వచ్చింది. బడికి వెళ్ళకు. మీ పంతులు గారికి నేను ఉత్తరం వ్రాస్తాను. పెళ్ళి పడుకో—" అంటూన్న తండ్రి కనిపించాడు.

అవును. తను పది సంవత్సరాల జ్వరం వచ్చిన అల్లరి పిల్లాడు. కల్యాణి తన తల్లి. మధుసూదనం తన తండ్రి. ఆ నాటి పసు ఈ నాటి బింగా రాసు



చిరంజీవులు

కృష్ణయ్యకు శరీరమూ, మనస్సూ తేలికయినట్లనిపించింది. ఎంతో ఆనందంతో ఉక్కిరి బిక్కిరై పోతున్నాడు.

"డాక్టర్‌గారి తల్లి మిమ్మల్ని చూడాలని వచ్చింది. మామయ్యా!"

కల్యాణి వెనకాల మరో ఎర్రని లావైన వృద్ధురాలు ఆయాస పడుతూ నిల్చుంది.

"రండమ్మా! కూర్చోండి" అన్నాడు రామకృష్ణయ్య— అరవై ఏళ్ళూ ఎదిగి పోయి ఆమె వచ్చి కుర్చీలో కూర్చుంది.

"నన్ను చూడటానికి శ్రమ పడి వచ్చారు. చాలా సంతోషం."

ఆమె నవ్వింది. "మా అబ్బాయి రోజూ మిమ్మల్ని గురించి చెబుతూ ఉంటాడు. మీరు చాలా మంచి వారట." అంది.

"నా మంచి తనం మీ వాడేం చూసాడో !"

"బహుశా చూడగానే అలా అనిపించి ఉంటుంది. నాకు వాడొక్కడే కొడుకు తర్వాత ఇద్దరాడపిల్లలు. వాళ్ళ కూతుళ్ళకు కూడా పెళ్ళిళ్ళయ్యాయి. వీడికే ఇద్దరాడపిల్లలు— ఒక కొడుకు" అన్నదామె.

"కూర్చోండి బామ్మగారూ, కాఫీ తెస్తాను" అంది కల్యాణి.

"వద్దులేమ్మా, ఇప్పుడు క్రింది దాకా ఎందుకు వెళ్తావు —అంతగా ఐతే వెళ్లేటప్పుడు తాగుతానులే" అన్నదామె.

"ఎందుకు, క్షణంలో తెస్తాను" అని వెళ్ళింది కల్యాణి.

ఇద్దరి మధ్యా కొన్నిక్షణాలు మౌనంగా దొర్లాయి ఉన్నట్లుండి రామకృష్ణయ్య అన్నాడు "ఈ వార్ధక్యం చాలా అసహ్యకరమైంది. యేమంటారు ?

ఆమె నవ్వింది— "కాదంటాను దేనిలో ఉండే మాధుర్యం దానికుంది"

రామకృష్ణయ్యను ఆశ్చర్యం, ఆనందం అలుముకున్నాయి. ఒక్కసారిగా చలించి పోయి "వసూ" అన్నాడు.

ఆమె తెల్లబోయింది.

"నేను రామును,— పున్నాగు చెట్టు పువ్వులు, వీధిబడి. . . ." అన్నాడు వణకుతూ ఉన్న గొంతుతో

"రామూ ! నువ్వా, ఎన్నాళ్లకు కలుసుకున్నాము ఎంత ఆనందంగా— ఎంత విచిత్రంగా ఉంది. . ."

అతడు ఆమె చేతులు పట్టుకొని హృదయంపై ఉంచుకున్నాడు. ఆమె కళ్ళు మూసుకొని ఏదో పారవశ్యం అనుభవిస్తున్నది.

"చిన్నప్పుడు నాకు జ్వరం వస్తే ఇలాగే చూడటానికి వచ్చేదానివి. అప్పుడు జ్వరం తగ్గగానే తిరిగి ఎంతో ఉత్సాహంగా ఆడుకోగలననే ఆశ ఉండేది. కాని, ఇప్పుడు. . . ఆ ఆశాలేదు — అవకాశమూ లేదు." అని నిట్టూర్చాడు.

ఆమె మూసిన కన్నుల నుండి రెండు కన్నీటి బిందువులు జారాయి. అవి తుడుచుకుని "పోయేది ముందుకు— వెనక్కి వెళ్ళలేము రామూ !" అన్నది.

"వెళ్ళగలం వసూ. కాని అది మన ఆంతర్యంలో ఉంది. మన భావంలో ఉంది. ఇప్పుడు మంచంలో నుంచి లేవలేని స్థితిలో— ఇన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్ళి నీతో ఆడుకుంటున్నాను నీకు పువ్వులు రాల్చి పెడుతున్నాను. నాన్ననూ, అమ్మనూ— మధుసూదనం, కల్యాణిలలో చూస్తున్నాను. నిన్ను బిందూలో చూసుకుంటున్నాను. వసూ,— మనిషికి చావు లేదు. నా తండ్రి నా కొడుగ్గా కనిపిస్తున్నాడు. మధుకు రేపు నేను తన కొడుకులో కనిపిస్తాను. రంగు రంగుల కాలచక్రం ఆగకుండా తిరుగుతున్నట్లే కనిపిస్తుంది. కాని, వచ్చిపోయిన రంగులే మళ్ళీ వస్తుంటాయి అంతే."

"అవును రామూ ! కాని, నేను నీ అంత ఉన్నతికి ఇంకా రాలేదు. ఇప్పుడిప్పుడే అది అనుభవంలోకి వస్తున్నది." అంది— యాభై ఆరేళ్ళ వసు.

"అవును. ఇంకా మంచాన పడలేదుగా" అని నవ్వాడు రామకృష్ణయ్య.

వసు మాట్లాడలేదు.

"వూరుకో బిందూ! ఏమిటా అల్లరి ? తోచనీయకుండా. . ." అన్న కల్యాణి కంఠం వినిపించింది.

వసు గబుక్కున తన చేతులు ఇవతలకు లాక్కుంది.

తల్లితో పాటు బిందు కూడా గదిలోకి వచ్చింది.

"ఈ పిల్లేనా? బిందు రామకృష్ణయ్యగారూ ! అయితే, మీ మనవరాలు నా మనవడితో ఆడుకొనడానికి రోజూ వస్తుంది."

"అలాగా వసుమతీదేవిగారు, మంచి దోస్తీ కట్టింది" అన్నాడు రామకృష్ణయ్య.

"కాఫీ తీసుకోండి పిన్నిగారు"

వసుమతీదేవి అందుకుని, ఒక్కసారి చప్పరించి, "చాలా రుచిగా ఉందమ్మా" అని మిగిలింది త్రాగింది.

ఆ తర్వాత కొంతసేపు మాట్లాడి వసుమతీదేవి వెళ్లిపోయింది. వెళ్లేటప్పుడు ఆమె నడక చూసి నవ్వుకున్నాడు రామకృష్ణయ్య. ఆమె వెనక్కి తిరిగి —'నీవీ మాత్రం కూడా నడవలేవుగా' అన్నట్లుగా చూస్తూ వెళ్ళిపోయింది.

'వసు' బామ్మ అయిపోయింది. అయితే డాక్టర్ వసు కొడుకే ననుకున్నాడు. వసు ఇంకా తిరుగుతూనే ఉంది— నాకన్నా నయమే.

ఆమెను పంపించి— కల్యాణి వెంకన్నతో సహా వచ్చింది— మామగార్ని స్నానం చేయించటానికి ఒక పావుగంటలో ఆ కార్యక్రమం ముగిసింది. వెంకన్న దోవతి కట్టి, లాల్చీ వేసుకోటంలో సాయం చేశాడు. వచ్చేసరికి పక్క దుప్పట్లు మార్చి ఉన్నాయి. వెంకన్న ఆయన్ను మంచంపై చేర్చి "ఏమన్నా కావాలా పెదబాబూ" అని అడిగాడు.

"ఏం కావాలిరా ? నాకేం కావాలి, ఏమీవద్దు" అన్నాడు రామకృష్ణయ్య.

వెంకన్న ఆయన వైపు చిత్రంగా చూసి వెళ్ళిపోయాడు. రామకృష్ణయ్య గోడమీది ఫోటోల వంక చూస్తూ గతాన్ని నెమరువేసుకో సాగాడు. అవును.— ఇంక మిగిలిందేమిటి— గతాన్ని నెమరువేసుకోటం తప్ప ! అనుభవాలా. . . అనుభవించేటప్పుడు తప్ప మరేం ఉపయోగముంది వాటివల్ల అనుకునేవాడు ఒకప్పుడు, కాని, వాటి ఉపయోగం ఇన్నాళ్ళకు తెల్సింది. ఆ అనుభవాల జ్ఞాపకాలు ఇలా చేతకాని స్థితిలో సాయం చేస్తాయని ఇప్పుడు అర్థమయింది.

"నాన్నా"

రామకృష్ణయ్య కొడుకు వంక చూసాడు. మధు తండ్రివైపు చూస్తున్నాడు.

"ఏం మధూ !"

"నీవు దిగులు పడకు నాన్నా. మన డాక్టరుకు నీవు మళ్ళీ లేచి తిరగగలవన్న ఆశ ఉంది."

రామకృష్ణయ్యకు లోన సంతోషంగానే ఉంది. ఇది తగ్గినా, తగ్గక పోయినా, దీనితో కన్ను మూసినా — ఇప్పుడాయనకు సంతోషమే.

అయినా కొడుకు వంక చూసి, "తగ్గుతుందా?" అన్నాడు.

మధు దగ్గరగా వచ్చి "తప్పకుండా. . . నీవు ధైర్యంగా ఉండునాన్నా." అన్నాడు.

రామకృష్ణయ్యకు ఏడవాలనిపించింది. చిన్నప్పుడు 'ఈ జ్వరం ఇంకెన్నాళ్ళకు తగ్గుతుంది నాన్నా' అని తండ్రిని కౌగలించుకొని ఏడ్చినట్లు ఏడవాలనిపించింది. కాని అలా చేయలేక పోయాడు.

"ఏమో బాబూ !" అన్నాడు అయోమయంగా కళ్ళకు నీళ్ళు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ.

"నిరాశ పడకు నాన్నా"

తండ్రి మాట్లాడ లేదు.

"లక్ష్మి ఉత్తరం వ్రాసింది నాన్నా ! అన్నట్లు, నేను చెప్పటం మరిచి పోయాను— రవి వస్తున్నాడు" విషయం తిప్పించాడు మధు.

"ఎప్పుడు ?"

"ఈ రోజే"

"లక్ష్మి కాన్వెంటులో బాగా ఉందా? బాబూ! ఎప్పుడు వస్తుందట ?"

"అదీ రావచ్చు ఇప్పుడు సెలవులే— కాని, స్నేహితురాళ్ళతోపాటు ఎటో 'ఎక్స్‌కర్షన్'కు వెళ్ళున్నదట. రవి వచ్చేటప్పుడు వీలుగా ఉంటే ఆ ప్రోగ్రాం మాన్పించి ఇంటికి తీసుకొస్తానని వ్రాసాడు.

రామకృష్ణయ్య హర్షం వెలిబుచ్చాడు.

రవి మధుకొడుకు. దూరాన మెడిసిన్ చదువుతున్నాడు. లక్ష్మి అతని తర్వాతిది. వారి తర్వాతిది బిందు.

హుందాగా నిల్చున్న మధును చూసి రామకృష్ణయ్య అనుకున్నాడు అచ్చం నాన్నలా ఉన్నాడు. ఆ నడకా, పోలికా, తీరు— అంతా అదే.

ఆయన నిర్విచారంగా కళ్ళుమూసుకున్నాడు.

మధ్యాహ్నం మూడు గంటలకు బిందు సరిగ్గా కొని వచ్చి, నిద్రలేపి చెప్పింది — "అన్నయ్య వచ్చాడు— అక్కయ్య నాగార్జునసాగర్ వెళ్ళిందట" అని. మరి కాస్సేపట్లో రవితో సహా మిగిలిన వారూ వచ్చారు. రవి వచ్చి తాతగారి పాదాలకు నమస్కరించాడు. మనుమని స్పర్శలో రామకృష్ణయ్య కొక వైచిత్రం కనిపించింది. ఆ స్పర్శ— తన శరీరాన్ని తాను ముట్టుకుంటే కలిగిన అనుభవాతీతాగే ఉంది. ఆయనకొక రహస్యం తెలిసినట్లనిపించింది. అస్పష్టంగా మనుమణ్ణి ఆశీర్వదించాడు. కుశల ప్రశ్నలయ్యాయి. డాక్టరు కాబోతున్న రవి తాతగారి ఆరోగ్యాన్ని గురించి చాలా ప్రశ్న లడిగాడు. అంతా వెళ్ళి— తాతా మనుమలు మిగిలారు. ఆ తర్వాత ఒక బంగారు రంగు అట్టవేసిన తెల్లకాగితాల పుస్తకం తీసి, తాతగారి కందిచ్చాడు.

"ఇదేంటి రవీ ?"

"ఇది డైరీ తాతయ్యా ! మన అనుభవాలన్నీ ఇందులో వ్రాసుకోవచ్చు. అందులో చాలా ఆనందముంది. ఇతరులకు చెప్పుకో లేనివి వ్రాసుకున్నందువల్ల ఒక అంతరంగిక మిత్రునికి చెప్పుకున్న అనుభూతి, తృప్తీ కలుగుతాయి."

"అవును బాబూ, నేను బయటికి స్పష్టం చెయ్యలేని కోరికను నీవు గ్రహించి తీర్చావు. అవును— నా అంతర్వాణి నీవు"

రవి తెల్లబోయాడు. ఏమీ అర్థం కాలేదు.

"ఏమిటి తాతయ్యా పిచ్చిగా మాట్లాడుతున్నావు ?"

"పిచ్చికాదు బాబూ, కంగారు పడకు. నీ కిప్పు డర్థం కాదు."

"ఎప్పు డర్థ మవుతుంది."

"నీవు నా ఈడు వాడివైనప్పుడు"

రవి కర్థం కాలేదు. అయినా నవ్వాడు.

'అవును— నేను పోయినా వీడిలో జీవిస్తాను. నా వయసులో మధు— నన్ను వీడిలో చూసుకుంటాడు' అనుకున్నాడు రామకృష్ణయ్య.

"తాతయ్యా, ఒక మాట !"

"ఏమిటి బాబూ"

"నీవా పుస్తకంలో వ్రాసింది నన్ను చూడనిస్తావా ?" చిన్న పిల్లాడిలా, ఆప్తమిత్రుడిలా అడిగాడు రవి.

అధికారి : ఏమయ్యా ! ఈ రోజు యింత ఆలస్యంగా ఆఫీసుకి దయచేశావ్ ?

గుమాస్తా : నిద్ర మెలకువ రాలేదండీ !

అధికారి : ఇంట్లో కూడా నువ్వు ఇక్కడిలా నిద్రపోతావేంటి !

ఎం. పురుషోత్తం నాయుడు (మద్రాసు)

"నీవు వేరు— నేను వేరానా బాబు ! నువ్వే నేను— నేనే నువ్వు."

"తాతయ్యా !"

"విచిత్రంగా ఉందా రవీ !"

"లేదు తాతయ్యా, ఏమిటో అర్థమయీ కానట్లుగా ఉంది."

"బాబూ"

"ఊఁ"

"నీ వెవరినన్నా ప్రేమించ వన్నా ప్రేమించావా?" సిగ్గు పడ్డాడు మనుమడు.

"చెప్పు బాబూ, మనిద్దరం ఒకటే ! ఆప్తమిత్రులం. మన మధ్య రహస్యాలెందుకు. మన తనువులు వేరుగాని, అంతర్య మొకటే బాబూ ! ఈ విషయం నీ కర్థం కావటానికి, అనుభవంలోకి రావటానికి చాలా కాలం పడుతుంది"

"ఏమిటో తాతయ్యా ! నీ ముందేమీ దాచాలనిపించటం లేదు. అవును— నే నొక అమ్మాయిని ప్రేమించాను." తల వంచుకొని సిగ్గుపడుతూ చెప్పాడు.

"అయితే బాబూ, నా దొక కోరిక,—"

"ఏమిటి ?"

"నాకా అమ్మాయిని ఒకసారి చూపిస్తావా?"

"ఎలా ? ఆమె ఇక్కడ లేదే ! నా మెడిసిన్ అయ్యాక చిన్నగా నాన్నకు ఆమె విషయం చెప్పాలి"

"చాలా కాల మవుతుందేమో !"

"అవును"

"ఎలా మరి ?"

ఒక్క క్షణం ఆలోచించాడు రవి. "పోనీ, ఫోటో ఉంది— చూస్తావా" అన్నాడు.

"ఆ, తీసుకరా"

రవి క్రిందికి వెళ్ళాడు.

రామకృష్ణయ్య భార్య ఫోటో వైపు చూస్తూ "పిచ్చీ ! రవి తీసుకొచ్చేది నిన్నేనా" అనుకున్నాడు.

రవి ఫోటో తెచ్చాడు. చూపించాడు. రామకృష్ణయ్య అతికష్టం మీద కూడ గలిగాడు. "బాబూ, ఈ ఫోటోను నీ నాయనమ్మ ఫోటో ప్రక్కన ఉంచి నాప్రక్కకి తీసుకురా"

రవి అతి కష్టం మీద అలా చేశాడు. మనుమని సాయంతో రామకృష్ణయ్య వెళ్ళి రెండు ఫోటోలూ చూసి తృప్తిపడి, హర్షం వెలిబుచ్చాడు. అయినా తన కళ్ళను తను నమ్మలేక రవి నడిగాడు.

"బాబూ, ఈ రెండు ఫోటోల్లో నీకేమన్నా పోలికలు కనిపిస్తున్నాయా"

"ఏమిటి తాతయ్యా, నీ చాదస్తం—బామ్మకూ, ఆ పిల్లకూ పోలిక లెలా కలుస్తాయి" అన్నాడు రవి.

"తొందర పడకు బాబూ, నిదానించి చూడు"

రవి పరీక్షగా చూసాడు. నిజమే ! ఆ కళ్ళు, ముక్కూ, మొహం తీరూ బాగానే కలిసాయి. "నిజమే తాతయ్యా, ఇదెలా సంభవించింది !" అన్నాడు ఆశ్చర్యంగా.

రామకృష్ణయ్య సంతృప్తిగా మనుమని వంక చూసి నవ్వాడు.

"చెప్పు తాతయ్యా, ఇదెలా జరిగింది."

"ఎలా చెప్పను బాబూ ! నేను ఇన్నాళ్ళు మంచంలో తపస్సు చేసి కనుక్కున్న సత్యాన్ని నీ కొక్క మాటలో ఎలా చెప్పగలను. అది అనుభవంలో గాని అర్థం కాదు. కొంత వరకైనా అర్థం చేసుకోవాలంటే నీవు నాకు బహుమానంగా ఇచ్చిన పుస్తకంలో నేను వ్రాయ బోయేది చూడు."

రవి తాతగారి వంక ఒక మహా బుద్ధిని చూసి నట్లు చూడసాగాడు.

"బాబూ, ఆ అమ్మాయిని నా కొకసారి చూపించవూ !"

"అలాగే తాతయ్యా— తప్పక చూపిస్తాను"

మనుమని సాయంతో తిరిగి ప్రక్క మీదికి చేరాడు రామకృష్ణయ్య. రవి "మళ్ళీవస్తా తాతయ్యా" అని వెళ్ళి పోయాడు.

అతను వెళ్ళాక రామకృష్ణయ్య— క్రొత్త పుస్తకంలో— వణుకుతూ ఉన్న చేతితో ఇలా వ్రాసాడు :

"సంసారంలో పడిందాకా నాలో మార్పు ఏమీ లేదు. ఆ తర్వాత నన్ను నిరాశా నిస్పృహలు పెన వేసుకున్నాయ్.

కౌగలించుకున్న వార్ధక్యం నా శరీరంలో చర్మాన్నీ, యముకల్నీ మాత్రం మిగిల్చి జవసత్వాల్ని సహా జలిలించుపుల్గా పీల్చివేసింది. ఆరు నెలలు తీసిన్నప్ప పక్షవాతం వల్ల కాలు, చెయ్యి పడిపోబడి

చిరంజీవులు

—పుల్లల్లాగా అయిపోయాయి. వార్ధక్య జీవితం ఎంతో దుర్భరమైందనుకున్నాను ! నా శరీరం చూసుకుంటే నాకే అసహ్యం వేసేది. ఒకప్పుడీ శరీరం ఎంతో అందంగా ఉండేది. శరీరం చాలక పిగిలి పోతుందా అన్నట్లు వేడిరక్తాన్ని నింపుకున్న నరాలు బలమైన రాళ్ళలాంటి కండరాల్ని పెన వేసుకొని ఉండేవి. తీయని కోరికలతో తేలిపోయే ఆనాటి మధుర స్మృతులు ఈ నాడు చెదిరిన స్వప్నాల్లా మిగిలాయి. శరీరంలోని యవ్వనం పోయింది. ముఖంలోని లావణ్యం, కళ్ళలోని కాంతులు— అన్నీ హరించుకు పోయాయి. నెత్తిమీది జుత్తు రాలిపోగా మిగిలింది— వెండి పూత పూసుకుంది.

ఓ భగవంతుడా ! ఇంకా ఎన్నాళ్ళీ అవస్థ— త్వరగా చేదుకో తండ్రీ. . . అని భగవంతుణ్ణి ప్రార్థించాను.

ఒక నాడు నిలువుటద్దం ఎదురుగా నిలబడి—సగర్వంగా చూసుకొని నన్ను నేనే ప్రేమించుకొన్న ఈ శరీరాన్ని—

ఈ నాడు— ఎంత త్వరగా, ఒక్క తన్ను తన్ని శ్రీ కైవల్య పథం చేరుదామా అనిపిస్తుంది.

కామం అంటే జుగుప్స, మానవులంటే అసహ్యం కలుగుతున్నాయ్. మానసంలోని నవరసాలూ మంచులా కరిగి, లావాలా ఉడికి, ఆవిరై శూన్యంలో కలిసి పోయాయి.

అర్థం లేని ఆలోచనలు— స్థిరంలేని మనస్సు.

మేడమీద గదిలో పందిరి మంచం మీద—

సుఖానికి లక్కువ లేదు. ఆదరణకు కరువు లేదు.

అయినా— భరించలేకపోయాను.

కాని,—

ఇదంతా నిన్నటి దాకానే. ఈ రోజు నేను పరిపక్వ దశకు వచ్చాను. ఇప్పుడు నన్ను చూస్తే నా కసహ్యం లేదు. దిగులులేదు. చచ్చిపోతానన్న భయం లేదు. ఈ వార్ధక్యం తీయని వేము. ప్రతి వారూ అనుభవించాలి. తీయని ఈ వేమును రుచి చూడాలి అప్పుడే పరిపక్వ దశకు రాగలుగుతారు.


మానవుడు చిరంజీవి. మానవునికి చావులేదు. నేనిప్పుడు నా కొడుకులో నా తండ్రిని చూస్తున్నాను. కోడలిలో తల్లిని చూస్తున్నాను. వాళ్ళలో నాకు— చిన్నప్పుడు నాకు జ్వరం వచ్చినప్పుడు ఆవేదన పడే అమ్మ, నాన్న కనిపిస్తున్నారు. చిన్ననాడు జ్వరంతో మంచంలో పడ్డప్పుడు చూడవచ్చిన పసును ఈ నాడు బిందులో చూస్తూ అల్లరి చేస్తున్నాను. నా కొడుకు నా వయసుకు వచ్చాక నన్ను తన కొడుకులో ఇలాగే చూసుకుంటాడు. ఆ విధంగా నేను చిరంజీవిని. రవిలో నేను జీవించి ఉంటాను. రవి భార్యలో పార్వతి జీవించి ఉంటుంది. ఈ విధంగా మానవులు చిరంజీవులు. దేనికీ దిగులు పడనవసరం లేదు. మృత్యువుకు భయపడ నవసరం లేదు. ఈ సత్యాన్ని కనుక్కొని నేను పరిపక్వ దశకు వచ్చాననుకుంటున్నాను. పరిపక్వ మంటే ఇదే అయితే నా జన్మ సార్థక మయినట్లే, నాకిప్పుడే కోరికలూ లేవు— ఆశలూ లేవు.” ★

రూ. 500.00
పుస్తకాలు ఉచితం!

మా
ఇంటింటా స్వంత గ్రంథాలయ ప్రణాళిక (హెచ్.ఎల్.పి.)
అతి త్వరలోనే
శత శతోత్సవం
చేసుకోబోతున్నది

నాలుగంకెలను అయిదంకెలను చేసి ప్రణాళిక చరిత్రలో కొత్తపుట తిరగవేసే
10,000 నంబరు చందాదారును గౌరవించదలచింది

ఆ భాగ్యశాలి మీరే కావచ్చు!



1960 మే లో ఓంప్రథమంగా ఆరంభించినది లగాయతు అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వస్తున్న మా సుప్రసిద్ధ 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికకు నేడుమొదలు సెప్టెంబరు 30 లోగా ఏనాడో ఒకనాడు, ఏవో పుణ్య గడియల్లో, ఎవరో ఒక అదృష్టశాలియైన తెలుగు పుస్తక ప్రియుడు తప్పకుండా 10,000 నంబరు చందాదారుగా నమోదు కావడం మూటికి ముమ్మాటికి ఖాయమేనని వెనుకటి అనుభవం చెప్పకచెప్పక ఘంటాఘోషంగా చెబుతున్నది.

ఆ భాగ్యశాలి అయ్యే కావచ్చు; లేదా అమ్మే కావచ్చు. అది సన్నిహిత భవిష్యత్తే నిర్ణయిస్తుంది. అది అసలు అయ్య అయితే ఏమి. అమ్మ అయితే ఏమిగాని ఆ వ్యక్తి నిజంగా మహామహా అదృష్టశాలి అనుకోవాలి. ఆ అదృష్టశాలికి—ఆ 10,000 నంబరు చందాదారుకు

రూ.500ల పుస్తకాలు ఉచితంగా ఇచ్చి గౌరవిస్తాము.

ఈ భూరి బహుమతేకాక వరసాగ్గా మరికొన్ని పారితోషిక బహుమతులు కూడా ఉంటాయి. <u>ఇవాళ మొదలు కొత్తగా చేరేవారిలో ఒక్కొక్క శతమానం తిరగవేసే పుణ్య పురుషులకు కూడా పుస్తకరూపంగా రూ. 20ల బహుమతులు కొన్ని ఇస్తాము.</u>

ఈ బహుమతి పుస్తకాలన్నీ, మీయంతట మీరుగా, మావద్ద ఉన్న 2700 పైచిలుకు పుస్తకాలనుంచి మీ ఇష్టానుసారంగా ఏరుకోవచ్చు. ఆ ఎన్నికలో సర్వస్వాతంత్ర్యం మీదే.

హెచ్. యల్. పి. కి చందాదారు కావడం సర్వాత్మనా లాభసాటి సదుపాయం అని ఏనాడో రూఢియైన సంగతి.

ఇప్పుడు అది మరిమరీ లాభసాటి సదుపాయం.

ఏమో. ఎవరి అదృష్టం ఎలా ఉందో; చూడండి!


వివరాలకు తరువాయి పుటలు చూడండి.

ఆఖరు గడువు సెప్టెంబరు 30

ఆస్ట్రేలియా - భారత్ క్రికెట్ పోటీలు

ఈసారి వొస్తున్న సింప్సన్ జట్టు గట్టిదే!

భారత్ జట్టుకి నాయకు డెవరు? మంచి ఆటకి జయసింహా, దేశాయిలమీద మనం నమ్మకం పెట్టుకోవచ్చు...



సింప్సన్



పటౌడి నవాబు

1959వ సంవత్సరం, డిసెంబరు నెలలో భారత క్రికెట్టు చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకూ ఉన్న మొత్తం; ఉత్సాహ ఉద్రేకాలతో పొంగి పోయాయి. ఏమిటి! కలా? నిజమా? మన మేమిటి ఆస్ట్రేలియా మీద గెలవడ మేమిటి? ఏది? ప్రపంచ క్రికెట్టు క్రీడా విజేతలైన ఆస్ట్రేలియా క్రికెట్టు జట్టు మీద భారత క్రికెట్టు జట్టు గెలవడమా! నమ్మ శక్యమైన విషయమేనా! విన్న వారు, చూసిన వారు కూడా నమ్మలేక పోయారంటే ఆశ్చర్యమేమీ లేదు. వార్త చకచకా ప్రాకిపోయింది ప్రపంచమూలలకు. ప్రపంచ క్రికెట్టు జట్లలో బలహీనమైన జట్టుగా పరిగణింపబడే భారత జట్టు ఆస్ట్రేలియన్లను ఓడించారన్న విషయాన్ని విన్న ఇంగ్లాండు, వెస్టిండీసు దేశస్థులనే ముక్కున వేలువేసుకునేట్టు చేసింది. అంత వరకూ అజాత శత్రువులుగా, ఓటమి నెరుగని వీరులుగా, రొమ్ము విరుచుకుని విరవిహారం చేయ ప్రారంభించిన 'బినాడ్' జట్టును చిత్తును చరుచుకునేట్టు చేసింది 'రామ్‌చంద్' జట్టు, 'జాసు పటేల్' బౌలింగ్ ధాటి? ఆ గెలుపు గెలుపే! ముక్కున వేలువేసుకున్న వారు ముక్కులు నలుపుకుని కళ్ళు తెరిచారు. కాన్పూరును భారత క్రికెట్టు చరిత్రలో మరువలేం!

ఆ నాటి గ్రీన్‌పార్కు విజయం భారత క్రికెట్టును శిఖరానికి చేర్చింది అనుకున్నారు. కాని అంతకు ముందు ఢిల్లీలో జరిగిన మొదటి టెస్టులోనూ, అటు తర్వాత మద్రాసులో జరిగిన నాల్గవ టెస్టులోనూ కలిగిన పరాజయాల వల్ల మనకు రబ్బర్ రాలేదు. బొంబాయి, కలకత్తాలలో జరిగిన మూడవ, ఐదవ టెస్టు పోటీలు 'డ్రాగా' సమాప్తమైనవని తెలిసిందే!



జయసింహా

అప్పుడు మన దేశానికి వచ్చిన ఆస్ట్రేలియా జట్టులో రిచ్చీ బినాడ్, (నాయకుడు), నీల్ హార్వే, లిండ్వాల్, ఫేవెల్, మెక్కిఫ్, మెక్కే, బర్జ్, మెక్‌డొనాల్డ్, ఒనీల్, డేవిడ్సన్, గ్రౌటు, క్లైన్, జార్మన్, స్టీవెన్సులు ఉన్నారు. రోలర్కు అనే ఆట గాడు కొన్నాళ్ళుండి అస్వస్థత వలన స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయాడు. ఈ జట్టులో ఏ ఒక్కరూ తక్కువ వారు కాదు. 'బినాడ్' టెస్టు క్రికెట్టులో ప్రఖ్యాత స్పిన్ బౌలర్‌గాను, లిండ్వాల్, డేవిడ్సన్‌లు ఫాస్టు బౌలర్లుగాను, హార్వే, ఒనీల్, మెక్కే, ఫేవెల్‌లు బ్యాటింగులోనూ, గ్రౌటు వికెట్టు కీపింగ్‌లోనూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వారు. అటువంటి జట్టు ధాటికి మన వాళ్ళు చాల మట్టుకు నిలద్రొక్కుకో గలిగారు. అప్పటికే మన వాళ్ళు ఫాస్టు బౌలింగుకు నిలబడలేరనే వాదొకటి బాగా ప్రచారంలో ఉన్నది. ఆస్ట్రేలియన్లతో ఆడిన తీరు చూస్తే అది నిజమే ననిపించింది. డేవిడ్సన్‌కే ఎక్కువ వికెట్లు దక్కాయి.

ఆస్ట్రేలియన్లను ఎదిరించడానికి మనజట్టు 'రామచంద్'ను నాయకునిగా నియమించారు. అతనికి అండగా ఉమ్రిగర్, పంకజ్ రాయ్ ఉన్నారు. కంట్రాక్టరు, నడ్కర్ణీ, బోర్డే, అబ్బాస్ ఆలీబేగ్, దేశాయ్‌లు చెప్పుకో తగ్గ ఆటను ప్రదర్శించారు. జాసూ పటేల్ సంగతి సరేసరి. కాన్పూరు చరిత్రకు అతనే నాయకుడు. ఆ టెస్టు పోటీలలో ఆఖరిదైన కలకత్తా టెస్టులో భారత దేశ క్రికెట్టుకు మరో అమూల్యమైన రత్నం దొరికింది. ఆ పోటీలో ఎదటిజట్టు బలాబలాలను ఎదిర్చి, తన జట్టును ఓటమి పాలుకాకుండా కాపాడటానికి ఎంతో గొప్ప ఆటను ప్రదర్శించి, ప్రఖ్యాత ఆటగాళ్ళ ప్రశంసల నందుకున్న మన 'జయసింహా'యే ఆ రత్నం. ఆ నాటి 'జయసింహా' ఆటను క్రికెట్టు అభిమానులు, అందులో ఆస్ట్రేలియన్లు ఎన్నటికీ మరువలేరు.

ఇప్పుడు, ఆస్ట్రేలియా జట్టు మనదేశానికి వస్తున్నది. ఇంగ్లండులో జరిగిన పోటీలలో తమ 'ఏషస్'ను నిల్పుకుని మరీ వస్తున్నది. కాని ఈ సారి మనతో ఐదుపోటీలు కాక ముచ్చటగా మూడు పోటీలుంటాయి. మొదటిది మద్రాసులోను, రెండోది బొంబాయిలోను, మూడోది కలకత్తాలోను, ఇప్పుడు వచ్చేజట్టుకు ఆర్. బి. సింప్సన్ నాయకుడు. ఇతడు ఇంగ్లీషు క్రికెట్టులో మొన్న ఘనవిజయాలు సాధించాడు. ఇతను క్రితంసారి వచ్చిన 'బినాడ్' జట్టులో లేడు. ఇప్పుడు వచ్చే వారిలో ఒనీల్, గ్రౌటు, బర్జ్‌లు తప్ప మిగిలిన వారందరూ మన దేశానికి మొదటిసారిగా వస్తున్నారు. వారు లారీ; జె. పొట్టర్, బి. సి. బూత్, ఆర్. డబ్ల్యు. కౌపర్, జి. డి. మెక్కెన్జీ, జె. డబ్ల్యు. మార్టిన్, ఆర్. హెచ్. వెల్లర్స్, ఎ. ఎన్. కొన్నోలీ


56వ పేజీ చూడండి



ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియోలు


★ అసామాన్య శబ్దగ్రహణము
★ అధునాతనమైన సాంకేతికాలు
★ సొమ్ముకు తగిన క్రొత్త రకములు

PHILIPS MAESTRO
B6CA37A




రూ. 898/- 6 బ్యాండ్లు

PHILIPS TRANSISTOR ACE
B5CA29T




రూ. 665/- 4 బ్యాండ్లు

MAJOR
B5CA17A




రూ. 645/- 4 బ్యాండ్లు

TRANSISTOR PORTABLE
L4CA28T
రూ. 415/-
3 బ్యాండ్లు




PHILETTA DE LUXE



రూ. 278/- 3 బ్యాండ్లు

MINOR
B4CA27A



రూ. 415/- 4 బ్యాండ్లు

అనుమతి పొందిన డీలర్లు:

1. విజయ ఎలెక్ట్రానిక్స్, విజయనగరం.
2. వాణి రేడియో హౌసు, అనకాపల్లి.
3. శ్రీ వెంకటేశ్వర రేడియో హౌసు, పెంటపల్లి.
4. మోడరన్ మ్యూజికల్సు అండ్ మెడికల్సు స్టోర్సు, పార్వతీపురం.

పన్నులు అదనము

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన డీలర్లు:

టెలిగ్రాం: సౌండ్

వైజాగు రేడియో కో.,

ఫోన్: 120, 42

విశాఖపట్నం, శ్రీకాకుళం.

వెనుక చిన్నెలు

కె.వి.యస్.శర్మ

అనగా అనగా ఒక పద్మ. ఆ అమ్మాయి యూనివర్సిటీలో చదువుకు విశాఖపట్నం వచ్చింది. అదే యేడు భాస్కరం కూడ కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు. భాస్కరానికి పద్మ క్లాసుమేటు. శాస్త్రిమో అన్నయ్యా వరుసాను.

ఈ శాస్త్రికి ఒక అలవాటు ఉంది. అది రోజూ గర్ల్సు హాస్టలు మీదుగా బీచికి వెళ్లడం. ఈ అలవాటు తాలూకు వేళ్లు గతంలో ఐదు సంవత్సరాలు కంటే లోతుగా ఉన్నాయి. పూర్వకాలంలో రాజుగారో ఆయన బావమరిదో వస్తుంటే అప్పటి ఆడపిల్లలు గభగబా ఇంట్లోకి పారిపోయి తలుపులు వేసుకునే వారంటారే. అల్లాంటిదీ శాస్త్రి విషయంలో ఒకప్పుడు జరిగేది. ఒకప్పుడు అంటే అతని విద్యార్థి దశలో అన్నమాట. అతను వాళ్లింటి నుంచి బీచికి వచ్చే మార్గంలో ఉన్న ఆడపిల్లల్ని కన్న తల్లి దండ్రులు వారి సంతానం ఇతని కళ్ల



బడకుండా ఇతను వస్తుంటే తలుపులు భడామని మూసేసే వాళ్ళు. ఈ కాలపు ఆడపిల్లల్ని నమ్మటానికి వీలులేదని, వాళ్ళని వాళ్ళ మానాన్న వదిలేస్తే రాజులు పరిపాలించే రోజుల్లో ఉన్న సత్తెకాలపు వాళ్ళ లాగా తలుపులు వేసుకుంటారో లేదో అన్న అనుమానంచేత. అయితే తలుపులు వేసినా మేడమీదికి చల్లగా జేరుకుని రోజూ అతని కళ్ళ బడే వారు, చిరునవ్వులు నవ్వేవాళ్ళు, "అతను రోజూ నాకోసమే ఇటు వస్తాడని" సగర్వంగా చెప్పుకునేవాళ్ళు లేకపోలేదు. "మీ మనసులో మాట ఏమిటు"ని ఒక అమ్మాయి కబురు పెట్టిందనడానికి నిదర్శనాలు ఉన్నాయంటారు. అయితే శాస్త్రి వీటికి చలించలేదు. అతను కళ్ళల్లోకి చూసే అమ్మాయిల్ని కళ్ళల్లోకి చూస్తూ, చిరునవ్వు నవ్వే వాళ్ళకి చిరునవ్వుతో బదులు తీరుస్తూ నిర్వికారంగా బీచికి చేరుకునే వాడు. అల్లా గర్ల్స్ హాస్టలు గుమ్మంలోంచి పోయే రోడ్డు మీదుగా బీచిలోకి దిగితే కుడిచేతివేపు ఒక ఇసుక తిన్నె ఎడం చేతివేపు మరొకటి ఉండేవి. శాస్త్రి ఆ కుడిచేతి వైపు దాన్ని రాజధానిగా చేసుకుని అయిదేళ్ళు ఏకఛత్రాధిపత్యంగా ఆ రెండింటిని పరిపాలించాడు. రోజూ బీచికి తప్పనిసరిగా వచ్చే వారికి ఆ తిన్నెలు శాస్త్రివని తెలుసు. సగౌరవంగా తొలిగి వెళ్లి పోయేవారు.

శాస్త్రి ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసిన నెలల్లో చాలా మందంగా తయారయ్యాడు. అందు కని వాళ్లింట్లో వాళ్ళు "ఈ వూరుని ఉద్ధరించింది చాలు. పోయి ఖరగ్‌పూర్ బడిలో చదువుకోపో" అని తరిమేశారు. అతను ఒక యేడాదిపాటు ఆ చెరసాల అనుభవించి తిరిగి వచ్చేసరికి అతని రాజ్యంలో సగం లేదు. అతని రాజధాని మాయం అయిపోయింది. సముద్రుడే కాజేసాడో లేక అతని పరిపాలనతో తలెత్తలేని వాళ్ళు అతను లేని అరాజకపు కాలంలో తవ్వేసారో కాని అదక్కడలేదు. అతను మకాం ఎడం వేపు తిన్నెకి మార్చేసాడు. అదే రోజుల్లో భాస్కరంశాస్త్రి జీవితంలో అడుగు పెట్టాడు. శాస్త్రికి లెక్చరర్ ఉద్యోగం ఆవూళ్ళోనే అయింది. బాధ్యతాయుతమైన ఉద్యోగస్థుడవడం చేత క్రూరతనపు చేష్టలు కట్టిపెట్టి పరిపాలన ప్రస్తుత విద్యార్థి అయిన భాస్కరానికి అప్పజెప్పి సన్యాసం స్వీకరించి, ప్రపంచాన్ని వేదాంత ధోరణిలో పరికిస్తూనో, లేక ఏదో ఆలోచిస్తూనో పరధ్యాన్నంగా ఉండేవాడు.

భాస్కరానికి స్నేహితులు ఎక్కువ. అందుచేత వాళ్లంతా కూడ శాస్త్రి భాస్కరంలతో పాటు అక్కడే కూర్చునేవారు. ఆ స్థలానికి గౌరవము ఇవ్వటమనేది రోజూ బీచికి వచ్చే తాతగార్ని, పంజాబీ దంపతులు, విద్యార్థినీ, విద్యార్థులు నేర్పుకున్నారు ఎవరైనా కొత్తవాళ్ళు తెలియక కూర్చోబోయినా ఆ చుట్టుపట్ల వాళ్ళు, డి. యస్. పి. గారి కుటుంబానికి సినిమాలో సీట్లు రిజర్వు చేసిన గేటుకీపరు ఎవర్నీ అక్కడ కూర్చోనీయనట్లు వద్దండీ అక్కడ రోజూ రామభక్తుని చుట్టాలు కూర్చుంటారు. వాళ్ళు వచ్చే టైము అయింది." అని హెచ్చరించేవారు. అసలు ఒక రోజున వాళ్ళు పదమూడు అణాలు రెండు కాసులు, మూడు నయాపైసలు (అప్పుడే కొత్తగా నయాపైసలు వస్తున్నాయి) పారేసుకుని మర్నాడు తాపీగా వెళ్లి అన్నీ ఏరుకున్నారు. ఈ విషయం కొన్నాళ్లపాటు విశాఖపట్నంలో కథగా చెప్పుకున్నారు. (గమనిక : ఆ వూళ్ళో పోయిన డబ్బు మొత్తుకున్నా, పోలీసులతో చెప్పుకున్నా దొరకదు.) అంతగా ఆ తిన్నె వాళ్లదిగా చేసుకున్నారు. అందుకే పద్మ దురాక్రమణ చేసి దానిమీద స్థావరం ఏర్పరచుకున్నప్పుడు అంత వేదాంతి శాస్త్రి కూడా నరసింహశాస్త్రి అయ్యాడు.

ఒక రోజు శాస్త్రి, భాస్కరం, అతని స్నేహితులు వచ్చేసరికి ఆ ఇసుక తిన్నెపై ఇద్దరు భామలు, ఒక ఏక జటాధారిణి మరొక ద్విజటాధారిణి (ఈమె ఒక జడ ముందరికి మరొకటి వెనక్కి వేసుకుని ఏక జటాధారిణి వలె చూపరులకు భ్రాంతి కలిగించు చుండెను) సవిలాసంగా కూర్చుని ఉన్నారు. శాస్త్రికి ఏమీ పాలుపోలేదు. ఈ పనే మగవారు ఎవరైనా చేసి ఉంటే పక్కన కూర్చుని తమ శబ్ద తరంగాలతో సమూలంగా లేపి పారేసే వాళ్ళు. వీళ్ళు అ బ ల లు అ బ ల ల తో ను, బాలురతోను తలబడటం ధర్మ సమ్మతం కాదు. ముందడుగు వెయ్యబోతున్న శాస్త్రి అందుకనే ఆడపిల్లలు వాళ్ళు అని చూడగానే ఒక్కడుగు వెనక్కివేసి ముఖం పక్కకు తిప్పుకుని కొంచెం విసుగుతో చాలా కోపం మేళవించి "ఎవరికిన్ని గుండెలు ? హు !" అని అన్నాడు. భాస్కరం అమాంతం శాస్త్రి గడ్డము పుచ్చుకుని 'ఆగ్రహించకు సోదరా ! ఆ ఒంటి జడ అమ్మాయి నా క్లాసు మేటు పద్మ. ఆ రెండు జడల రెండో అమ్మాయి ఆమె స్నేహితురాలు. నేను రోజూ చెప్పే పద్మ ఈ అమ్మాయే" అని బతిమాలుకున్నాడు. శాస్త్రితో భాస్కరం పద్మను గురించి ఆ అమ్మాయి చాలా బాగుంటుందని, అంతకంటే కూడా చాలా మంచిదని చెప్పాడు చాలా సార్లు. భాస్కరం హృదయంలో కొంత మెత్తని జాగా పద్మకోసం కేటాయించబడ్డదన్న విషయం శాస్త్రికింతకు పూర్వం చూచాయగా తెలుసు. ఇప్పుడు నిర్ధారణగా తెలుసును. శాస్త్రి పెద్ద మనిషి కనుక భారత స్త్రీ అంటే గౌరవము కలవాడు కనుక ఆ రోజుకి కొంచెం దూరంగా స్థావరం ఏర్పరచుకున్నాడు. ఆమె తన కేసి వోర చూపులు చూడ్డం ఆ చూపులో విజయ దుందుభులు మ్రోగించటం శాస్త్రి కనిపెట్టక పోలేదు. అయినా శాంతించాడు.

కాని మర్నాడు అదే సంఘటన జరిగే సరికి శాంతించలేక పోయాడు. పైగా ఆ రోజు పెద్దప్ప భాస్కరంతో పద్మ "నిన్న మేము మీ స్థలంలో కూర్చుంటే మీరు, మీ స్నేహితులుపడ్డ బాధ చూస్తే జాలివేసిందండీ" అన్న దన్న విషయం విని శాస్త్రి మండి పడ్డాడు. అప్పుడే శాస్త్రి మొదటిసారిగా నరసింహ శాస్త్రి అయింది. "అయితే జాలిపడ్డ మనిషి మళ్ళీ ఎందుకు ఆక్రమించింది మన స్థలం" అని భాస్కరాన్ని సంజాయిషీ అడిగాడు. "మళ్లీ ఏడిపించాలి, జాలి పడదామనేమో" అన్నారు భాస్కరం స్నేహితులు అతని తరుఫున. ఆడపిల్లలు ఏదో విధంగా తమని గుర్తిస్తేనే మహాభాగ్యం అనుకునే రకం వాళ్లని శాస్త్రి అభిప్రాయం.

ఆడపిల్లలు అందులోనూ మొన్న మొన్ననే ఈ వూరు వచ్చిన వాళ్ళు ఈ వూరికి, బీచికి పాతకాపునైన నన్నా ఏడిపించటం ? తను విద్యార్థిగా ఉండి రాజ్యం చేసినప్పుడు తన రాజ్యం వేపు ఎవరైనా కన్నెత్తి చూడగలిగే వాళ్ళా ? విద్యార్థుల్ని హడలకొట్టే ఉమాసుందరే తన జోలికి రావటానికి ఎప్పుడూ ప్రయత్నం చెయ్యలేదు. తనంతటి తాను ఎవరి జోలికి వెళ్ళడు. ఇతర్లు వస్తే వూరుకోడు. ఈ మాటే ఒకసారి ఉమాసుందరి తన గురించి అందని విని ఆమె బుద్ధికి ఆశ్చర్యపోయాడు. అంత గయ్యాళిగా కనిపించే అమ్మాయిలో కూడా మంచితనం ఉంటుందన్న మాట అనుకున్నాడు. అల్లాంటిది ఈ అమాయకంగా కనిపించే అమ్మాయిలో ఇంత పెంకితనమా ? ఈ పద్మ వరుసేం శాస్త్రికి నచ్చలేదు.

"హాయి ! ధిక్కారము సైతునా" అంటూ లేచాడు. "ఈ దురాక్రమణ దారురాల్ని ప్రతి అంగుళము వెనక్కి తరుముతాను" అని శపథం చేశాడు.

"ఎల్లా ?" అని సందేహం వెలిబుచ్చాడు భాస్కరం స్నేహితుల్లో ఒకడు

"ఏముంది వెళ్లి ఆవిడ పక్కనే కూర్చుంటే సరి. ఆవిడకు పాపం మళ్లీ మన మీద జాలి పడవలసిన బాధ తప్పుతుంది. అసలు జాలి అనేదే పోతుంది" అన్నాడు శాస్త్రి.

"ఆ ! ఆ ! పోయేది నా పరువు" అన్నాడు భాస్కరం.

"నీకున్న పరువే కొంచెం. అది పోయినా సరనా లేను" అన్నాడు శాస్త్రి. కాని భాస్కరం స్నేహితులు "భాస్కరం పరువు ఒకటే మాది ఒకటేనా. మేము రాము" అన్నారు. అది పిరికితనాన్ని వాడుకోడానికి చేసే ప్రయత్నం అని, అయినా తమకైతే వూడే , ఊక్కులాంటి పరువు లేక పోలేదం అని మనస్సులో శాస్త్రి నిశ్చయించుకున్నాడు వాళ్ళని. కాని తను సాహసం తలపెట్టుకున్నాక వెనుదిరిగేది లేదు అన్న నిశ్చయంతో స్వజనాన్ని విడిచి ఒంటరిగా వెళ్ళి పద్మ కూర్చున్న చోటికి వెళ్ళి ఆమె దగ్గర నుండి రెండు బారలు దూరంలో అక్కడ కూర్చున్నాడు. పద్మ ఈ హఠాత్పరిణామాన్ని వూహించలేదు. మర్నాడు భాస్కరాన్ని క్లాసులో ఎల్లా ఏడిపించాలా అని చెరితతో ఒర్పుస్తోంది. అటువంటి పరిస్థితుల్లో శాస్త్రి రాక ఆమెను కొంచెం తికమక పెట్టింది. అయినా పద్దకున్న తను చదువుకుంటున్న ఆడపిల్లల కాలేజీలో పెద్ద లెక్చరర్లని ఆట్పటించి పెట్టడానికి వాడే పద్ధతుల్లో ఏది శాస్త్రిమీద ప్రయోగం చాలా అని ఆలోచించటం మొదలు పెట్టింది. ఇక్కడ ఒక మాట చెప్పాలి. ఆడపిల్లలు లెక్కలైనా ఏమాత్రం తగ్గని లెక్చరర్లని పెడతారా అని అనుమాన పడవచ్చు కొందరు. మగపిల్లల కాలేజీలో చదువుకునే ఆడపిల్లలు వెయ్యరు గాని ఆడ పిల్లల కాలేజీలో ఆడపిల్లలకి పట్టుదలలు ఉంటాయి. ఇవి సాధారణంగా ఇల్లా జరుగుతాయి. మామూలుగా అన్ని చోట్ల ఉద్యోగ ప్రయత్నాలు ఎక్కడా దొరక్క అభిమానం చంపుకుని ఆడ పిల్లల కాలేజీకి కూడా ఒక దరఖాస్తు పడేసాడు. అది దురదృష్టం కొద్దీ వస్తుంది. ఆ కాలేజీ మామూలుగా ఏ 'కాన్వెంటు' అవుతుంది. 'కాన్వెంటు'కి మరో పర్యాయ పదం ఉండేట్లైన "పిల్లల స్వర్గం లాంటి వాళ్ళ

అజీర్ణము
వల్ల ఎందుకు
బాధ పడతారు?



హ్యూలెట్స్ మిక్స్చర్

వాడి త్వరగా నివారణను పొందండి



ఎడతెరిపిలేని పని మరియు చింత జీర్ణశక్తిని చెడగొట్టి ఆకలిని పోగొట్టి మంద కొడితనాన్ని కలిగిస్తాయి. హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా చిర నివారణను కలిగించును. కడుపులో ఇది రక్షణపూతగా ఏర్పడుతుంది. బాధ కలిగించే ఆమ్ల రసములను సరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును. హూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణాశయ రోగములకు కూడా మంచిది. విరేచనములకు నల్లమందు కలిసిన హూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును.

C. J. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 86/A నయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3

JWT/CJH 2810 A

భయపెట్టే భేతాళ లోకం. ఆ దురదృష్ట వంతుడు జేరగానే ప్రిన్సిపాల్ పిలుస్తుంది. ఆ కాలేజీ గౌరవ మర్యాదలకి పెట్టింది పేరని కుర్రతనపు చేష్టలు చేస్తే ఉద్యోగం తీసేస్తానని, అసలు ఆ ఉద్యోగం తను చాలా జాలికొద్దీ ఇచ్చానని చెప్తుంది. అప్పటికే సగం బిక్కచచ్చి క్లాసుకు వెళ్తాడు. అందరి ఆడపిల్లల మధ్యా తనొక్కడు మగవాడు. చిన్నప్పుడు ఆడవాళ్లలో పెద్ద బావ గారు అంటూ ఏడిపించటం గుర్తుకు వస్తుంది. దాంతో సిగ్గుపడి తడబడతాడు. అంతే క్లాసులో ఆడపిల్లలు తరతరాలుగా తమ జాతికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం చెయ్యటానికి సిద్ధపడు తారు. పెంకి ప్రశ్నలు వేస్తారు. ఎప్పుడో ఒక రోజు కోపం వచ్చి కేకలు వేస్తే ఒకొక్కళ్లు అయిదు "హేంకీలు" (జేబు రుమాళ్లు) తడిసే లాగా కన్నీరు కారుస్తారు. దాంతో క్షమాపణ చెప్పుకుంటాడు. మరి కొందరు ఇల్లా కళ్లలోకి కొంటెగా చూసి నవ్వేస్తారు. అతను తిరిగి అల్లాగే చేస్తే వెనక సీట్లలో కూర్చున్న నన్స్ ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేస్తారు. లేక అది గమనించనట్టు పాఠం చెప్పుకు పోతుంటే లోకువకట్టి "మేష్టరుగారు మీకింక చొక్కాలు లేవా ఇదే వేసుకు వస్తారు?" అని అడుగుతారు బోర్డువేపు తిరిగి ఉన్నప్పుడు. ఒక రిద్దర్ని గుర్తించి ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేసినా వాళ్లు ఏ అభిమాన విద్యార్థినులో అవుతారు. పైగా మగ మేష్టర్లు ఆ మాత్రం అదుపులో ఉండటం మంచిదే అంటుంది ఆవిడ. అందుకని ఎవరినీ ముఖంలోకి చూడకుండా వోర్పున్నన్నాళ్లు ఆ ఉద్యోగం చేసి అది అయిపోగానే మానేసి పోతూ ఉంటారు. పద్మ కిదంతా గుర్తుకు వచ్చి శాస్త్రి కళ్లల్లోకి తీక్షణంగా చూస్తూ పక్కనున్న స్నేహితురాలితో అతని బట్టల గురించి జుట్టు గురించి వ్యాఖ్యానించటం మొదలుపెట్టింది. అయితే శాస్త్రి స్థిమితంగా ఆమె కళ్లల్లోకి చూస్తూ కూర్చున్నాడు. దారిన పోయేవాళ్లు వీళ్లిద్దరికేసి చూసి నవ్వుకుంటూ పోయారు. దాంతో ఇది ఆడపిల్లల కాలేజీ కాదని జీవితం అని గుర్తుకు వచ్చి సిగ్గుపడి లేచి త్వరగా వెళ్లిపోయింది. కాని మర్నాడు శాస్త్రిని స్టాఫ్ క్లబ్‌లో చూసి "ఇతను! మేష్టరా!" అంటూ ఆశ్చర్యపోయింది. "అయినా నేను భాస్కరం వాళ్ల స్థలంలో కూర్చుంటే భాస్కరానికి లేని బాధ ఇతని కెందుకు!" అని ప్రశ్నించుకుంది.

జవాబు దొరకక గర్ల్స్ హాస్టలులో చాలా కాలంగా ఉంటున్న పిన్నిగారి దగ్గరికి వెళ్లి "చూడండీ మన గర్ల్స్ హాస్టలు ముందు నుంచీ వెళ్తే అక్కడ ఎత్తుగా కన్పించే ఇసుక దిబ్బమీద మా క్లాసుమేటు భాస్కరం అతని స్నేహితులు కూర్చుంటారండీ. నేనేమో వాళ్లని ఏడిపిద్దామని అక్కడ కూర్చున్నాను మొన్న. ఆ రోజు నన్ను ఎవరూ ఏమీ అన లేదు. నిన్న మాత్రం వాళ్లలోనే ఒకతను పొడుగ్గా ఉండే అతను వచ్చి నా పక్కనే కూర్చున్నాడు. అతను స్టాఫ్ మెంబరు కూడాను. స్టాఫ్ మెంబర్లే రౌడీల్లాగా ప్రవర్తిస్తే ఎల్లాగండీ!" అని వాపోయింది...

అప్పుడు పిన్నిగారు పద్మను దగ్గరకు తీసుకుని లాలించి "అల్లా అనకమ్మా! చిన్న పిల్లవి నీకు తెలియదు. ఆయన పేరు శాస్త్రి. నేను ఈ పంజ

ఇసుక తిన్నెలు

రంలోకి వచ్చిన కొద్ది సంవత్సరాల తరువాత నుంచీ ఎప్పుడూ ఆయన అక్కడే కూర్చుంటున్నాడు. పోతే మీ భాస్కరం, అతని స్నేహితులు కొద్ది నెలలుగా అతనితోపాటే కూర్చుంటున్నారేమో! అది శాస్త్రి స్థలమే కాని భాస్కరం వాళ్లది కాదు. శాస్త్రిగారు ఏమన్నా సహించవచ్చు కాని ఆయన స్థలంలో ఇతర్లు కూర్చుంటే ఒప్పుకోడు.

"ఒకసారి ఉమా సుందరనే అమ్మాయి జూనియర్ని "ఎక్కడికి వెళ్తున్నా"రని అడిగింది. వాళ్లు బీచికి అంటే ఉమాసుందరి "మన వీధికి ఎదురుగా ఉన్న సింహాసనం మీద మాత్రం కూర్చోకండి. అది శాస్త్రిది అక్కడ కూర్చుంటే అతనితో పేచీ

తొన్నాడు. అతనంటే ఈ హాస్టల్లో అమ్మాయి లంతా భయపడుతారు. కాని అతని జోలికి మనం పోకపోతే మన జోలికి లటష్టు రాడు. . . అని చెప్పింది నేను వింటూ ఉండగా. అల్లాంటి మాటలు నాకు ప్రతీ యేడూ వినపడేవి. అంటే శాస్త్రిగారు అక్కడ కూర్చుంటారన్న విషయం ఈ సంజరం లోని ఆడపిల్లలకు తరతరాలుగా తెలియజేయు బడే విషయం. పాపం కిందటేడు ఆయన వూళ్లో లేడు. అందుకని నీకు ఎవరూ చెప్పలేదు. బాధ పడకు'' అని వోదార్చింది.

కొంత కాలం గడిచాక సుందర లోయకి పిక్నిక్ వెళ్లినప్పుడు ఒంటరిగా చెరువు గట్టున్న కూర్చున్న భాస్కరం దగ్గరకువెళ్లి పక్కన కూర్చుంది. పద్మ. కొన్ని నెలలుగా వాళ్ల పరిచయం వృద్ధి పొంది చనువు ఏర్పడింది. ఎదురుగా పెద్ద జలాశయం, ఎడమ ప్రక్క పెద్ద ఎత్తైన కొండ. ఆ స్థలం ప్రేమికులు బోల్డు ఫీలవుతూ చూసుకోడానికి చాలా బాగుంది. పద్మ ''ఏమండీ'' అంది.

భాస్కరం ''వూ'' అన్నాడు.

''ఇది మీ స్థలమేనా. ఇక్కడ కూర్చోవాలంటే మీ అంగీకారం ముందరగా పొందాలా'' అని అడిగింది కొంటెగా.

''అబ్బే ! అల్లా అంటారే ! కూర్చోండి మధ్య నా పర్మిషన్ ఎందుకు ?'' అన్నాడు.

''మరి పూర్వం ఒకసారి బీచిలో మీ అనుమతి పొంద లేదనేగా శాస్త్రిగారు అల్లా ప్రవర్తించారు'' అంది.

''శాస్త్రి విషయం వేరు. అతను పర్మిషన్ తీసుకోలేదని కాదు, అతనికి ఆ చోటుకి విడదీయు రాని బంధం ఉంది. అది ఒక పెద్ద విషాద గాథ'' అని భాస్కరం సిగరెట్టు ముట్టించకుండా ఏ కథ

ఇసుక తిన్నెలు

కూడా కథ మొదలు పెట్టడన్న విషయం గుర్తుకొచ్చి జేబులో వెతుక్కున్నాడు సిగరెట్టు కోసం. అన్ని జేబులూ వెతుక్కున్నాక కాని తను సిగరెట్లు కాల్చడన్న విషయం గుర్తుకు రాలేదు.

''ఏమండీ పర్సు పోయిందా ?'' అని అడిగింది పద్మ అదిరిపడి ''అబ్బే లేదండీ, శాస్త్రి కథ చెప్తుంటే మీకు కన్నీళ్లు వస్తాయేమో తుడవటానికి జేబురుమాలు సిద్ధంగా ఉంచుకుందామని వెతికాను. ఇంట్లో మర్చి పోయినట్టు ఉన్నాను'' అన్నాడు భాస్కరం.

''తప్పకపోతే ఏం చేస్తాం. నేనే ఏ చీర కొంగు తోనో తుడుచుకుంటాను లెండి. కథ మొదలు పెట్టండి'' అంది.

అతను సర్దుకుని కూర్చుని గొంతు సరి జేసుకుని మొదలు పెట్టాడు: మొన్న శాస్త్రిని ఈ విషయమే ఎందుకు నీ కాస్థలం అంటే అంత ప్రాణం ? అని అడిగాను. అతను చెప్పిన దాంట్లో నేను అర్థం చేసుకున్నదిది

శాస్త్రి చిన్నప్పటి నుంచి బీచి అంటే ఒక విధమైన ఆత్మీయత పెంచుకున్నాడు. మరీ చిన్నప్పుడు బీచిలో సొరంగాలు తవ్వటం కొంచెం పెద్దయ్యాక బీచిరోడ్డు మీద రావణాసురిడి మీసాలు వదిలి వాటివెంట పరిగెత్తడం, అతనికి వచ్చిన ఆటలు. సముద్రంలో కాళ్లు కడుక్కోటం, కెరటాల్లోకి బంతి విసిరి ఎదురు వెళ్లి తెచ్చుకోడం, గవ్వలు ఏరుకోటం అనే దశలు వయసుకు తగ్గట్టుగా మార్చుకుంటూ వచ్చాడు. కాలేజీలో చేరిన కొన్నాళ్లకు అతను బీచికి వచ్చిన అందమైన ఆడపిల్లల్ని దూరం నుంచీ చూసి ఆనందించడం అప్పటి


తన వయస్సుకు సరియైన కాలక్షేపం అని నిర్ణయించుకోటం జరిగింది.

నిర్ణయించుకున్నాక ఆగేరకం కాదు కనుక అన్నింటిలోనూ చాలా స్ట్రాటజిక్‌గా ఉంటుందని ఇప్పుడు మేము కూర్చునేదానికి ఎదురుగా ఎత్తుగా పూర్వం ఉండి ఇప్పుడు లేని ఇసుకతిన్నె మీద జండా పాతాడు. నాది అన్నాడు. అందరూ అతని అధికారాన్ని గుర్తించారు. దాని జోలికి పోయేవారు కాదు. అతనా ఉన్నత సింహాసనాన్ని అధిష్టించి సముద్ర తీరానికి వచ్చే వాళ్లని సవిలాసంగా చూస్తూ ఉండేవాడు. గర్ల్స్ హాస్టలు నుండీ సముద్రతీరానికి లంబం గీస్తే అది సరిగ్గా ఇప్పుడు మేము కూర్చునే స్థలానికి పూర్వం శాస్త్రి కూర్చుంటూ ఉండే స్థలానికి మధ్యగా పోతుంది. లంబ మార్గం అన్నింటికి కంటే తక్కువ దూరం కనుక ఆడపిల్లలు వచ్చి ఆ రెండు ఉన్నత శిఖరాలకి మధ్య కూర్చునే వారు. విశాఖ పట్నం నౌకాశ్రయంలో వోడలున్నంత భద్రంగా అక్కడ విద్యార్థినులు ఉండేవారు. ఆ రెండు ఇసుక దిబ్బలు ఆ స్థలాన్ని మిగిలిన బీచి నుండీ వేరు చేసేవి. అందుకని అక్కడ నిర్మలంగా ఉండేది. అందుకనే శాస్త్రి ఆ స్థలం ఎన్నిక చేసుకున్నాడు.

అతను ఇంజనీరింగు చివరి ఏడాదిలో ఉండగా ఆ వూరికి, ఆ హాస్టలుకి ఓ కొత్త అమ్మాయి వచ్చింది. ఆ అమ్మాయి ఆ యేడాది హాస్టల్లోజేరిన వాళ్లందరిలోకి చిన్నది. పైగా సముద్రాన్ని అంతకు పూర్వం వాళ్లుండే వూళ్లో ఎప్పుడూ చూడలేదు. అందుచేత రోజూ బీచికి వచ్చేది. వచ్చి రోజూ ఒక అణా వేరుశనగకాయలు కొనుక్కొని, అవి తాపీగా తిని మళ్లీ హాస్టలుకు వెళ్లేది. శాస్త్రికి మొదట్లో ఆ అమ్మాయిని చూస్తుంటే ఏదో చిన్న పిల్లని చూస్తున్నట్టు ఉండేది. ఆ అమ్మాయి తనకు కూడా కాసిని వేరుశనగ కాయలు పెట్టరాదా అని ఉండేది. కాని త్వరలోనే అది ప్రేమలక్షణం అని గుర్తించాడు. అయితే ఆ అమ్మాయి ఎవరో ఏమో పెళ్లయిందేమో ! పెళ్లయితే ప్రేమించకూడదని కదా ! అందుచేత ఒక రోజు ఆ అమ్మాయి చుట్టూ ప్రదక్షిణ చేసి ఆమె మెళ్లో మంగళసూత్రాలు లేవు కనుక పెళ్లై ఉండదన్న నిర్ధారణకి వచ్చి ప్రేమించటం మొదలు పెట్టాడు. కాని పాపం శాస్త్రి ఇన్ని తికమకలు పడుతున్న విషయం ఆ అమ్మాయికి తెలియదు. అందుకని ఆ అమ్మాయి అమాయకంగా రోజూ బీచికి వస్తూనే ఉండేది. ఆమె తనను గమనించి ఉండకపోదని తను రోజూ ఆమెకేసి చూసే విధానం బట్టి తను ఆమెను ప్రేమిస్తున్నట్టు తెలిసే ఉంటుందని, అల్లా తెలిసి బీచికి ఇంకా వస్తోంది కనుక అక్కడే కూర్చుంటోంది కనుక తనంటే ఆమెకు మనస్సులో ఇష్టం ఉండి ఉంటుందని తన ప్రేమను ఆదరిస్తుందనీ నమ్మాడు శాస్త్రి.

అందుచేత ఒక రోజు ధైర్యంచేసి ఆమె వద్దకు వెళ్లి ''మీ పేరేమిటో తెలుసుకోవచ్చా ?'' అని నెమ్మదిగా, మంచిగా పెద్దమనిషిలాగా అడిగాడు. 'ఏమంటుందో' అని పరీక్షలో ముందరి విద్యార్థి కాబుగొకి జవాబు కోసం కాచుకుని కూర్చున్న విద్యార్థిలా ఆత్రంగా ఉన్నాడు.

ఆ అమ్మాయి వేరుశనగ కాయలు తినడం ఆపి తలెత్తి చూసి బెదిరిపోయి ''ఏమిటి ? ఎ...... ఎందుకు !'' అని అడిగింది.



"మీ పేరు. ఉత్తినే" అని జవాబు ఇచ్చాడు. దాంతో ఆమె మరింత భయపడి తొట్రుపడి లేచి వెనక్కి చూడకుండా జవాబు చెప్పకుండా హాస్టలుకు పారిపోయింది. అది శాస్త్రికి చాలా బాధ కలిగించింది. తనేమన్నా రాక్షసా ఎందుకంత ఆమె భయపడాలి అనుకున్నాడు జుట్టు పీక్కున్నాడు.

ఒక యేడాదిపాటు ఆ అమ్మాయి శాస్త్రిని తప్పించుకు తిరిగింది. దాంతో శాస్త్రి మరింత బాధ పడ్డాడు. అప్పుడే కొంచెం వేదాంతి లాగా తయారయ్యాడు. ఇంట్లో వాళ్లు గాలివార్పు కలిగితే ఈ పిచ్చి వాలకము తగ్గుతుందేమో అని అతన్ని పై చదువుకు ఖరగ్‌పూర్ పొమ్మన్నారు. అతను పెట్టా బేడా సర్దుకుని రేపో మాపో రైలెక్కబోతున్నాడనగా రోడ్డు మీద ఒంటరిగా ఆ అమ్మాయి కనిపించింది.

"నన్నర్థం చేసుకోండి. నేను మిమ్మల్ని ప్రేమించాను. అంతే నేను చేసిన నేరం. రాక్షసుణ్ణి బూచిని కాను. నా మాట నమ్మండి ప్లీజ్. ఇవి చేతులు కావు కాళ్లు" అందామని ఆమె దగ్గరకు వెళ్లి మాట తబ్బిబ్బు అయి చెప్పదలుచుకుంది మర్చిపోయి "ఇవి చేతులు కావు కాళ్లు" అన్నాడు.

ఇసుక తిన్నెలు

అతని వాలకం చూస్తుంటే నిజంగా చేతులు పట్టుకునేటట్టున్నాడు నడి రోడ్డులో అని ముఖంలో మరింత భయం చూపించి ఆమె గబగబా నడిచి శాస్త్రి ఏమో చెప్పబోతున్నది పూర్తిగా వినిపించుకోకుండా వెళ్ళి పోయింది.

అతను ఖరగ్‌పూరు నుండి తిరిగి వచ్చే సరికి ఆమె అక్కడ లేదు. కాని అతనికి ఆమె పట్ల ఉన్న ప్రేమ మాత్రం ఇంకా అతని హృదయంలో భద్రంగా అక్కడే ఉన్నది. రోజూ ఆమె తనకి పరిచయమైన ఆ స్థలంలో కూర్చుని ఆమెను గురించి తలుచుకుంటూ పరధ్యాన్నంగా ఉంటాడు పాపం! ఎప్పటికైనా ఆమెను కలుసుకుంటే కనీసం క్షమాపణ అయినా చెప్పుకోవాలని అతని కోరిక. అందుకే జీవిస్తున్నాడు.అదీ శాస్త్రి విషాధగాథ: అని ముగించాడు భాస్కరం. మెల్లగా బావుండదని కళ్ళు వత్తుకుని పద్మ "అతనిలో ఇన్ని అగ్ని పర్వతాలు ఉన్నాయని నాకు తెలియదు. అందుకని అపార్థం చేసుకున్నాను. నేను అపార్థం చేసుకున్నందుకు చాలా బాధపడుతున్నాను. నా తరఫున ఆయనకు నా క్షమాపణలు చెప్పండి" అంది.

ఆ సెలవల్లో ఇంటికి వెళ్ళిన పద్మని వాళ్ళక్క కమల "ఏమిటే యూనివర్సిటీ కబుర్లు. 'బీచీ' అది నేను చదువుకునే రోజుల్లోలాగానే ఉందా" అంటూ ఆత్రంగా ప్రశ్నించింది. ఆమె చదువు అయిపోయి ఒక యేడాదిగా ఉట్టినే ఇంట్లో కూర్చుంటోంది. పద్మ తన స్నేహితుల గురించి చెప్పి భాస్కరం అనే అబ్బాయి ఎంత మంచివాడో చెప్పి శాస్త్రి గురించి చెప్పింది. శాస్త్రి కథంతా చెప్పింది. పైగా ఊరుకోక "పైకి మాత్రం పచ్చి రౌడీలాగా ఉంటాడు మనస్సు మాత్రం చాలా మెత్తన" అంది.

కమల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి "నిజంగా ఏమిటి శాస్త్రి నన్నింత గాఢంగా ప్రేమిస్తున్నాడా? అందరూ అతను అల్లరివాడంటే నిజంగా అనుకుని ఎంత భయపడి అతన్ని ఎంత బాధపెట్టాను. నా పాపానికి నిష్కృతి లేదు. నిష్కృతి లేదు." అంటూ ఊర్కే ఇదై పోయింది కమల.

"అయితే ఆ కథలో అమ్మాయి నువ్వా అక్కా" అంది ఆశ్చర్యపోయి పద్మ.

"అవును నేనే. ఆయన ఎంతో పెద్దమనిషి కనుక నా పేరు కూడా ఎవరికీ చెప్పలేదు. ఆయన హృదయం బంగాళాఖాతం అంత వైశాల్యం. అగాథం. నేను గుర్తించలేక పోయాను" అంటూ మళ్ళీ వాపోడం మొదలు పెట్టింది.

"ఇంకా పరిస్థితులు విషమించలేదు. నిన్నింకా అతను తన హృదయంలోంచి చెరిపివేయలేడు. ఆలస్యం చెయ్యక త్వరపడు" అని సలహా ఇచ్చింది పద్మ.

కథానాయకుడు ఇంజినీరని కట్నం లేకుండా కమల పెళ్ళి చెయ్యవచ్చునని కమల నాన్నగారు, కనీసం పెళ్ళైతే మన వాడు మళ్ళీ మనుష్యుల్లో పడతాడని శాస్త్రి నాన్నగారు అనుకోడం చేత ఆలస్యం లేకుండా వాళ్ళకి మూడు ముళ్ళూ పడ్డాయి. పెళ్ళిలో పద్మ భాస్కరం చుట్టూ, భాస్కరం పద్మ చుట్టూ తిరగటం చూసి వాళ్ళ పెద్ద వాళ్ళు కూడా

శుభం అనుకున్నారు.

గమనిక : విశాఖపట్నం బీచికి మునిసిపాలిటీ వాళ్ళు వాళ్ళ ఖర్చులు పోసు మిగిలిన డబ్బుతో వేస్తున్న రోడ్డు ధర్మమా అని అసలు బీచే పోల్చుకో లేనంత ఇదిగా ఉంది. కనుక కొత్త విద్యార్థులు ఆ ఇసుక తిన్నెల కోసం వెతికితే నిరాశ పొందుతారు. అందుకని వారిని హెచ్చరించటమైనది.

సూచన : స్కాండల్ పాయింటుకి ఇంకా ఉత్తరాన ఇంకా బీచి అంత చెడిపోలేదు. కావాలంటే అక్కడ స్థలాలు వెదుక్కోండి. కాని అది చాలా దూరం కనుక అమ్మాయిలు రారు. అందుకని ముందుగా అమ్మాయిల్ని వెదుక్కొని కళ్లల్లోకి చొల్లు నీలపుటూ చూసుకోడానికి స్థలాలు చూసు కోండి.

★

టర్కీలో నైట్ క్లబ్‌లు!

కాఫీ త్రాగితే ఇక్కడే తాగాలి చవగ్గా విలాసాలు కావాలంటే అక్కడే వుండాలి కాని టర్కీవారిలో ఆధ్యాత్మిక చింత కూడా బాగా కనిపిస్తుంది!

ఈస్టాంబుల్ స్టేషన్‌లో రైలు పట్టాల 'బఫర్'లతో రైలు ఆగిపోతుంది. మూడురోజులు బండి యూరప్ మీద మెలికలు తిరిగి ప్రయాణం చేస్తుంది. పారిస్‌లో దాన్ని ఓరియంట్ ఎక్స్‌ప్రెస్ అంటారు.

పారిస్ నుంచి బెల్‌గ్రేడ్‌కి, అక్కడినుంచి బల్గేరియా ద్వారా గ్రీస్‌కి, గ్రీస్ నుంచి ఈస్టాంబుల్‌కి మందంగా ప్రయాణం చేస్తుందీ రైలుబండి. దారి పొడుగునా అన్ని రకాల మనుషులూ ఎక్కి దిగుతూ ఉంటారు. అన్ని రకాల సామానూ సరఫరా అవుతూ ఉంటుంది ....

నేటి టర్కీ రాజకీయంగా యూరప్‌లో ఒక భాగం. భూగోళ శాస్త్రజ్ఞుల ప్రకారం ఆసియాలో ఒక భాగం. ఈ కారణంవల్ల టర్కీ ప్రజల జీవితంలో ప్రతి అంశం లోనూ ఏదో ఒక వైరుధ్యం కనిపిస్తుంది. అక్కడి వారందరూ పాశ్చాత్య దుస్తులు ధరిస్తారు. అక్కడి కారులన్నీ అమెరికాలో తయారయినవే. కాని, ఇది పై మెరుగే. అసలు టర్కీ దేశస్థుల వైఖరులు, జీవిత విధానాలు ఎక్కువగా ప్రాచ్య ప్రాంతాలకే సన్నిహితంగా ఉంటాయి. ఈస్టాంబుల్ ప్రపంచంలో కెల్లా పాత వూరు, అంటారు కొందరు. పాత వూరు కావచ్చు కాని అక్కడ హడావుడికి కొరత లేదు !

హడావుడి ఉందన్నానా ? ఉంది ! అయితే నిజంగా ప్రజల్లో ఆనందం ఉప్పొంగుతూ ఉంటుందని చెప్పలేము. టర్కీ ప్రజలలో ఆధ్యాత్మిక చింతన, కర్మసిద్ధాంతం బాగా నాటుకుపోయాయి. కోపెన్‌హాగెన్, పారిస్, మ్యూనిక్‌లలో కనిపించే ఉత్సాహం, సంతోషం ఇక్కడ చూడలేము.

ప్రతి మనిషి తాత్వికుడు కావటానికి అక్కడి మతమే కారణమేమో ! చిన్నచిన్న సుఖాలని అనుభవించినప్పుడు టర్కీ దేశస్థులు—ఎంత సామాన్యలయినా కానివ్వండి— అనవసరమయిన ఏకాగ్రత చూపిస్తారనిపిస్తుంది. అందుకే ప్రాచ్య పద్ధతులు పాశ్చాత్యులకి వింతగా కనిపిస్తాయి.


హొటళ్లలో 'మెనూ' లలో కనిపించే కొన్ని వంటలు : "వెడ్డింగ్ సూప్, లేడీస్ తై (వేయించిన మాంసపు ఉండలని ఇలా వర్ణిస్తారు), విజియర్స్ ఫింగర్ (మైదాతో చేసే ఒక పిండివంట!) ట్విస్టెడ్ టర్‌బన్ (ఒక తీపి పదార్థం)."

'ఏడిస్తేనే పాలు...'

"ఏడవని పిల్లలకి పాలివ్వరిస్తా" రంటారు టర్కీలో. అంటే—బిడియపడి లాభంలేదు అని.



బెల్లీ డాన్స్



బెల్లీ డాన్స్ తర్వాత

కావలసిన దానికోసం అడగండి, ఇప్పించే టర్కీ మిత్రుడు దొరక్కపోడు.

సూర్యుడు అస్తమించేప్పుడు చూడాలి— పొగ మంచులో మునిగిపోతాడు. కొన్ని నిముషాలు, నగరంలోని అయిదు వందల మసీదులు ఆకారాల్లో నల్లగ నీడలలాగ, స్పష్టంగా కనిపిస్తాయి. ఆ తర్వాత చీకటిలో మాయమయి పోతాయి .....

టర్కీలో 'రాత్రి జీవనం' బాగా ఆలస్యంగా ప్రారంభం అవుతుంది. నైట్ క్లబ్‌లకి 11 గంటల ముందు వెళ్లి ప్రయోజనంలేదు. అసలు తెల్లవారు జామున 1 గంటకి ముందు 'కాబరె' నాట్యాలు మొదలుపెట్టనే పెట్టరు.

విలాసాలు చౌక

టర్కీలో విలాసాలు చవక. అదే అక్కడి ముఖ్యాకర్షణ.

20 సిగరెట్లు 20 పైసలకి దొరుకుతాయి ! రెండు లీటర్ల 'బీర్' 28 పైసలు !! ఒక సీసా వైన్ కూడా అంతే.

హబుల్—బబుల్ (హుక్కా) కాల్చకుండా ఉండరాదనేది, అక్కడికి వెళ్లేవారికి మొదటి సూత్రం. టర్కీవారు దానిని 'నర్గిలె' అంటారు. దాని ఘాటుని గురించిన కథలు నిజం కాదనుకోండి. పర్షియా దేశపు పొగాకు వాడుతారు. దాన్ని కాల్చటం ప్రాణాయామం వంటి వ్యాయామమే ! పొగ నీటిలోంచి 'గుడ గుడ' మని శబ్దంచేస్తూ వస్తుంది. ఈ నీటిలో మవాసన ద్రవ్యాలు కూడా కలుపుతారు. బాగా దమ్ము లాగకపోతే పొగ రానేరాదు !

భోజనం అయిన తర్వాత కాఫీతోబాటు 'నర్గిలె' పీల్చాలి !

ప్రేమలా తియ్యగా... నరకంలా వేడిగా...

టర్కిష్ కాఫీ సాధారణంగా మనం తాగే కాఫీ లాగ ఉండదు. (అది చేసే విధానం : సుమారు ఒక చంచా—చంచాన్నర కాఫీపొడి, ఇంచుమించు అంతే పంచదారా ఒక చిన్న గిన్నెలో పోసి, దానిమీద మామూలు కప్పులో సగంకన్నా ఎక్కువ ఉండనంత నీరుపోసి వేడి చెయ్యాలి. నీటిమీద రెండు, మూడు బుడగలు వస్తున్నా యనగానే దింపెయ్యాలి. చంచాతో కలిపి తాగాలి.) టర్కిష్ కాఫీ తాగితే తిన్నది బాగా అరుగుతుం దంటారు. ఒక కప్పు టర్కిష్ కాఫీ "ప్రేమలాగా తియ్యగా, నరకంలాగా వేడిగా— నురుగుతో సహా !" ఉంటుందంటారు ! ఇద్దరు కలిసి తాగితే నలభయి సంవత్సరాల స్నేహం కలిసినట్లేట.....

కాఫీతోబాటు మంచి నీ రిస్తారు. వాటిని కాఫీ ముందు తాగాలి. తర్వాత తాగటం మర్యాద కాదు!

ప్రపంచంలోకెల్లా పెద్ద 'వేశ్యా గృహం' ఈస్టాంబుల్‌లో ఉంది. దీనినే "వెయ్యి వేశ్యల వీధి" అంటారు.

ఇది చిన్న సందు. ఈ వేశ్యా గృహాన్ని ప్రభుత్వం నడుపుతుంది!! ఇక్కడ 'వర్కింగ్ అవర్స్' జాగ్రత్తగా పాటిస్తారు. మూసేవేళకి కాతాదార్లందరూ బయటికి నడవాలిసిందే.

ఈ సందులోకి ఒకే దారి ఉంటుంది. వీధి రెండువైపులా మూసి వెయ్యటమే కాక అక్కడ పోలీసు కాపలా కూడా ఉంటుంది.

నిజానికి ఈ 'వేశ్య గృహం' ఒక కట్టడం కాదు. అయిదారు అంతస్థుల ఇళ్లు ఎన్నో ఉంటాయి. వాటిలో అన్ని రకాల అమ్మాయిలూ—అన్ని వయస్సులవారూ, అన్ని పరిమాణాలవారూ, అన్ని జాతులవారూ—ఉంటారు. వారందరూ ఇంచుమించు నగ్నంగా నుంచుని దారిని పోయేవారిని ఆకర్షించాలని చూస్తారు. ఇక్కడ 'రేటు' వాలుగు రూపా

యుల చిల్లరకన్నా (సాధారణంగా) ఎక్కువ ఉండదుట.

టర్కీలో స్త్రీలపట్ల నడవడి విధం వింత గానే ఉంటుంది. గోషా పోయినా కొన్ని సంప్రదాయాలు పోలేదు.

బహిరంగ ప్రదేశాలలో ముద్దుపెట్టుకోవటం నేరం. వీధిలో చేతులు పట్టుకుని తిరగటం అసభ్యతకి గుర్తు. వేశ్యావృత్తి చేసుకునేవారు ఎప్పుడూ ప్రాయశ్చిత్తాలు కూడా చేసుకుంటూనే ఉంటారు.

ఇక నైట్ క్లబ్ల సంగతి. ఈస్టాంబుల్‌లో చాలా ఉన్నాయి—మంచివీ, చెడ్డవీ వగయిరా.

టర్కీలో...

వాటిలోనికి వెళ్లటానికి ప్రవేశ రుసుము ఉండదు. ప్రత్యేకమయిన దుస్తులు ధరించ నక్కరలేదు. ఇవి సాధారణంగా చిన్నవిగా ఉంటాయి, చిన్న 'బాండ్' తో.

ఒంటరిగా వెళ్లినా ఫరవాలేదు. అమ్మాయి తోడు వెంటనే దొరుకుతుంది. అయితే అమ్మాయిని నేరుగా సంబోధించరాదు. హోటలువారి ద్వారా పరిచయం చేసుకోవాలి.

రాత్రి (పొద్దున ?) ఒంటిగంటకు డప్పుల



ఇదీ బెల్లీ డాన్సే.

మోతతో 'డాన్స్' చేసేవారందరూ తమ కుర్చీలకి వెళ్లిపోతారు.

సన్నగా మెరికల్లా...

'బెల్లీ డాన్సింగ్' ప్రారంభం అవుతుంది. 'బెల్లీ డాన్సర్' లు సన్నగా మెరికల్లాగ ఉండాలి, చలాకీగా ఉండాలి.

ఒక బెల్లీ డాన్సు చూస్తే విశిష్టమయిన అనుభవం కలిగినట్లే భావించాలి. స్త్రీ దేహంలోని కండరాల కదలికలోని ఇంద్రజాలం అప్పుడే తెలుస్తుంది. నాట్యకత్తెలు ఉన్మాదాన్ని సూచించేట్లు వణుకుతారు; శృంగారాన్ని ప్రసరిస్తారు; సంగీతపు స్పందన గుండె దడదడకన్నా ఏభయి రెట్లు ఎక్కువగ ఉంటుంది. డాన్సు చేసే అమ్మాయి తన ఆభరణాలు దుస్తులు వదిలించుకుంటూ ప్రేక్షకులని సమ్మోహితులుగా చేస్తుంది.

టర్కిష్ సంగీతం ఆర్తనాదాలని పోలిఉంటుంది చివరికి తప్పెట్లన్నీ ఒకసారిగా మోగడంతో సంగీతం, నాట్యం ఆగిపోతాయి. అయితే ప్రేక్షకులు 'వన్స్‌మోర్' లకి అంతుండదు.

ఈ 'బెల్లీ డాన్సింగ్' చూసిన తర్వాత తక్కినవి ఎంత కొత్తగా ఉన్నా చప్పగా ఉన్నట్లుంటాయి

ఒక చిన్న హెచ్చరిక. టర్కిష్ సంగీతంమీద అభిరుచి కలగాలి. లేదా తలనెప్పి తప్పదు. నైట్ క్లబ్‌లో సంగీతం భరించలేక టాక్సీ ఎక్కి తిరిగి వెళ్లిపోతున్నారనుకోండి — అప్పుడూ మీకు శిక్ష తప్పదు. టాక్సీలలో గ్రాంఫోనులు పెడ్తారు ! మీరు ఆపమని చెబుదా మనుకున్నా వినపడదు.

ఈస్టాంబుల్ ఏడు కొండలమీద పరుచుకుని ఉన్న నగరం. రెండు ఖండాలమీద నుంచున్నట్లుంటుంది. ఎక్కడ చూసినా గతం, వర్తమానం ఒకదానికి ఒకటి సహాయం చేసినట్లు ఉంటాయి.

టర్కీకి తగినంత ఆర్థికబలం ఉంటే ఈస్టాంబుల్‌లోని ఈ పాత కొత్తల వింత కలయికని ఎంతో అందంగా మార్చే అవకాశాలు ఉంటాయి. కాని అది ఇప్పుడు పీలయ్యే పని కాదు.


అంతదాకా ప్రతి వ్యక్తి ఒక సుల్తాన్‌లాగ బతికే అవకాశాలు కొన్ని ఉన్నాయి.

అంతకన్నా ఏం కావాలి ?

రిఛర్డ్ స్టీవర్ట్ ★



ఈస్టాంబుల్ నైట్‌క్లబ్‌లో ఒక దృశ్యం.


డి.బి.ఎన్ వారి
దాగుడు మూతలు
నిర్మాత. డి.బి.నారాయణ
దర్శకుడు. ఆదుర్తి సుబ్బారావు
రచన. ముళ్లపూడి వెంకటరమణ
సంగీతం. కె.వి.మహాదేవన్

సినిమా వార్తలు

11 వ పేజీ తరువాయి

చందమామ ఫిలింస్
"దొరికితే దొంగలు"

చందమామ ఫిలింస్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం "దొరికితే దొంగలు" ఇప్పటికి 13 రీళ్లు పూర్తి అయింది. ఈ చిత్రంలో ఎన్.టి.రామారావు, గుమ్మడి, రమణారెడ్డి, పేకేటి, రాజనాల, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, సత్యనారాయణ, జమున, జయంతి, సూర్యకాంతం, శారద, రాజశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ కె.పి.ఆర్.ఆచార్య, మాటలు— పినిశెట్టి శ్రీరామమూర్తి, సంగీతం— ఎస్. రాజేశ్వరరావు, కళ— గొడగాంకర్, దర్శకుడు— పి. సుబ్రహ్మణ్యం, నిర్మాత— డి. ఎల్. నారాయణ.

అనుపమా ఫిలింస్
"ఉయ్యాల-జంపాల"

అనుపమా ఫిలింస్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం "ఉయ్యాల—జంపాల" పూర్తికావచ్చింది. ఈ చిత్రంలో జగ్గయ్య, చలం, ప్రభాకరరెడ్డి, రమణారెడ్డి, వదలవాడ కుటుంబరావు, కె. వి. ఎస్. శర్మ, కృష్ణకుమారి, వాసంతి, మీనాకుమారి, లక్ష్మీకాంతమ్మ మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్రం ఔట్‌డోర్ షూటింగులో కోసూరు గంగరాజు, అంజిబాబువారి సోదరులు ఎక్కువగా సహకరించినట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి మాటలు— పినిశెట్టి శ్రీరామమూర్తి, పాటలు— ఆరుద్ర, కొసరాజు, సంగీతం— పెండ్యాల నాగేశ్వరరావు, ఛాయ— చౌదరి, కళ— తోట, స్టూడియో— వీనస్, నిర్మాత, దర్శకుడు— తిలక్.

—సి. ధర్మారావు. ★



"భక్త రామదాసు" చిత్రంలో ...న్న కమలగా నటించిన రాజశ్రీ.

అవీ-ఇవీ-అన్నీ

'వి డా కు లు'

రేపల్లె తాలూకా ముదిరాజు పాలెంలోని శ్రీరామ మందిరం సహాయార్థం మద్రాసులోని శ్రీ గాయత్రి కళానికేతన్‌వారు ఇటీవలనే స్థానిక సౌందర్య మహల్లో "విడాకులు" అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ కొడాలి గోపాలరావు రచించిన ఈ నాటకం చక్కని కుటుంబ ఇతివృత్తాన్ని కలిగి ఉన్నది. మానవునిలో సహజంగా ఉండవలసిన మంచితనమూ, పరిస్థితుల ప్రాబల్యంవల్ల అతన్ని ఆవేశించే చెడ్డతనమూ— ఈ రెండింటి వ్యత్యాసాలను ఈ నాటకంలో చక్కగా ప్రస్తావించటం జరిగింది.

నటీనట వర్గమంతా ఔత్సాహికులే. వీరిలో మంచి ఉత్సాహమూ, కళ యెడల ఆసక్తి కనపించాయి. ప్రధాన పురుషపాత్రలలో శ్రీయుతులు కె. రాములు రాజు, డి.పున్నయ్యరాజు, పి.పోతరాజు, ఏ. రాములు, పి.శ్రీనివాసరావు ప్రభృతులు చక్కగా నటించారు.

ప్రధానమైన స్త్రీపాత్రలు రెండింటిని శ్రీమతి దేవకి, కుమారి పి.లలితలు పోషించారు. ధనికుని పెద్ద కుమార్తెగా శ్రీమతి దేవకి నటన చాలా బాగున్నది. ఇటీవల రంగస్థలంమీద విరివిగా కనుపిస్తున్న దేవకికి మంచి నటికి ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి. కుమారి లలితకూడా తనకున్న అవధుల మేరకు ప్రశంసనీయంగానే నటించింది.

మొత్తంమీద, అక్కడక్కడ చిన్న రంగస్థలపు లోపాలున్నా, ఈ బృందం మంచి కృషినే చేసిందని చెప్పాలి.

*　　*　　*

జూత్ మూవీ రచన 'ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్' పుస్తకం తెలుగు అనువాదాన్ని ఇటీవలనే మద్రాసులోని 'ఉడ్‌లాండ్స్'లో జరిగిన సభలో డా.సి.వి. రాజమన్నార్ ఆవిష్కరించారు. అమెరికన్ సాంస్కృతిక కార్యకలాపాల అధికారి శ్రీ ఫ్రాన్సిస్ సి. కోవార్డ్ అధ్యక్షత వహించారు.

ఎం. శేషాచలం కంపెనీ తరఫున శ్రీ ఎ. ఎస్. రావు సభికులకు స్వాగతం చెపుతూ, సంస్థ కార్యకలాపాలను వివరించారు. గ్రంథాన్ని అనువాదం చేసిన శ్రీమతి రామలక్ష్మి ఆరుద్ర పుస్తకంలోని కొన్ని భాగాలను చదివారు. శ్రీ రంగాచార్యులు వందనసమర్పణ, తేనేటి విందులతో సభ ముగిసింది.

*　　*　　*

చి||ఎఫ్. రిచర్డ్‌సన్, స్కైగాన్‌కు చెందిన విక్టోర్ ఆనోస్సావిం కుమార్తె చి.సౌ. ఎ.పెరియనాగంకూ మద్రాసులో ఇటీవలనే వైభవంగా వివాహం జరిగింది.

*　　*　　*

మద్రాసు దాసప్రకాశ్ హోటళ్ల స్థాపకులు శ్రీ కె. సీతారామారావుగారి తృతీయ పుత్రులు చి. కె.బలరామదాస్‌కు, చి. సౌ. సుమిత్రకూ ఇటీవలనే మద్రాసులోని ధర్మప్రకాష్‌లో వైభవంగా వివాహం జరిగింది.



అవీ - ఇవీ - అన్నీ

నర్తనశాల

నర్తనశాల అఖిలభారత ఖ్యాతి మాత్రమే అంతర్జాతీయ ప్రఖ్యాతి కూడా పొందిన ... ఒకటికి తొమ్మిదిసార్లు మంచి చిత్రము పిం... రాజ్యం పిక్చర్సువారు రజితోత్సవ సందర్భ... వెలువరించిన సావనీర్ మా కార్యాలయం చేరి చక్కని ముద్రణతో బాగుంది.

* * *

ఇటీవలనే ఖర్గపూర్‌లో ఆంధ్ర విజ్ఞాన స... వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భాన్ని పుర... రించుకుని, గిరీశం ఏకపాత్రాభినయం పో... జరిగాయి. 'మిమిక్రీ', లలిత సంగీతం మొద... వినోద కార్యక్రమాలనుకూడా ఏర్పాటుచే... జరిగింది. స్థానిక కళాశాల ఆచార్యులు శ్రీ ... రావు అధ్యక్షత వహించారు. స్థానిక ప్రము... శ్రీ జంబునాథన్ బహుమతి ప్రదానంచేశారు.

రైల్వే ఇన్సిట్యూట్ అయిన రవీంద్ర ఇన్సి... ట్‌కు ఆంధ్రవిజ్ఞాన సమితివారు మహాకవి గుర... రచయిత గోపిచంద్‌గార్ల చిత్రపటాలా... రించారు.

క్రికెట్

40 వ పేజీ తరువాయి

ఐ. రెడ్‌పాత్, టి. వీవర్స్, ఎన్. హాక్, ... వీరిలో లారీ, తమ నాయకుడు సింప... బాటింగ్ ప్రారంభిస్తాడు. మెక్కెన్జీ, కోర్లన్... ఫాస్టు బౌలర్లు. వీవర్స్, హాక్‌లు స్పిన్నర్లు, సెల్ల... కూడా చెప్పుకోదగ్గ బౌలింగ్ చేయగలడు.

భారతజట్టుకు, ఈ సంవత్సరారంభంలో ... గ్లండు జట్టుతో ఆడిన జట్టుకు నా... ఉండిన, పటౌడీ నవాబును తిరిగి నా... నియమించడం జరగొచ్చునా? ఇంగ్లాండుతో ... పోటీల తర్వాత మన ఆటగాళ్లకు మాచ్... లేదు. ఇంకా రంజీ ట్రాఫీ పోటీలు ప్రా... దశలో వున్నాయి. గాన జట్టును ఎన్నుకో... పూర్తిగా క్రితంసారి ఇంగ్లాండు మీద ప్రద... బడిన ప్రావీణ్యాన్ని బట్టి ఉంటుందనుకోవ... నికరంగా తేలే ఆటగాళ్లు : జయసింహా, నడ్కర్ణీ, దురానీ, మంజ్రేకర్, సర్దేశా... రన్, క్రిపాల్‌సింగ్, హనుమంతసింగ్, మన దేశంలోనే ఆడుతున్నారు కాబట్టి ప్రతి పోటీకి మార్చవచ్చు ! మనకు కుందెరన్‌ల వంటి జంట బాటింగ్ డానికి ఉండటము చెప్పుకోవలసిన దేశాయ్‌కి అవకాశమిస్తే అతని నుండి ... గును ఆశించవచ్చు.

ఇప్పుడు మనతో ఆడటానికి వస్తు... లియా జట్టు, క్రితంసారి వచ్చిన జట్టంత పటిష్టమైనది కాదేమో కాని గట్టి... మనజట్టు జాగ్రత్తగా ఆడితే మంచి ఆట... అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

—'ప్రఫుల్ల'





Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Stree
Madras-1. Phone; 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



వర్ధమాన నటి శారద (ఫొటో: ప్రభాక